
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
అమరావతి
విజయవాడ
★★★★★
శుక్రవారం 25 ఆగస్టు 2017



మహా గణపతి



జింఖానా గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన 72 అడుగుల వినాయక విగ్రహం

అంతటా చవితి సందడి

- సెంటర్ స్ప్రెడ్‌లో

ప్రకృతికి ప్రతీక వినాయకుడు

- ఏబీఎన్ ఆంధ్రజ్యోతి... ఇందిరాఫుడ్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

20





క్షమాపణ చెప్పండి... ససేమిరా..!

- కబడ్డీ జూనియర్స్ ఎంపిక ప్రక్రియపై క్రీడాకారుల ఆందోళన
- పోలీసుల రంగప్రవేశం

8

ఆధార్ కార్డు చూపిస్తున్న జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ శ్రీకాంత్

ఫిఫ్టీ ఫిఫ్టీ

- 60:40 పద్ధతికి సగం మంది మాత్రమే ఓకే...
- ఆర్థిక నగరానికి భూ సమీకరణ పద్ధతిని వ్యతిరేకిస్తున్న జక్కంపూడి, వేమవరం రైతులు
- రైతులతో చర్చించిన ఆర్డీవో హరీష్
- భూ సమీకరణ విధానం మేలని సూచన
- ససేమిరా అంటున్న రైతులు




ఎకనమిక్ సిటీ (ఆర్థిక నగరం).. జక్కంపూడిలో హౌసింగ్ టౌన్‌షిప్ నిర్మాణానికి అవసరమైన భూముల సమీకరణలో 60:40 పద్ధతిని జక్కంపూడి, వేమవరం రైతులు వ్యతిరేకిస్తున్నారు. 50:50 అయితేనే సమ్మతిస్తామంటున్నారు. లేకుంటే భూములను ఇచ్చే ప్రసక్తి లేదని గురువారం సబ్ కలెక్టరేట్‌లో ఆర్డీవో హరీష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తేల్చి చెప్పారు.

6

అడ్డగోలు దోపిడీ

- ప్రవేశించే ముందు రూ.400 వసూలు
- లోపల కార్మికులు మరో రూ.200 వసూలు
- రొయ్యూరు ఉచిత ఇసుక క్వారీలో ప్రభుత్వ విధానానికి తూట్లు

ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే తాట తీస్తామని, పీడీ యాక్ట్ బనాయిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా చేస్తున్న హెచ్చరికలు తెలుగుదేశం నాయకుల ముందు పని చేయటం లేదు. కోట్లాది రూపాయల ఆదాయాన్ని వదులుకుని ప్రజలకు ఉచితంగా ఇసుక ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఏదో ఒక రకంగా దీనికి తూట్లు పొడుస్తున్న అక్రమార్కులు ప్రజల నుంచి అదనంగా డబ్బు వసూలు చేస్తున్నారు. తోట్లవల్లూరు మండలంలోని రొయ్యూరు క్వారీలో ట్రాక్టర్‌లో ఇసుక లోడింగ్ చార్జీ రూ.300 వసూలు చేయాలని ప్రభుత్వం రేట్లను అధికారికంగా ప్రకటించినా ఇక్కడ రూ. 600 వసూలు చేస్తూ ఉచిత ఇసుక విధానాన్ని నీరుగారుస్తున్నారు. రహదారి అభివృద్ధి పేరుతో మండల స్థాయికి చెందిన ఒక టీడీపీ నేత, ఆయన అనుచరులు క్వారీని నడుపుతున్నారు.



వసూలు చేయాల్సిన చార్జీల పట్టిక


వివరాలు 17లో



అదనంగా రూ. 200 వసూలు చేసి ట్రక్కులోకి ఎత్తుతూ పోసిన ఇసుక

మీ ఇంటర్‌నెట్ ప్రొటోకాల్ చిరునామా

భద్రమేనా..?



మీరు డెస్క్‌టాప్, ల్యాపీ, ట్యాబ్, స్మార్ట్ ఫోన్ ఏదైనా కానివ్వండి.. ఇంటర్ నెట్ వాడుతున్నారు కదా... అయితే మీ ఆపరేటర్ మీకు ఒక ఐపీ నెంబర్ ఇస్తారు. దానినే ఇంటర్‌నెట్ ప్రొటోకాల్ నెంబరు అంటారు. మీరు ఏ డివైజ్ నుంచి నెట్ వాడుతున్నా మీకు కేటాయించిన ఐపీ నెంబర్‌తో కనెక్ట్ అవుతుంది. అయితే దీనిని భద్రంగా ఉంచుకునే మార్గం మాత్రం చాలా మందికి తెలియదు. కొన్ని సార్లు మీరు ఏ వెబ్‌సైట్‌ను చూస్తున్నారో, మీ ట్రాక్‌ను మరొకరు చూడొచ్చు. ఇలా కాకుండా మీ ఐపీ అడ్రస్‌ను సురక్షితంగా ఉంచుకోవడం ఎలా అనే దాని మీద చిట్కాలు మీకోసం..

- మొగల్రాజపురం

● వీపీఎన్ ద్వారా సురక్షితం

వర్చువల్ ప్రయివేట్ నెట్ వర్క్ ఎన్‌క్రిప్షన్ ద్వారా ఆన్‌లైన్‌లో మీ డేటాను భద్రంగా ఉంచుకోవచ్చు. ఇలా ఉచిత వీపీఎన్‌లు ఆన్‌లైన్‌లో చాలా ఉన్నాయి. మీకు నచ్చిన వీపీఎన్‌ను ఎంచుకోవచ్చు. మీ ఐపీని దాచడానికి ఇంటర్‌నెట్ రిక్వెస్ట్ ప్రాసెస్ చేయబడే అదనపు హబ్ ఉంటుంది.




● అప్‌డేట్ అవ్వాలి

మీరు రౌటర్ వాడుతున్నట్లయితే నెట్ వర్క్ బయట నుంచి మీ ఫైర్వాల్ డేటాను సేకరిస్తుంది. మీ రౌటర్‌లో వాడే పాస్ వర్డ్ ఎపుడూ మార్చుతూ ఉండాలని గుర్తుంచుకోండి. ఇక్కడ డిఫాల్ట్ పాస్ వర్డును చాలా సులువుగా ఆన్‌లైన్‌లో సెర్చ్ చేసుకోవచ్చు.



● ప్రాక్సీ సర్వర్

సర్వర్లు, హోమ్‌నెట్ వర్క్ ఇంటర్‌నెట్‌ల మధ్య వారధిగా పనిచేస్తాయి. ప్రాక్సీసర్వర్ మీ డేటాను ఇనేబిల్ చేస్తుంది. అందుకోసం మీ ఐటీ చిరునామాను ఉపయోగిస్తుంది. ఈ హోస్ట్ సర్వర్ ప్రాక్సీ, ఐపీ నెంబరును గుర్తిస్తుంది కాని మీ హోం ఐపీ చిరునామాను మాత్రం కాదు.



● టూల్స్

ప్రాక్సీ సర్వర్‌లకు సపోర్టు ఇచ్చే ఇంటర్ నెట్‌లు అందుబాటులో ఉన్నాయి. స్విచ్చొసి అనే పిలవబడే ఫైరాక్స్ వెబ్ బ్రౌజర్‌లో ప్రాక్సీ సర్వర్‌లను కలిగి ఉంటుంది. మీ సెట్టింగ్స్‌ను ప్రయివేట్‌గా మార్చు కునేందుకు వీలుంటుంది. దీంతో మీకు తెలి యని వ్యక్తులు మీ ఐపీ నెంబరును గుర్తించ లేరు.



ఆండ్రాయిడ్ 8.0 ఓరియో వచ్చేస్తోంది



ఆండ్రాయిడ్ ఆపరేటింగ్ సిస్టమ్స్‌లో సరికొత్త వెర్షన్ 8.0 ఓరియో వచ్చేస్తోంది ఆండ్రాయిడ్ 7.0తో పోల్చుకుంటే దీనిలో ఏమి కొత్త ఫీచర్‌లు ఉన్నాయనే సందేహం రావడం సహజం. కొత్త ఫీచర్‌లేంటో చదవండి మీకే తెలుస్తుంది. ఆండ్రాయిడ్ ఓఎస్ ఉన్న డివైజ్‌లో చాలా వాటిల్లో ప్రధాన సమస్య ఒక్కోసారి డివైజ్ దానంతటదే స్విచాఫ్ అయిపోవడం, వెంటనే ఆన్ అవడం జరుగుతుంటుంది. ఒక్కోసారి ఫోన్ సెట్టింగ్స్ కూడా మారిపోతుంటాయి. ఇది ఎందుకు జరుగుతుందో ఇంతవరకు గుర్తించలేకపోయారు. కాని ఈ సమస్యకు మాత్రం బూట్‌లూపింగ్ అని పేరు పెట్టారు. ఈ సమస్యను అధిగమించడానికి ఈ ఓరియోలో రెస్క్యూ పార్టీ పేరుతో ఒక ఫీచర్‌ను ఉంచారు. దీని వల్ల మీ డివైజ్‌లో బూట్ లూపింగ్ సమస్య వస్తే దానంతట అదే గుర్తించి, వెంటనే యాక్టివేట్ అవుతుంది. దీంతో డివైజ్ రికవరీ మోడ్‌లోకి వెళుతుంది. అక్కడ యూజర్ తన ఫోన్‌ను సులభంగా ఫ్యాక్టరీ రీ సెట్ చేసుకోవచ్చు. అలా చేసుకున్నాక డివైజ్ రీ స్టార్ట్ అయి, ఎప్పటిలానే పని చేస్తుంది. మీ ఫోన్ సెట్టింగ్స్ కూడా భద్రంగా ఉంటాయి. ఇంకా మిగిలిన ఫీచర్స్ ఏమిటనేది కంపెనీ వెల్లడించాల్సి ఉంది.

అత్యంత తక్కువ ధరకే స్మార్ట్ టివి


32 అంగుళాల స్మార్ట్ టివి


39 అంగుళాల స్మార్ట్ టివి

ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ మితాషి అతి చవకైన స్మార్ట్ టీవీని లాంచ్ చేసింది. 32 అంగుళాల స్మార్ట్ ఎల్ఈడీ టీవీ ధర 22,990, 39 అంగుళాల స్మార్ట్ ఎల్ఈడీ టీవీ ధర 39,990 రూపాయలుగాను నిర్ణయించింది. ఇవి రెండూ ఆన్‌లైన్ రిటైలర్ అమెజాన్‌లో ప్రత్యేకంగా లభిస్తున్నాయి. వీటిని ప్రత్యేక ఆఫర్ కింద అమెజాన్ 20,990 రూపాయలకు, 34,990 రూపాయలకు అందిస్తోంది. మూడు సంవత్సరాల వారంటీ కూడా ఉంది. ఫీచర్‌ల విషయానికి వస్తే ఆండ్రాయిడ్ 4.4 కిట్‌క్యాట్ ఆపరేటింగ్ సిస్టం, కర్వ్‌డ్ స్క్రీన్ డైనమిక్ కాంట్రాస్ట్, 1.1 గిగా హెడ్జ్ కోర్టెక్స్ ఏ7 ప్రాసెసర్, విత్ మాలి 400 ఇంటూ 2 జిపియు, 1 జీబీ ర్యామ్, 8 జీబీ స్టోరేజ్, మైక్రోఎస్‌డీ కార్డు రీడర్ ద్వారా స్టోరేజ్ సామర్థ్యం పెంచుకోవచ్చు.

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 30 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 24వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలం కరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్ల ను శుక్రవారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్స వాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రభాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తిం పు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

అనుమతి లేని వంట నూనె షాపు సీజ్



స్వాధీనం చేసుకున్న వంటనూనె ప్యాకెట్లను చూపుతున్న అధికారులు

రూ.9.59 లక్షల విలువైన ప్యాకెట్లు స్వాధీనం

కానూరు (పెనమలూరు రూరల్): కామయ్యతోపు జంక్షన్‌లో ఫారం బీ లైసెన్సు పొందకుండా వంటనూనె ప్యాకెట్లు విక్రయిస్తున్న ఫ్లాటినమ్ రిఫండరీస్ సంస్థ షాపుపై అధికారులు గురువారం దాడులు చేశారు. షాపులో రూ.9,59,152 విలువైన 13,922 కిలోల వంట నూనెను గుర్తించినట్లు అసిస్టెంట్ గ్రేన్ పర్చేజింగ్ ఆఫీసర్ రహ్మాల్ ఖాన్ తెలిపారు. వీటిని విక్రయించడానికి ఎలాంటి అనుమతులు పొందలేదని తెలిపారు. వంటనూనె ప్యాకెట్లను, సిలిండర్‌లను స్వాధీనం చేసుకుని షాపును సీజ్ చేశారు. ఎన్‌ఫోర్స్ మెంట్ డిప్యూటీ తహసీల్దార్ పి.వైకుంఠరావు, వీఆర్వో శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేర్వేరు కేసుల్లో ఆరుగురు నేరస్థుల అరెస్టు

రూ.4.35 లక్షల విలువైన వస్తువులు, నగదు, బైక్ స్వాధీనం



వేర్వేరు కేసుల్లో సీసీఎస్ పోలీసులు అరెస్టు చేసిన పాత నేరస్థులు

అజిత్‌సింగ్‌నగర్: నగరంలో వరుస దొంగతనాలకు పాల్పడిన అంతర్రాష్ట్ర నేరస్థుడితో పాటు జిల్లాలో నేరాలకు పాల్పడే మరో ఐదుగురు పాత నేరస్థులను సీసీఎస్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. వారి నుంచి చోరీ చేసిన రూ.4.35 లక్షల విలువైన వస్తువులు, నగదు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. సీసీఎస్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుంటూరు జిల్లా చీరాల నవాబ్ పేట ప్రాంతానికి చెందిన సయ్యద్ అల్తాఫ్ (35) పంజా సెంటర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు.

నగరంలోని కొత్తపేట, అజిత్‌సింగ్‌నగర్, సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌ల పరిధితో పాటు చీరాల పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలకు పాల్పడినట్లు తెలిసింది. హైదరా బాద్, గుంటూరుతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతా ల్లో నేరాలకు పాల్పడిన అల్తాఫ్ జైలు నుంచి విడుద లయ్యాడు. జూన్, జూలై మాసాలలో నగరంలో తాళం వేసి ఉన్న ఇళ్లను ఎంచుకుని చోరీలకు పాల్పడినట్లు విచారణలో తేలింది. నిందితుడి నుంచి రూ.2.10 లక్షల విలువైన చోరీ చేసిన వస్తువులు, నగదు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇబ్రహీంపట్నం, సూర్యారావుపేట, భవానీపురం, కృష్ణలంక, గవర్నర్‌పేట, పెనమలూరు, కంకిపాడు, ఉంగుటూరు, ఉయ్యూరు టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏసీ అవుట్‌డోర్ యూనిట్స్, ట్రాన్స్‌ఫార్మర్ ఎర్త్ పైపులు, బ్యాటరీలు, మోటార్లు, వైర్లు, ప్లాట్‌ఫాం రిక్షా, ఆటో టైర్లు అపహరించిన కేసుల్లో జక్కంపూడి వైఎస్సార్ కాలనీకి చెందిన నంగలం విష్ణుమూర్తి (32), కొత్తపేట శ్రీనివాస మహల్ ప్రాంతానికి చెందిన నిమ్మల అనిల్ (23), నున్న ప్రాంతానికి చెందిన జున్నికూడి కోటేశ్వరరావు (19)లను అరెస్టు చేసి వారి నుంచి వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీ చేసిన రూ.2 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు సీసీఎస్ పోలీసులు తెలిపారు.

కృష్ణలంక, సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో నేరాలకు పాల్పడిన కేదారేశ్వరపేట ప్రాంతానికి చెందిన కోపిల సుదర్శన్ (24) నల్గొండ జిల్లా దేవరకొండ ప్రాంతానికి చెందిన గుర్రం శ్రీను (27)లను అరెస్టు చేసి, వారు చోరీ చేసిన రూ. 25 వేలు విలువైన జనరేటర్ బ్యాటరీ, టీవీని స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల అదుపులో చైన్‌స్నాచర్లు?

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

పటమట పోలీస్ స్టేషన్ పరిధిలో కొద్ది రోజుల క్రితం గంట వ్యవధిలో వరుస చైన్ స్నాచింగ్‌లు చేసిన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. బ్యాంక్ కాలనీ, పటమట, కరెన్సీ నగర్‌లో బైక్‌లపై వచ్చిన యువకులు మహిళల మెడలో గొలుసులు లాక్కుపోయారు. ఓ కాలనీలోని సీసీ కెమెరాల నుంచి పోలీసులు ఫుటేజీలను పరిశీలించారు. నిందితుల ఫొటోలను పత్రికలకు విడుదల చేశారు. ఈ యువకుల గురించి సమాచారం ఇచ్చిన వారికి నగదు బహుమతిని కూడా ప్రకటించారు. ఈ ఇద్దరు యువకులు ఓ కళాశాల విద్యార్థులని సమాచారం. దీనికి సంబంధించిన వివరాలను రెండు, మూడు రోజుల్లో వెల్లడించే అవకాశం ఉంది.

పెనమలూరులో చోరీ

రూ.లక్ష సొత్తు అపహరణ

పెనమలూరు: పెనమలూరులో బుధవారం రాత్రి చోరీ జరిగినట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. చెరువుకట్టకు చెందిన భుక్యా కుమారి ఇంట్లో ఒంటరిగా ఉంది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి తన మంచం పక్కనే ఉన్న సొరుగులో నానుతాడు, నల్లపూసల గొలుసు, మరో లాకెట్ గొలుసు, రూ.15 వేలు, మొత్తం లక్ష సొత్తును మాయం చేశారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేశారు.

ఖైనీలు విక్రయిస్తున్న ఎనిమిది మంది అరెస్టు

రూ.8 లక్షల విలువైన ప్యాకెట్లు, ఆటో, బైక్, పది సెల్‌ఫోన్లు స్వాధీనం

గుణదల: నగరంలోని పలు ప్రదేశాల్లో ఖైనీ ప్యాకెట్లు విక్రయిస్తున్న ఎనిమిది మందిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. పోలీసుల కథనం ప్రకారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఖైనీ ప్యాకెట్ల విక్రయాలు యథేచ్ఛగా జరుగుతున్నట్లు పోలీస్ కమిషనర్ గౌతం సవాంగ్‌కు సమాచారం అందింది. సీపీ ఆదేశాల మేరకు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ పి.మురళీధర్, సీఐ ఆర్.సురేష్ రెడ్డిలు సిబ్బందితో దాడి చేశారు. మాచవరం, పటమట, టూటౌన్ పోలీస్ స్టేషన్ల పరిధిలో దాడులు చేసి ఖైనీలు విక్రయిస్తున్న ఎ.ప్రసాద్, వి.గాలయ్య, ఎం.వెంకట్రావ్, టి.సుధాకర్, టి.శ్రీరామమూర్తి, డి.రవి, సిహెచ్.చౌదరి, సిహెచ్.చంద్రారెడ్డి తదితరులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.8 లక్షల విలువైన ఖైనీ ప్యాకెట్లు, ఆటో, బైక్, పది సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను విచారణ నిమిత్తం మాచవరం, పటమట, టూటౌన్ పోలీసులకు అప్పగించారు.

88కే అంశాలపై ఆమోదముద్ర

• మేయర్ చాంబర్‌లో అత్యవసర సమావేశం • కౌన్సిల్‌కు రాకుండానే అంగీకారం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఇటీవల ముగిసిన కౌన్సిల్ సమావేశంలో నగర కమిషనర్ జె.నివాస్ 88కే కింద ప్రవేశపెట్టిన అంశాలపై మేయర్ చాంబర్‌లో గురువారం సమావేశం నిర్వహించారు. అత్యవసరంగా ప్రతిపాదించిన ఆ అంశాలను తదుపరి కౌన్సిల్లో చర్చించాలని ఆ సమావేశంలో వాయిదా వేయగా, కౌన్సిల్‌కు రాకుండా ఈ సమావేశం నిర్వహించి ఆమోద ముద్రవేయడం సందేహాలకు తావిస్తోంది. సమావేశంలో ప్రతిపాదిత అంశాలపై కమిషనర్ మాట్లాడుతూ వీఎంసీ పరిధిలో నిర్మించే భవనాల నిర్మాణ వ్యర్థాలను స్థానికులకు ఇబ్బందిగా లేకుండా సేకరించి, వాటితో ఇటుకలు, టైల్స్‌ను తయారుచేసేందుకు టెండర్లు పిలిచామని చెప్పారు. బిట్ కోడ్ వేసిన వీవీవీ కన్‌స్ట్రక్షన్స్‌కు చెందిన సంస్థకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ లెటర్ ఆఫ్ అవార్డు కూడా ఇచ్చారని, అయితే ఈ ప్రాజెక్టుకు ఐదు ఎకరాల స్థలం కావాల్సి ఉండగా, స్థల లేమి కారణంగా మూడున్నర ఎకరాలతో ప్రాజెక్టు అమలు చేసేందుకు ప్రతిపాదించామని పేర్కొన్నారు. కార్పొరేషన్ నియమ నిబంధనలకు లోబడి లీజు పద్ధతిపై ఈ స్థలాన్ని కేటాయించేందుకు కౌన్సిల్ ముందుంచగా, మేయర్ శ్రీధర్, డిప్యూటీ మేయర్ రమణరావు, సీనియర్ కార్పొరేటర్లు చర్చించి అనంతరం ఆ సంస్థలు ఈ ప్రాజెక్టును చేపడితే వచ్చే ఆదాయంలో 1/4 వంతు కార్పొరేషన్‌కు ఇవ్వాల్సిందిగా నిర్ణయించారు. అలాగే సర్కిల్ -3 పరిధిలోని విద్యాధరపురం వద్ద కబేళా ప్రాంతంలో ఉర్దూ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఉచితంగా 92 సెంట్ల స్థలాన్ని కేటాయించాల్సిందిగా కోరిన పశ్చిమ ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ప్రతిపాదనపై చర్చించారు. దీనిపై సభ్యులందరూ సుముఖత వ్యక్తం చేశారు. తర్వాత శానిటరీ డివిజన్లలో పారిశుధ్య పనులకు ఎలాంటి ఆటంకం లేకుండా 443 గ్రూపులకు సంబంధించి సీఎంఈవై, డ్వాక్రా ద్వారా పనులు నిర్వహించేందుకు ఆమోద ప్రతిపాదనకూ సభ్యులు అంగీకారం తెలిపారు.

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

పామర్రు: ఉరుటూరులో భార్యను హత్య చేసిన భర్తను పోలీసులు గురువారం అరెస్టు చేశారు. గ్రామా నికి చెందిన వ్యవసాయ కూలీ పల్లపోతు సత్యనారాయణ (47), జ్యోతి (42) భార్యాభర్తలు. స్థానికుడైన వి.శ్రీనివాసరావు (38)తో జ్యోతి వివాహేతర సంబంధం కలిగి ఉంది. దీంతో భార్యాభర్తల మధ్య కొంత కాలం నుంచి వివాదాలు జరుగుతున్నాయి. ఈ నెల 21 రాత్రి జ్యోతి, శ్రీనివాసరావు ఇంటిలో ఉండగా సత్యనారాయణ చూశాడు. ఆవేశంతో భార్యతో ఘర్షణకు దిగి కొట్టి చంపాడు. ఈ కేసులో నిందితుడు సత్యనారాయణను అరెస్టు చేశారు.

22 వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి

గొల్లపూడి : గొల్లపూడి గ్రామ పరిధిలో 22 వినాయక విగ్రహాల పందిళ్ల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చామని గ్రామ పంచాయతీ కార్యదర్శి గరిమెళ్ల శ్రీనివాసరావు తెలిపారు. గొల్లపూడి మెయిన్ విలేజ్, సూరాయిపాలెం, రామరాజ్య నగర్ కట్టప్రాంతం, జక్కంపూడి కాలనీ, అంబేద్కర్ నగర్, దళితవాడలతో పాటు మరి కొన్ని ప్రాంతాల్లో 22 చోట్ల వినాయక విగ్రహాలు ఏర్పాటుకు అనుమతి ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

సినిమాలు

(మైలవరం)
సంఘమిత్ర: అర్జున్‌రెడ్డి
నారాయణ : నేనే రాజు నేనే మంత్రి



పాస్ పుస్తకాలు అందిస్తున్న తహసీల్దార్ సుధారాణి

భూ సమస్యలు పరిష్కరించుకోవాలి

వెల్లటూరు (జి.కొండూరు): మండల పరిధిలోని వెల్లటూరులో గురువారం రెవెన్యూ అధికారులు నిర్వహించిన మీఇంటికి మీభూమి గ్రామసభలో మొత్తం 65 మంది రైతులు పలు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు సమర్పించారు. ఈసందర్భంగా పలువురు రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు, కౌలు రుణ అర్హత కార్డులను రెవెన్యూ అధికారులు అందించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు విధిగా గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పూరి సుజానమ్మ, వీఆర్వో నాగులు, కార్యదర్శి వై.బసవలింగేశ్వరరావు తదితరులున్నారు.

పదోన్నతి పొందిన కార్యదర్శికి సన్మానం



సన్మానంలో కార్యదర్శి

జి.కొండూరు: గ్రేడ్ 3 నుంచి గ్రేడ్ -2 గా పదోన్నతి పొంది వెల్లటూరు గ్రామానికి కార్యదర్శిగా బదిలీపై వచ్చిన వై.బసవలింగేశ్వరరావును పంచాయతీ అధికారులు, సిబ్బంది గురువారం ఘనంగా సన్మానించారు. ఆయన మరిన్ని పదోన్నతులు పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేల్పూరి సుజానమ్మ, మాజీ సర్పంచ్ చామల కృష్ణారెడ్డి తదితరులున్నారు.

చంద్రన్న బీమా అందజేత

వెలగలేరు (జి.కొండూరు): వెలగలేరుకు చెందిన గొర్రె జయరాజుకు చంద్రన్న బీమా తక్షణ సాయం కింద మంజూరైన రూ.ఐదు వేలను, గ్రామ పార్టీ తరుపున మరో రూ. రెండు వేలను గ్రామ టీడీపీ అధ్యక్షుడు మంచినీళ్ల రాజశేఖర్ గురువారం కుటుంబ సభ్యులకు అందజేశారు. బుధవారం జయరాజు మృతి చెందాడు. బాధిత కుటుంబానికి చంద్రన్న బీమా సొమ్ముతో పాటు కుటుంబ ఖర్చుల నిమిత్తం పార్టీ సాయంగా మరో రూ.రెండు వేలను అందిస్తున్నామని రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గాలి రవిశంకర్, జమ్ముల శేషగిరిరావు పాల్గొన్నారు.



ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న ఎంపీడీవో అనురాధ

ముగిసిన రుణాల ఇంటర్వ్యూలు

విజయవాడ రూరల్ : ప్రభుత్వం పలు ఫైనాన్స్ కార్పొరేషన్ల నుంచి నిరుద్యోగ యువతకు రుణాల మంజూరుకు నిర్వహించిన ఇంటర్వ్యూలు గురువారం ముగిశాయి. విజయవాడ రూరల్ ఎంపీడీవో కొడాలి అనురాధ పర్యవేక్షణలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో మొత్తం 3,343 మంది దరఖాస్తు చేసుకోగా, 2,870 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. రెండు రోజులపాటు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

అసలు వద్దు - అదనమే ముద్దు

- పంచాయతీరాజ్ అధికారి నిర్వాకం
- ఫోన్‌లోనే కొలతలంటూ ఆరోపణ
- ఏళ్లు గడిచినా పెండింగ్‌లోనే అభివృద్ధి పనుల బిల్లులు
- లబోదిబోమంటున్న గుత్తేదార్లు
- మంత్రి ఉమాకు తమ్ముళ్ల మొర

జి.కొండూరు: పంచాయతీరాజ్ ఏఈ అసలు పని వదిలేసి అదనపు పని చేసుకుంటున్నాడని పలువురు ఆరోపిస్తున్నారు. ఇక్కడ పంచాయతీ రాజ్ ఏఈగా పని చేస్తున్న శ్రీనివాసరావుకు విజయవాడ రూరల్ మండలానికి అదనపు బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన విజయవాడలో ఉంటూ అక్కడ పని చేసుకుంటున్నాడే తప్ప మండలానికి సక్రమంగా రావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. మండలంలో పంచాయతీరాజ్ శాఖలో పనులు చేసిన గుత్తేదారులు బిల్లులు రాక చెప్పులు అరిగేలా కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. కార్యాలయంలో ఎవ్వరూ లేకపోవడంతో తిరిగి వెళ్లిపోతున్నారు. మండలంలో 21 గ్రామ పంచాయతీలు ఉండగా, 29 గ్రామాలు ఉన్నాయి. ఆయా గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులకు ఏళ్లు గడుస్తున్నా బిల్లులు మాత్రం కావడం లేదు. కొన్ని పనులకు మాత్రం స్పాట్‌లోనే బిల్లులు అయ్యాయి. రెండేళ్ల క్రితం చిననందిగామ పంచాయతీ కార్యాలయం అభివృద్ధి పనులు జరిగాయి. గత ఆరు మాసాల క్రితం కవులూరు పంచాయతీ భవనానికి అదనపు హంగులు చేశారు. గడ్డమణుగులో పంచాయతీ కార్యాలయంగా కొనసాగుతున్న కమ్యూనిటీ హాల్‌ను బాగు చేసి ఏడాది కావస్తుంది. ప్రస్తుతం కందులపాడులో పంచాయతీ భవనం నిర్మాణం పూర్తి కావచ్చింది. వీటన్నింటికి బిల్లులు కాలేదని ఆపనులు చేసిన సర్పంచ్‌లతో పాటు గుత్తేదార్లు వాపోతున్నారు. ఇటీవల అయితే ఏఈ అసలు జి.కొండూరు మండలానికి రావడం మానేసి ఫోన్‌లోనే కొలతలు తీసుకుంటున్నాడని టీడీపీ సీనియర్ నేత ఆలూరి రాజబాబు ఆవేదన చెందారు. ఎం.బుక్ రికార్డు కావడం లేదని వారు ఆయనతో పాటు పలువురు వాపోతున్నారు. ప్రస్తుతం మండలంలో పంచాయతీరాజ్ శాఖలో పనులు జరుగుతున్నాయి. ఈపనులు చురుగ్గా సాగాలన్నా, మండల అభివృద్ధి కుంటుపడకుండా ఉండాలన్నా ఇక్కడ పూర్తిస్థాయిలో విధులు నిర్వహించేందుకు ఏఈతో పాటు ఒక వర్క్ ఇన్‌స్పెక్టర్ ఉండి తీరాలి. ఏఈ విషయంపై ఇప్పటికే తెలుగు తమ్ముళ్లు మంత్రి ఉమా వద్ద ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా పంచాయతీరాజ్ అధికారులు స్పందించి ఇక్కడ పూర్తిస్థాయిలో ఏఈని, వర్క్ ఇన్‌స్పెక్టర్‌ను నియమించడంతో పాటు బిల్లులు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు, గుత్తేదారులు కోరుతున్నారు.



కందులపాడులో నిర్మాణంలో పంచాయతీ భవనం

ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడినే పూజించాలి

చిననందిగామ (జి.కొండూరు): పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ప్రతి ఒక్కరూ విధిగా మట్టి వినాయకులనే పూజించాలని చిననందిగామ గ్రామ సర్పంచ్ ఉప్పు నాగమల్లేశ్వరరావు సూచించారు. మైలవరానికి చెందిన అమరావతి మహిళా మండలి సభ్యులు గురువారం చిననందిగామలో 150 మంది మహిళలకు మట్టి వినాయకులతో పాటు మొక్కను సర్పంచ్ చేతుల మీదుగా అందించారు. ఈసందర్భంగా ఆయన మహిళా మండలి సభ్యులను అభినందించారు. పరావరణ పరిరక్షణ నిమిత్తం మట్టి వినాయకులతో పాటు మొక్కలను అందిస్తున్నామని మహిళా మండలి సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు ఈలప్రోలు వెంకటేశ్వరరావు, మహిళా మండలి అధ్యక్షురాలు సీహెచ్ విజయలక్ష్మి, కోయ సుధా, బుడ్డి కృష్ణ దీప్తి, గ్రామ మహిళలు ఈలప్రోలు శివ పార్వతి, పొన్నగంటి కల్యాణి, వెలగపూడి రుక్మిణి పాల్గొన్నారు.

కుంటముక్కలలో...

అమరావతి మహిళ మండలి సభ్యులు కుంటముక్కలలో 200 మట్టి విగ్రహాలను, మొక్కలను పాల కేంద్రం సమీపంలో మహిళలకు అందించారు. ఈ కార్యక్రమంలో లంకా ప్రసన్నలక్ష్మి, దుర్గారాణి, కుమారి, సుబ్బలక్ష్మి, రత్నకుమారి, రజని శ్రీదేవి పాల్గొన్నారు.



మట్టి ప్రతిమలు అందిస్తున్న సర్పంచ్



కుంటముక్కలలో..

పర్యావరణాన్ని కాపాడాలి

మట్టి వినాయకుల్ని మాత్రమే పూజించి పర్యావరణానికి కాపాడాలని శ్రీవెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ డైరెక్టర్ గరిమెళ్ల సుబ్బారావు అన్నారు. జి.కొండూరులో గురువారం వినాయక చవితి పర్వదినాన్ని విద్యార్థులతో కలిసి వారు పండుగ విశిష్ఠతను విద్యార్థులకు వివరించే ఉద్దేశంతో ఒక రోజు ముందుగానే నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులకు పోటీలు పెట్టి బహుమతులను అందించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రేణుక, ఉపాధ్యాయులు ఉన్నారు.

మట్టి విగ్రహాలకు విద్యార్థుల పూజలు

విజయవాడ రూరల్ : రూరల్ మండలంలోని పలు విద్యాసంస్థల్లో వినాయక చవితి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పండుగ రోజున విద్యాసంస్థలకు సెలవు కావటంతో ముందుగానే ఉపాధ్యాయులు చవితి వేడుకలు నిర్వహించారు. నున్న రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ నీలిమా ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అకడమిక్ ఆఫీసర్లు సీత, జ్యోతి, క్యాంపస్ ఇన్‌చార్జి మల్లేష్ పాల్గొన్నారు.

నున్న ఎంపీపీ పాఠశాల (మెయిన్)లో హెచ్‌ఎం భారతి ఆధ్వర్యంలో మట్టి వినాయకుడికి పూజలు నిర్వహించారు.

విద్యార్థులు కష్టపడి చదువుకోవాలి

గొల్లపూడి : విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని గొల్లపూడి సర్పంచ్ సాధనాల వెంకటేశ్వరమ్మ తెలిపారు. గురువారం నల్లకుంట ప్రభుత్వ పాఠశాలలో ఉపసర్పంచ్ చిగురుపాటి నాగరాజు విద్యార్థులకు ఉచితంగా బ్యాగ్‌లు, పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాతలు అందిస్తున్న వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపసర్పంచ్ నాగరాజు మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు అందరూ కష్టపడి చదువుకోవాలని, తన సహకారం అందజేస్తానని తెలిపారు.



విద్యార్థులకు పుస్తకాలు అందజేస్తున్న సర్పంచ్

పండుగలు దేశ సంప్రదాయాలకు నిలయం

మైలవరం: పండుగలు దేశ సంప్రదాయాలకు నిలయమని స్థానిక శ్రీచైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ టి. శేషబాబు అన్నారు. పండుగల విశిష్ఠతను విద్యార్థులకు తెలియజేసేందుకు పాఠశాల్లో గురువారం వినాయక చవితి ఉత్సవాలను నిర్వహించారు. పూజారి పేరయ్య శర్మ ఆధ్వర్యంలో వినాయకుడిని విశేషపూజలు నిర్వహించి చవితి ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు. ప్రిన్సిపాల్ శేషబాబు మాట్లాడుతూ భారత సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా ఉన్న పండుగలను ఆచరించి చదువులో రాణించాలన్నారు.

షాబాద బీసీ కాలనీకి మహర్దశ

- 40 ఏళ్ల తర్వాత రోడ్లు, డ్రెయిన్లు
- రూ.72 లక్షలతో అభివృద్ధి పనులు
- మంత్రి ఉమా చొరవకు ప్రశంసలు

షాబాద (విజయవాడ రూరల్) : షాబాద...విజయవాడ రూరల్ మండలంలో చిట్ట చివర గ్రామం. ఈ గ్రామంలో కొండను ఆనుకుని నాలుగు దశాబ్ధాల క్రితం బీసీ కాలనీ ఏర్పాటైంది. అప్పటి నుంచి కనీస సౌకర్యాలు కరువయ్యాయి. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆ కాలనీ వాసుల కష్టాలు అన్నీ, ఇన్నీ కాదు. అయితే 40 ఏళ్ల తర్వాత షాబాద బీసీ కాలనీ వాసుల కష్టాలు తీరనున్నాయి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పథకం కింద రూ.72 లక్షలతో కాలనీలో సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులు చేపట్టారు. మైలవరం నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు షాబాద బీసీ కాలనీపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. అందులో భాగంగానే జక్కంపూడి గ్రామ పంచాయతీ రూ.22 లక్షల కంట్రీబ్యూషన్‌తో ఉపాధి హామీ పథకం కింద రూ.50 లక్షలను మంజూరు చేయించారు. దీంతో పది రోజులుగా కాలనీలో రోడ్ల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తొలుత రబ్బీషుతో ప్రాథమికంగా రోడ్ల నిర్మాణం చేపట్టారు. అనంతరం సీసీ రోడ్లను నిర్మించి, పక్కా డ్రెయిన్ల సౌకర్యం కూడా కల్పించనున్నారు. 1978లో గ్రామంలోని సుమారు 80 మంది నిరుపేదలకు ప్రభుత్వం బీసీ కాలనీలో స్థలాలను పంపిణీ చేసింది. అప్పట్లోనే లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేసుకున్నారు. అయితే ఎలాంటి సౌకర్యాలు కల్పించలేదు. స్థానికులు పలుమార్లు ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యం. ఇటీవల టీడీపీ మండల ఉపాధ్యక్షుడు గంధం సుబ్బారావు, జక్కంపూడి అధ్యక్షుడు గర్నిపూడి మాధవరావు, స్థానిక నాయకులు రాయుడు శ్రీనివాసరావు, తిమ్మన కొండలరావు, లక్కింశెట్టి నాగరాజు తదితరులు ఈ సమస్యను మంత్రి దేవినేని ఉమా దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో సర్పంచ్ కొమ్ము రవి పంచాయతీ పాలకవర్గ సమావేశంలో ఈ విషయంపై చర్చించి రూ.22లక్షలు పంచాయతీ భరించేందుకు అంగీకరించారు. అనంతరం ఉపాధి కింద రూ.50 లక్షలన మంత్రి ఉమా మంజూరు చేయించారు. షాబాద - కొత్తూరు తాడేపల్లి రోడ్డుకు కలిసేలా ఏడు రోడ్లను, వీటిని కలుపుతూ అంతర్గతంగా మరో రోడ్డు నిర్మాణం చేస్తున్నారు.



రోడ్ల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న టీడీపీ నేత సుబ్బారావు

రోడ్లను చూస్తాననుకోలేదు



బీసీ కాలనీని ప్రభుత్వం 40 ఏళ్ల క్రితం ఇచ్చింది. అప్పటి నుంచి ఒక్క అభివృద్ధి పని కూడా మా కాలనీలో జరగలేదు. ఎంతో మంది మంత్రులు, అధికారులు గ్రామానికి వచ్చి వెళ్లారేగానీ, ఒక్కరూ అభివృద్ధి గురించి పట్టించుకోలేదు.

సదాల సూరిబాబు

మారు మూల కావడంతో నిర్లక్ష్యం



షాబాద మారు మూలన ఉండటం వల్లే నిర్లక్ష్యానికి గురైంది. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు చూస్తున్నాం. మొన్నటి వరకు బురదలో, ముళ్ల పొదల్లో నుంచి నడవాల్సి వచ్చేది.

గంధం సత్యనారాయణ

మంత్రి ఉమా చొరవతోనే అభివృద్ధి



మంత్రి దేవినేని ఉమా కృషి వల్లే షాబాద బీసీ కాలనీకి రోడ్లు, డ్రెయిన్ల సౌకర్యం కలుగుతుంది. 30 ఏళ్లగా నేను బురదలోనే నడిచాను. ఇక సిమెంట్ రోడ్లపై మేమూ నడుస్తాం అంటేనే ఆనందంగా ఉంది.

గర్నిపూడి నాగేశ్వరరావు



ప్రతిమలు అందజేస్తున్న మహిళా మండలి సభ్యులు

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

మైలవరం: వినాయక చవితిని పురస్కరించుకుని మైలవరంలో మట్టి వినాయక ప్రతిమలను గురువారం పంపిణీ చేశారు. స్థానిక అమరావతి మహిళా మండలి, మైలవరం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. పర్యావరణ పరిరక్షణ భవిష్యత్ తరాల శ్రేయస్సు దృష్ట్యా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీకి ఆయా సంస్థలు శ్రీకారం చుట్టాయి. ఈ సందర్భంగా అమరావతి మహిళా మండలి తరపున 2,118, లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రెండు వేల మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు అందజేశారు.



టిఫిన్ బాక్సులు అందజేస్తున్న సర్పంచ్

విద్యార్థులకు టిఫిన్ బాక్సులు పంపిణీ

మైలవరం: మండల పరిధిలోని పొందుగల ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టిఫిన్ బాక్సులు, పెన్నులు గురువారం పంపిణీ చేశారు. అమర్నాథ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం నేతృత్వంలో టిఫిన్ బాక్సుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థల వ్యవస్థాపక అధ్యక్షుడు మంచినశెట్టి జయరామ్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు చెందిన విద్యార్థులు విద్యలో రాణించాలని వారికి తగిన సౌకర్యాల కల్పనలో అమర్నాథ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ సంఘం చేయూతనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బొడ్డపాటి రాజా, అన్నపురెడ్డి జమలయ్య, మల్లేశ్వరీ, హెచ్ఎం సురేష్, తదితరులు పాల్గొన్నారు.



పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

లింగాకర్షణ బుట్టలతో పురుగుల అంచనా

దాములూరు(ఇబ్రహీంపట్నం): లింగాకర్షణ బుట్టలతో పత్తి పంటలో లద్దె పురుగులు నివారణకు అంచనా వేయవచ్చునని వ్యవసాయ ఉప సంచాలకులు కె.జ్యోతిమణి తెలిపారు. విజయవాడ రైతు శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో సమగ్ర పంట యాజమాన్యంపై కార్యక్రమం బుధవారం దాములూరులో నిర్వహించారు. కె.జ్యోతి రమణి మాట్లాడుతూ పత్తి పంటలో కాయ తొలుచు పురుగు, లద్దె పురుగు, శనగ పచ్చ పురుగు ఉనికిని ఉధృతిని తెలుసుకునేందుకు పొలంలో నాలుగు చోట్ల లింగార్షణ బుట్టలు పెట్టిన తరువాత పురుగుల ఉధృతిని బట్టి సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. పురుగు నివారణకు లీటర్ నీటికి ట్రైజోపాస్, 1.5గ్రాములు, థయోడికార్ప్ కలుపుకుని పిచకారి చేయాలన్నారు. కార్యక్రమంలో శిక్షణాధికారి బి.పద్మజ, మండల వ్యవసాయ అధికారి డి.శైలజ, బి.రమేష్, ఎం.కళ్యాణ్, ఎం.చంద్రశేఖర్, ఎం.విజయ్ బాబు రైతులు పాల్గొన్నారు.

కొండపల్లి ఐడీఏలో ఎమ్మార్ వ్యాక్సిన్

కొండపల్లి (ఇబ్రహీంపట్నం): లయన్స్‌క్లబ్ ఆఫ్ ఇండస్ట్రీయల్ పార్క్ ఆధ్వర్యంలో తట్టు, రూబెల్లా నివారణకు ఎమ్మాఆర్ వ్యాక్సిన్ గురువారం నిర్వహించారు. ఎమ్మాఆర్ వ్యాక్సిన్‌పై అవగాహన ర్యాలీ చేపట్టారు. క్యార్యక్రమంలో లయన్స్ జిల్లా గవర్నర్ కేతిరెడ్డి, క్లబ్ అధ్యక్షుడు కొండయ్య, ఐలా ఛైర్మెన్ రామలింగేశ్వరరావు, రేగళ్ల రఘునాథరెడ్డి, ఆర్.సుబ్బారావులు పాల్గొన్నారు.

వెంకయ్యస్వామికి మంత్రి ఉమా ప్రత్యేక పూజలు

గొల్లపూడి : గొల్లపూడిలో వెంకయ్య స్వామి ఆలయం ఉండటం గ్రామస్థుల అదృష్టమని మంత్రి దేవినేని ఉమా అన్నారు. గురువారం గొల్లపూడిలోని వెంకయ్యస్వామి తృతీయ ఆరాధనోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రిని ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ బోయపాటి శ్రీరాములు మర్యాద పూర్వకంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ వెంకయ్యస్వామి మహిమలు కలిగిన గొప్పస్వామి అని అన్నారు. రానున్నరోజుల్లో పవిత్ర సంగమం వద్ద వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పోలీస్ హౌసింగ్ ఛైర్మన్ నాగూల్‌మీరా, గ్రామ ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.అన్నదానం నిర్వహించారు.



ఆలయంలో మాట్లాడుతున్న మంత్రి ఉమా

క్రాంతి విద్యార్థుల వినూత్న ప్రయోగం

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): వినాయక చవితిని పురస్కరించుకుని కొండపల్లి క్రాంతి కాన్వెంట్ విద్యార్థులు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. పర్యావరణ పరరక్షణలో భాగంగా ప్రతి ఏడాది మట్టి ప్రతిమలు తయారు చేసి పంపిణీ చేసే ఆనవాయితీని కొనసాగిస్తున్నారు. ఈ ఏడాది మట్టిప్రతిమల్లో బెండ విత్తనాలు పెట్టి పంపిణీ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వెనిగళ్ల మురళీమోహన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రతిమలు పంపిణీ చేస్తున్న క్రాంతి విద్యార్థులు

మట్టి వినాయకులను పూజించాలి

రెడ్డిగూడెం: పర్యావరణ పరిరక్షణకు మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని రెడ్డిగూడెం ఎస్సై సతీష్‌కుమార్ అన్నారు. స్థానిక నారాయణ హైస్కూల్ విద్యార్థుల ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకుని మట్టి వినాయకులనే పూజించాలంటూ నినాదాలు చేస్తూ గురువారం రెడ్డిగూడెం ప్రధాన సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించి వర్తక దుకాణాలలో, రెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌లో మండల విద్యాశాఖాధికారికి మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో నారాయణ హైస్కూల్ ప్రిన్సిపాల్ కిషోర్‌కుమార్ పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న ఎంపీపీ తోటకూర నారాయణరావు

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

రెడ్డిగూడెం: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంపీపీ తోటకూర నారాయణరావు అన్నారు. మండల పరిధిలోని రుద్రవరంలో వెలుగు ఆధ్వర్యంలో మంగాపురం వెళ్లే రహదారికి ఇరువైపులా గురువారం ఎంపీపీ తోటకూర నారాయణరావు మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రహదారికి ఇరువైపులా 400 మొక్కలు నాటినట్లు వెలుగు ఏపీఎం బి. రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు ముప్పిడి నాగేశ్వరరెడ్డి, సర్పంచ్ జరబల జమలయ్య, ఉపసర్పంచ్ మాదాల సాంబశివరావు, నీటిసంఘం అధ్యక్షుడు సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

భారీ వర్షంతో జనజీవనం అస్తవ్యస్తం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం, కొండపల్లి గ్రామాల్లో గురువారం కురిసిన భారీ వర్షానికి జన జీవనం అస్తవ్యస్తంగా మారింది. గాజుల పేట వద్ద భారీ వృక్షం నెలకొరగటంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. పల్లపు ప్రాంతాలు జలయమయం అయ్యాయి. కొండపల్లి, గుంటుపల్లి ఖాజీ మాన్యం, ఆర్‌సీఎం కాలనీలు నీట మునిగాయి.

రహదారులకు అనుసంధానం

- ఐఆర్ఆర్, ఓఆర్ఆర్, గ్రోత్‌కారిడార్‌పై చర్చలు
- శాఖమూరు ఉద్యానవనం పనులు చక చకా
- సీఆర్డీయే, ఏడీసీల భేటీ

(ఆంధ్రజ్యోతి, అమరావతి)
రాజధానిలోని అంతర్గత రహదారులను దాని చుట్టూ ఉన్న జాతీయ, ప్రాంతీయ రహదారులతో అనుసంధానించేందుకు గల అవకాశాలపై సీఆర్డీయే, ఏడీసీ ఉన్నతాధికారులు విపులంగా చర్చించారు. విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ శ్రీధర్, ఏడీసీ సీఎండీ డి.లక్ష్మీ పార్థసారథిలు అమరావతి ప్రతిపాదిత ఇన్నర్ రింగ్‌రోడ్ (ఐఆర్ఆర్), అవుటర్ రింగ్‌రోడ్ల (ఓఆర్ఆర్)కు రాజధానిలోని అంతర్గత రహదారులను కలపడంపై సమాలోచనలు జరిపారు. ఐఆర్ఆర్, ఓఆర్ఆర్ ప్రాజెక్టుల అలైన్‌మెంట్లు, గ్రోత్‌కారిడార్లపై సమీక్షించారు. హైదరాబాద్ వైపు నుంచి చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిలోని కాజ వరకు రహదారుల అనుసంధానతతోపాటు అమరావతి పశ్చిమం వైపు నుంచి అనంతపురం- అమరావతి ఎక్స్‌ప్రెస్ వేకు రాజధానిలోని ఎన్-13 రోడ్డును అనుసంధానించడం ద్వారా దక్షిణం నుంచి ఉత్తరదిశ వైపు కల్పించాల్సిన లింకేజ్‌పై చర్చించారు. ఇన్నర్ రింగ్‌రోడ్డు నుంచి ఈ-5 ద్వారా తూర్పు వైపు నుంచి పశ్చిమదిశగా అనుసంధానత, కృష్ణానదిపై ప్రతిపాదిత 5 వంతెనల ఆవశ్యకతపై కూడా సమాలోచనలు జరిపారు. ఓఆర్ఆర్ ప్రాజెక్టుకు జాతీయ రహదారుల సంస్థ ఫీజిబిలిటీ నివేదిక రూపొందింపజేస్తోందని, దీనికి సంబంధించిన లైడార్ సర్వేకు డీజీసీఏ ఇప్పటికే అనుమతులు ఇవ్వగా, కేంద్ర రక్షణ శాఖ నుంచి ఒకట్రెండు వారాల్లో అనుమతి లభించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. లైడార్ సర్వే ముగిసిన తర్వాత ఓఆర్ఆర్‌పై పూర్తిస్థాయి నివేదిక వస్తుందన్నారు. విజయవాడ బైపాస్ రోడ్డు నిర్మాణావశ్యకతపై కూడా చర్చ జరిగింది.

ప్రధాన పర్యాటక ఆకర్షణగా శాఖమూరు ఉద్యానవనం

శాఖమూరులో నిర్మించనున్న పార్కు నవ్యాంధ్ర రాజధానికే తలమానికంగా నిలవనుందని, దీనిని విఖ్యాత ఆర్కిటెక్టులతో దాని డిజైన్లను రూపొందింపజేస్తున్నామని లక్ష్మీ పార్థసారథి ఈ సందర్భంగా శ్రీధర్‌కు తెలిపారు. శాఖమూరు ఉద్యానవనంలో అణువణువునా ఆహ్లాదం, ప్రకృతి సౌందర్యం తొణికిసలాడేందుకు పలు చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. పర్యావరణానికి చిరునామాగా దీనిని మలచేందుకు చుట్టూ పచ్చదనం (పెరిఫెరల్ ప్లాంటేషన్), నక్షత్ర, రాశివనాలు, పలు జాతుల వృక్షజాలాన్ని అభివృద్ధి పరచనున్నామని పేర్కొన్నారు. హెచ్‌సీపీ కన్సల్టెంట్ సంస్థ నేతృత్వంలో ప్రఖ్యాత ఆర్కిటెక్ట్ నితీష్ రాయ్ రోజ్‌గార్డెన్‌కు డిజైన్లను రూపొందించగా, ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ ఆనందసాయి, ల్యాండ్‌స్కేప్ ఆర్కిటెక్ట్ కిషోర్ ప్రధాన్ తదితరుల సేవలనూ పొందుతున్నట్లు తెలిపారు. వీరందరూ తయారుచేసిన ఆకృతులను ఇప్పటికే తాము రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించామన్నారు. ఈ పార్కులో అన్ని వర్గాల వారినీ ఆకట్టుకోగలిగే క్రాఫ్ట్ బజార్, లేజర్ షో, వాటర్ ఫౌంటెన్లు, అమ్యూజ్‌మెంట్ పార్క్, యాంఫీ థియేటర్, ల్యాండ్ స్కేపింగ్, భారీ అంబేడ్కర్ విగ్రహం, మ్యూజికల్ షో, చిల్డ్రన్స్ అడ్వెంచర్, జిమ్, అథ్లెటిక్స్, జాగర్స్ పార్క్, రోజ్ గార్డెన్‌తదితర ఎన్నో ఆకర్షణలను కల్పించనున్నట్లు చెప్పారు.

నీరుకొండ రిజర్వాయర్ అంచులను సుందరీకరించడంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో ఏడీసీ అర్బన్ ప్రణాళికా విభాగాధిపతి పి.సురేష్‌బాబు, ఇన్‌ఫ్రా విభాగాధిపతి గణేష్‌బాబు, సీఆర్డీయే ట్రాఫిక్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ విభాగపు ప్రిన్సిపల్ ప్లానర్ ఎన్ఆర్.అరవింద్, డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ వి.రాముడు, సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, అనుబంధ్ తదితరులు కూడా పాల్గొన్నారు.





సమావేశంలో పాల్గొన్న లక్ష్మీ పార్థసారథి, శ్రీధర్ తదితరులు, సీడ్‌యాక్సెస్ రోడ్డును పరిశీలిస్తున్న లక్ష్మీ పార్థసారథి

రోడ్ల నిర్మాణంలో పైపులైన్లకు నష్టం జరగరాదు

సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనుల కారణంగా దిగువకు వెళ్లే నీటి పైపులైన్లకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా చూడాలని ఏడీసీ సీఎండీ లక్ష్మీ పార్థసారధి ఆదేశించారు. రాజధానిలో నిర్మాణంలో ఉన్న సీడ్ యాక్సెస్ రహదారి పనుల పురోగతిని గురువారం పరిశీలించిన ఆమె అబ్బరాజుపాలెం వద్ద కృష్ణానది నుంచి తాత్కాలిక సచివాలయానికి నీటిని సరఫరా చేసే ఏపీఐడీసీకి చెందిన పైపు లైన్ ఏమాత్రం దెబ్బ తినకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు, కాంట్రాక్టర్లను కోరారు. మల్కాపురం వద్ద గ్రామీణ నీటిసరఫరా శాఖకు చెందిన పంప్‌హౌస్, మందడం ఎస్.సి. కాలనీకి నీటిని సరఫరా చేస్తున్న పంప్‌హౌస్‌లు రహదారి నిర్మాణానికి అడ్డంకిగా ఉన్నందున వాటిని అక్కడి నుంచి తొలగించి, సమీపంలోని ఇతర ప్రదేశాలకు మార్చే పనులను శీఘ్రంగా చేపట్టాలన్నారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణం మరింత చురుగ్గా సాగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఏడీసీ సీఈ టి.మోజెస్‌కుమార్, డీఈఈ వై.కృష్ణయ్య, సీడ్‌యాక్సెస్ రోడ్డును నిర్మిస్తున్న ఎన్‌సీసీ ప్రతినిధి వెంకటేశ్వర్లు, పీఎంసీ టీం లీడర్ రమేష్ తదితరులు కూడా పాల్గొన్నారు.

ఫిఫ్టీ... ఫిఫ్టీ

- ఆర్థిక నగరానికి భూ సమీకరణను వ్యతిరేకిస్తున్న జక్కంపూడి, వేమవరం రైతులు
- 60 - 40 ను కాదని... ఫిఫ్టీ - ఫిఫ్టీ ప్రతిపాదన
- సగం మంది ఓకే.. మిగిలిన వారి వ్యతిరేకత నుంచే
- రైతులతో చర్చించిన ఆర్డీవో హరీష్
- భూ సమీకరణ విధానం మేలని సూచన
- ససేమిరా అంటున్న రైతులు



విజయవాడ ఆర్డీవో హరీష్‌తో వాగ్వాదానికి దిగిన రైతులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ):
అమరావతి రాజధాని ప్రాంతంలో ... ఎకనమిక్ సిటీ (ఆర్థిక నగరం) జక్కంపూడిలో హౌసింగ్ టౌన్‌షిప్ నిర్మాణానికి అవసరమైన భూములను సమీకరించే విషయంలో రైతుల నుంచి ప్రతిఘటన ఎదురౌతోంది. భూ సమీకరణలో భాగంగా రైతుల నుంచి 60 - 40 పద్ధతిని రైతులంతా పూర్తిగా వ్యతిరేకిస్తున్నారు. ఫిఫ్టీ - ఫిఫ్టీ అయితే తప్ప భూములు ఇచ్చే ప్రసక్తి లేదని కొంతమంది రైతులు అధికారుల ముందు తేల్చి చెప్పారు. గురువారం సబ్ కలెక్టరేట్‌లో ఆర్డీవో హరీష్ అధ్యక్షతన జక్కంపూడి, వేమవరం రైతులతో జరిగిన సమావేశం వాడిగా వేడిగా జరిగింది.

ఇదీ పరిస్థితి..
రాజధాని ప్రాంతంలో ఆర్థిక నగరంగా అభివృద్ధి చేస్తున్న దశలో భూముల విలువ భవిష్యత్తులో పెరుగుతుందని భూ సమీకరణ విధానమే రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని విజయవాడ డివిజన్ ఆర్డీవో హరీష్ పదేపదే చేసిన విజ్ఞప్తిని రైతులు అంగీకరించలేదు. దీంతో రైతుల అభిప్రాయాలను కలెక్టర్ లక్ష్మీకాంతం దృష్టికి తీసుకువెళ్లిన తర్వాత ఆయన ఇచ్చే ఆదేశాల ప్రకారం తదుపరి కార్యాచరణకు దిగాలని ఆర్డీవో హరీష్ భావిస్తున్నారు. విజయవాడకు వాయవ్య దిశన ఉన్న జక్కంపూడిని

అమరావతి రాజధాని ప్రాంతంలో ఆర్థిక నగరంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ముందుగా వివిధ వర్గాల ప్రజలు తరలి వచ్చి నివశించటానికి వీలుగా అర్బన్ హౌసింగ్ చేపట్టాలనుకుంది. దాదాపుగా ఈ ఏడాది 29 వేల ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని భావించింది. తొలి దశలో భాగంగా 10 వేల ఇళ్ల నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. అల్పాదాయ, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారికి ముందుగా ఇళ్లను కేటాయించాలని నిర్ణయించారు. విజయవాడ నగరంలో ఆక్రమణల తొలగింపు బాధితులైన వారిలో లబ్ధిదారులను గుర్తించారు. ఏపీటౌన్‌షిప్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ డెవలెప్‌మెంట్ కార్పొరేషన్ (ఏపీ టిడ్కో) శాఖ నేతృత్వంలో వివిధ వర్గాల ప్రజల కోసం జక్కంపూడిలో ఇళ్ల నిర్మాణం చేపట్టవలసి ఉంది. జక్కంపూడిలో మొత్తం 230 ఎకరాలను ఏపీ టిడ్కోకు జిల్లా యంత్రాంగం బదలాయించాల్సి ఉంది. వీటిలో ప్రభుత్వ భూములు, ఇబ్బందిలేనివి పోగా జక్కంపూడి, వేమవరం గ్రామాల్లో ఇంకా 190 ఎకరాల భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో ఉన్నాయి. ఈ భూములలో మొత్తం 115మంది పట్టాదారులు ఉన్నారు. ఈ భూములను భూ సమీకరణ విధానంలో సేకరించాలని జిల్లా యంత్రాంగం నిర్ణయించింది. గతంలో జక్కంపూడిలో తలపెట్టిన ఇళ్ల నిర్మాణ సమయంలో రాష్ట్రంలోనే రాజధాని రైతుల కంటే ముందుగా తొలిసారి తాము భూ సమీకరణ విధానంలో భూములు ఇచ్చామని, తిరిగి రెండోసారి మళ్లీ తమ ప్రాంతంలో భూములు అడగబోమని హామీ ఇచ్చిన తర్వాతే భూములు ఇచ్చామని గురువారం ఆర్డీవో హరీష్ దగ్గర రైతులు మొరపెట్టుకున్నారు. 60-40 విధానంలో తమకు ఇవ్వాల్సిన ప్లాట్లకు సంబంధించి ఈ రోజుకు కూడా అప్పటి వాగ్దానాలను నెరవేర్చలేకపోయారని, మళ్లీ భూ సమీకరణను తాము అంగీకరించమని స్పష్టం చేశారు. యాన్యుటీ విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఆర్డీవో మాట్లాడుతూ భూ సమీకరణ విధానం వల్ల 1,800 గజాల స్థలం ఇవ్వటం జరుగుతుందని అభివృద్ధి చెందే ప్రాంతం కాబట్టి రానున్న రోజుల్లో భూముల విలువ పెరుగుతుందని చెప్పారు. అయినా రైతులు ససేమిరా అన్నారు. కొంత మంది రైతులు మాత్రం సానుకూలంగా స్పందించారు. తాము 60 - 40 విధానంలో కాకుండా 50 - 50 విధానంలో ఇస్తామని సుముఖత వ్యక్తం చేశారు. మరికొందరు తమకు రోడ్డు పక్కన ప్లాట్లు ఇస్తామంటేనే భూములు ఇస్తామని చెప్పారు. ప్రస్తుత పరిస్థితిని కలెక్టర్‌కు వివరించాలని ఆర్డీవో హరీష్ భావిస్తున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మరో దఫా రైతులతో సమావేశం నిర్వహిస్తారు.

ఉప రాష్ట్రపతి పర్యటనకు చురుగ్గా ఏర్పాట్లు

- అసెంబ్లీ ఆవరణ వద్ద రేపు సన్మానం
- తెనాలిలోనూ పర్యటన
- ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ శశిధర్, ఎస్పీ అప్పలనాయుడు

తుళ్లూరు/గుంటూరు: ఉపరాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్న ఎం.వెంకయ్యనాయుడుకు జరుగనున్న పౌరసన్మానం సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు తెలిపారు. ఈ మేరకు గురువారం తుళ్ళూరులోని ఏఎస్పీ కార్యాలయంలో రూరల్ ఎస్పీ బందోబస్తు ఏర్పాట్లపై అధికారులు, సిబ్బందితో సమావేశమై పలు ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. రాజధానిలోని వెలగపూడిలో జరిగే సన్మాన కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్‌తో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, పలువురు ప్రముఖులు హాజరవుతున్న నేపథ్యంలో పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా విధులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా జరిగే ఊరేగింపు మార్గం, హెలిప్యాడ్, పౌర సన్మానం జరిగే ప్రదేశం, సభ జరిగే ప్రాంతంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆయా రూట్లలో ట్రాఫిక్‌కు ఇబ్బంది లేకుండా పార్కింగ్ ప్రదేశాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అధికారులకు మ్యాప్‌ల ద్వారా వివరించారు. బందోబస్తు నిమిత్తం సుమారు 1,100 మంది పోలీసులను నియమించినట్లు ఆయన తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగకుండా ఉండేందుకు గాను ఆయా రూట్లలో ట్రాఫిక్ పోలీసులను నియమించడం జరుగుతుందన్నారు. పౌర సన్మానం జరిగే ప్రదేశం, పరిసర ప్రాంతాల్లో గట్టి నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా తుళ్ళూరు ఏఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావుతో పాటు డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, సిబ్బందికి రూరల్ ఎస్పీ తగు సూచనలు చేశారు. అనంతరం సన్మాన కార్యక్రమ వేదిక ప్రాంతం వద్ద కలెక్టర్ శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, భూవ్యవహారాల డైరెక్టర్ చెన్నకేశవరావు తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమరావతి ఏఎస్పీ విక్రాంత్ పాటిల్, ఆర్డీవో బండ్ల శ్రీనివాసరావు ఏర్పాట్ల పరిశీలనలో పాల్గొన్నారు.





యార్డులో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ శశిధర్, ఎమ్మెల్యే ఆలపాటి తదితరులు, సచివాలయం వద్ద మ్యాప్ పరిశీలిస్తున్న ఎస్పీ అప్పలనాయుడు

తెనాలిలో ఏర్పాట్ల పరిశీలన

తెనాలి రూరల్ : ఈ నెల 26న భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు తెనాలి రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు చురుగ్గా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోన శశిధర్ తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డులో జరుగుతున్న హెలిప్యాడ్ నిర్మాణం, చావాస్ గ్రాండ్ కల్యాణ మండపంలో జరుగుతున్న సభావేదిక ఏర్పాట్లను గురువారం ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్రప్రసాద్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు తదితరులతో కలిసి పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణ పనులను గురించి ఆర్అండ్‌బీ అధికారులను అడిగి తెలుసు కున్నారు. సభావేదిక ఏర్పాట్లు, పార్కింగ్ విషయాలపై డీఎస్పీ రమణమూర్తితో చర్చించారు. ఈ సందర్భంగా విలేకర్లతో చావాస్ గ్రాండ్ కల్యాణ మండపంలో జరిగే కార్యక్రమానికి సాయంత్రం 3.50 గంటలకు ప్రత్యేక హెలికాప్టర్‌లో దిగుతారని, నాలుగు గంటలకు కళ్యాణ మండపానికి చేరుకుంటారని అన్నారు. ఎస్పీ అప్పలనాయుడు మాట్లాడుతూ మొత్తం 300మంది సిబ్బందితో ఏఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇంటెలిజన్స్ అడిషనల్ ఎస్పీ నాగేశ్వరప్ప, ఇంటెలిజన్స్ డీఎస్పీ అశోక్‌బాబు, ఆర్డీవో నరసింహులు, ఎస్‌వీ ఇన్‌స్పెక్టర్ సుభాషిణి, డీఎస్పీ రమణమూర్తి, ఆర్అండ్‌బీ ఈఈ పకీర్‌బాబు, విద్యుత్ శాఖ డీఈ మురళీకృష్ణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ అరుణకుమారి, తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి, కమిషనర్ కె.శకుంతల, జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి, కార్యక్రమ నిర్వాహకులు మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ రంగంలో విస్తృత అవకాశాలు

- పవర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సీఈవో వినోద్ బెహారి

తాడేపల్లి : విద్యార్థులకు విద్యతో పాటు సాంకేతిక సామర్థ్యం అవసరమని, సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకున్నప్పుడే వారికి మెరుగైన అవకాశాలు లభిస్తాయని పవర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్ సీఈవో వినోద్ బెహారి అన్నారు. వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన స్కిల్ డెవలప్ సెంటర్‌ను ఆయన ప్రారంభించి ప్రసంగించారు. విద్యుత్ రంగంలో రానున్న పదేళ్ళకు 16 లక్షల మంది ఉద్యోగులను భర్తీ చేసే లక్ష్యంతో సామర్థ్య అభివృద్ధి కేంద్ర మంత్రిత్వ శాఖకు చెందిన పవర్ సెక్టార్ స్కిల్ కౌన్సిల్, కేఎల్ యూనివర్సిటీ ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి. ఈ సందర్భంగా బెహారీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి కంపెనీలకు అనుగుణంగా సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. విద్యుత్‌కు గణనీయమైన డిమాండ్ ఉందని, పవర్ సెక్టార్ రంగంలో కూడా విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, అయితే ఉద్యోగులలో సామర్థ్యం పట్ల కంపెనీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయన్నారు. అనంతరం వినోద్ బెహారీ కేఎల్‌యు రిజిస్ట్రార్ డాక్టర్ టి.ఉమామహేశ్వరరావు అవగాహన ఒప్పందాలను మార్చుకున్నారు. కార్యక్రమంలో కెఎల్‌యు ఉపాధ్యక్షులు కోనేరు రాజా హరీన్, చాన్సలర్ రామ్మూర్తి, వైస్ చాన్సలర్ డాక్టర్ ఎల్ఎస్ఎస్ రెడ్డి, హెచ్‌వోడీ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలు మార్చుకుంటున్న కేఎల్‌యూ, పవర్ సెక్టార్ ప్రతినిధులు

విపత్తుల శాఖ

సాంకేతికత భేష్

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జనార్ధనరెడ్డి



విపత్తుల నిర్వహణ శాఖ పనితీరును వివరిస్తున్న కమిషనర్ ఎంవీ శేషగిరిబాబు, పక్కన జనార్ధనరెడ్డి

తాడేపల్లి : రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ అమలు చేస్తున్న ఆధునిక టెక్నాలజీని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కూడా అమలు చేస్తామని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బి.జనార్ధనరెడ్డి అన్నారు. గురువారం తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని రాష్ట్ర విపత్తుల శాఖ కార్యాలయంను సందర్శించి ఈ శాఖ అవలంబిస్తున్న అత్యాధునిక పరిజ్ఞానాన్ని స్వయంగా విపత్తుల నిర్వహణ శాఖ కమిషనర్ ఎంవీ శేషగిరిబాబును అడిగి తెలుసుకున్నారు. స్టేట్ ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్‌లో 24/ 7 వాతావరణాన్ని పర్యవేక్షించే విధానాన్ని తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విపత్తుల శాఖ కమిషనర్ ఎంవీ శేషగిరిబాబు పిడుగుపాటు సమాచారాన్ని సంబంధిత అధికారులకు 30 నిమిషాల ముందుగానే అందించే సాంకేతికతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విపత్తుల నిర్వహణ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట్ల శివశంకరరావు, పరిపాలానాధికారి వి.నాన్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

యూజీ కోర్సుల ప్రవేశ గడువు పొడిగింపు

ఏఎన్‌యూ: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో 2017-18 విద్యాసంవత్సరానికి గాను యూజీ కోర్సులో ప్రథమ సంవత్సరం ప్రవేశం, కళాశాల, విశ్వవిద్యాలయాల బదిలీ, రీ అడ్మిషన్స్ గడువును పొడిగించినట్లు అకడమిక్ విభాగ జె.ఆర్.మత్తయ్య తెలిపారు. తొలుత నిర్ణయించిన గడువు ఈనెల 10వ తేదీ ఉండగా కొన్ని కళాశాలలు, విద్యార్థుల వినతి మేరకు ఈనెల 28వ తేదీ వరకు వాయిదా వేసినట్లు పేర్కొన్నారు.



రాజకుమారికి మిఠాయిలు తినిపిస్తున్న మహిళలు

ముస్లిం మహిళల్లో మనోధైర్యం

నన్నపనేని రాజకుమారి

విజయవాడ : ట్రిపుల్ తలాక్ బారిన పడి మానసికంగా కుంగిపోయిన ఎందరో అమాయక ముస్లిం మహిళలకు న్యాయస్థానం తీర్పు మనోధైర్యాన్నిచ్చిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి అన్నారు. స్టేట్ గెస్ట్‌హౌస్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మతాచారం ముసుగులో ఎందరో అమాయక ముస్లిం మహిళల జీవితాలు ఛిద్రం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముస్లిం మహిళల సుదీర్ఘకాల పోరాటాలకు సుప్రీం తీర్పుతో ఫలితం దక్కిందన్నారు. యావత్తు భారత మహిళాలోకం మహిళల జీవితాలు నాశనం చేసే ఆచారాలు, కట్టుబాట్లకు స్వస్తి పలకాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. మహిళపై లైంగిక దాడులకు పాల్పడుతున్న నిందితులపై కఠినచర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం కోర్టు తీర్పును స్వాగతిస్తూ మిఠాయిలు పంచిపెట్టారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

ఉపరాష్ట్రపతి పర్యటనను రాష్ట్ర పండుగగా నిర్వహించాలి

విద్యాధరపురం: ముప్పవరపు వెంకయ్య నాయుడు ఉపరాష్ట్రపతిగా ఎన్నికై మొదటి సారి రాష్ట్రానికి వస్తున్న సందర్భంగా ఆయన రాకను ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నిర్ణయించారని రాష్ట్ర మంత్రులు కామినేని శ్రీనివాస్, దేవినేని ఉమామహేశ్వరరావు, పి.నారాయణలు తెలిపారు. గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రులు మాట్లాడారు. మంత్రి కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి అయిన తరువాత ఎం.వెంకయ్యనాయుడు తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్నారని, అందుకు ఆయనకు ఘనమైన స్వాగతం పలకాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు.

సైకాలజిస్టులకు, ఉపాధ్యాయులకు ఎన్‌ఎల్‌పీలో శిక్షణ

గుడివాడ (రాజేంద్రనగర్): న్యూరో లింగ్విస్టిక్ ప్రోగ్రాం(ఎన్ఎల్‌పీ)లో సైకాలజిస్టులకు, ఉపాధ్యాయులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు సైకాలజిస్టు ఫెడరేషన్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ప్రత్యూషసుబ్బారావు, సెక్రటరీ జనరల్ యు టైటస్‌పాల్, ఉపాధ్యక్షుడు మహంతి ఎం మన్నేలు గురువారం తెలిపారు. స్టేట్ కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ పటమటలోని త్రివేణి డిగ్రీ కళాశాల ఆవరణలో ఈ నెల 27న ఎన్ఎల్‌పి ప్రోగ్రాం నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తిగల వారు ఈ నెల 26 సాయంత్రం 5 గంటలలోపు 9030644440, 9849552532 నంబర్లను సంప్రందించాలన్నారు.



ఎంపికలో పాల్గొనేందుకు వచ్చిన క్రీడాకారులు



క్రీడాకారులతో మాట్లాడుతున్న పోలీసులు

క్షమాపణ చెప్పండి... ససేమిరా!

● కబడ్డీ జూనియర్స్ ఎంపిక ప్రక్రియపై క్రీడాకారుల ఆందోళన ● తమకు అవకాశం కల్పించడంలేదంటూ మైదానం వద్ద బైఠాయింపు ● పోలీసుల రంగప్రవేశం

ఆంధ్రజ్యోతి, విజయవాడ: క్రీడాకారులకు, అసోసియేషన్ పెద్దల మధ్య విభేదాలు మరోసారి రాజుకున్నాయి. కబడ్డీ జూనియర్స్ ఎంపికకు అవకాశం కల్పించాలంటూ క్రీడాకారులు, క్షమాపణ చెప్పండి తరువాత చూద్దాం అంటూ అసోసియేషన్ పెద్దలు మొండి పట్టు పట్టారు. దీంతో అసోసియేషన్ వైఖరిని వ్యతిరేకిస్తూ క్రీడాకారులు మైదానం వద్దే బైఠాయించారు. సహనం కోల్పోయిన జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఎంపిక ప్రక్రియకు క్రీడాకారులను దూరం పెట్టింది. సంవత్సరం నుంచి సాగుతున్న ఫిర్యాదుల ప్రక్రియకు తమ భవిష్యత్తును పణంగా పెడుతున్నారంటూ క్రీడాకారులు ఆందోళన వ్యక్తం చేయగా, అసోసియేషన్‌కు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారంటూ ఆ క్రీడాకారులకు ఏకంగా షోకాజ్ నోటీసులను జారీ చేసింది. పోలీసులు రంగప్రవేశం చేసి నచ్చజెప్పచూసినా.. ఫలితం లేకుండా పోయింది.

జిల్లా స్థాయి జూనియర్స్ కబడ్డీ జట్టు ఎంపిక నిమిత్తం సుమారు వారం క్రితం అసోసియేషన్ సభ్యులు ఓ పత్రికా ప్రకటన ఇచ్చారు. దానిపై స్పందించిన సుమారు 300 మంది క్రీడాకారులు ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంలో గురువారం జట్టు ఎంపిక ప్రక్రియకు హాజరయ్యారు. వారిలో నలుగురు క్రీడాకారులను పక్కన పెట్టి మిగతా వారికి ఎంపిక ప్రక్రియను చేపట్టడంపై ఆ నలుగురు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగా తమను పక్కన పెట్టారని, అర్హత లేని వాళ్లకు అవకాశం కల్పిస్తున్నారంటూ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అందించిన ఆధార్ కార్డు ఆధారంగానే ఎంపిక జరుగుతున్నట్లు కృష్ణా జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రటరీ వై.శ్రీకాంత్ ఆరోపణల్ని కొట్టిపారేస్తున్నారు.

● షోకాజ్ నోటీసులు

అసోసియేషన్ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారన్న కారణం కింద నలుగురు క్రీడాకారులకు ఎందుకు చర్యలు తీసుకోకూడదో వారంలోపు సమాధానం తెలియజేయాలంటూ షోకాజ్ నోటీసులను జారీ చేశారు. అందులోనూ జిల్లా లేదా రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ నుంచి ఏ విధమైన లెటర్‌హెడ్‌పై కాకుండా కేవలం తెల్ల కాగితంపై స్టాంప్ వేసి పైన షోకాజ్ నోటీసు అని రాసి అందజేయడంపట్ల ఆ క్రీడాకారులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.

● ఆధార్ ఆధారం

వయసు ధ్రువీకరణ పత్రం కింద సాధారణ ప్రాతిపదికగా తీసుకునే పదో తరగతి సర్టిఫికెట్‌ను కాదని, ఆధార్ కార్డులో ఉన్న పుట్టిన తేదీ ఆధారంగా అసోసియేషన్ ఎంపిక జరుపుతున్నట్లుగా ఆ నలుగురు క్రీడాకారులు చెబుతున్నారు. ఇదే తరహాలో గతంలో కూడా తమపట్ల పక్షపాతవైఖరిని అవలంభించిన కారణంగా జిల్లా కలెక్టర్‌కు, సీఐడీకి, స్టేట్ కబడ్డీ అసోసియేషన్‌కు, డీఎస్‌డీఓకు ఫిర్యాదులు అందించామని అంటున్నారు. ఆ కక్షతో తమ క్రీడా భవిష్యత్తుతో ఆడుకుంటూ సంవత్సరంగా జట్టుకు ఎంపిక చేయడం లేదంటూ ఆరోపిస్తున్నారు. దీనిపై శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్సెస్సీ సర్టిఫికెట్ ప్రాతిపదికగా అవసరం లేదని, ఆధార్ కార్డును కూడా ఆధారంగా పరిగణలోకి తీసుకోవచ్చని ఆ క్రీడాకారుల వెనుక ఉన్న కొందరు పెద్దలు ఉద్దేశపూర్వకంగా వారిని రెచ్చగొడుతూ ఆందోళనకు తెర తీస్తున్నారని చెప్పారు. అసోసియేషన్‌కు కొన్ని నియమ నిబంధనలు ఉంటాయని, వాటికి వ్యతిరేకంగా ప్రవర్తిస్తే ఎంపికకు తీసుకోబోమని స్పష్టం చేశారు.

● పోలీసుల రంగప్రవేశం

ముదిరిన ఆందోళనపై సమాచారం అందుకున్న పోలీసులు స్టేడియంకు చేరుకున్నారు. అసోసియేషన్ సభ్యులకు, క్రీడాకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఫిర్యాదులు కలెక్టర్ స్థాయిలో ఉన్నాయి కాబట్టి క్షమాపణ ఉత్తరం అనేది వ్యక్తిగతంగా ఇవ్వడం సరికాదని, ఆ ఫిర్యాదులకు ఈ ఎంపికకు సంబంధం లేకుండా ఎంపికకు అనుమతించాలనే విధంగా అభ్యర్థన పత్రం ఇవ్వాల్సిందిగా ఇరువురికి నచ్చజెప్పారు. అందుకు సరేనని అటు క్రీడాకారులు, ఇటు అసోసియేషన్ సభ్యులు ఒప్పుకున్నారు. ఇంతలో ఏమయిందో తెలీదుకానీ.. క్షమాపణ చెప్పని కారణంగా క్రీడాకారులకు షోకాజ్ నోటీసులను సాయంత్రం అందించారు.





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బి.లక్ష్మీకాంతం. శిక్షణా తరగతులకు హాజరైన ఉపాధ్యాయులు

విద్యార్థులకు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాలి

ఉపాధ్యాయుల శిక్షణా తరగతుల్లో కలెక్టర్ లక్ష్మీకాంతం

విజయవాడ: విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం అన్నారు. నగరంలోని మాంటిస్సోరీ కళాశాల ప్రాంగణంలో గురువారం ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో కూడిన విద్య, ఆహారపు అలవాట్లు, మొక్కలు నాటడం వంటి సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. శనివారం నగర పర్యటనకు రానున్న భారత ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడుకు విద్యార్థులు ఆత్మీయ ఆహ్వానం పలికేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ట్రాఫిక్ ఆంక్షలు ఉన్నందున ముందస్తు ప్రణాళిక ప్రకారం అధికారులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పాఠశాల అడిషనల్ డైరెక్టర్ పార్వతి, డీఈఓ బ్రహ్మానందరెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు శిక్షణా తరగతుల్లో పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

విజయవాడ సెంట్రల్: రాష్ట్ర విభజన సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, వివిధ విభాగాల్లో ఉన్న ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేయాలని, ఉపాధి, అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈనెల 27న విభజన హామీలు-ఖాళీల భర్తీ-ఉపాధి, అభివృద్ధిపై యువజన సదస్సు నిర్వహించనున్నట్టు భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి యం. సూర్యారావు తెలిపారు. సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను డీవైఎఫ్ఐ నేతలు గురువారం గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సూర్యారావు మాట్లాడుతూ రాఘవయ్య పార్కు సమీపంలోని యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమౌతుందని తెలిపారు. ప్రత్యేక హోదా విషయంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల్ని మోసం చేసిందన్నారు. ఇంటికొక ఉద్యోగం పేరుతో చంద్రబాబు ప్రభుత్వం యువతను మోసగించిందన్నారు. కేంద్రంలో 14.50 లక్షలు ఖాళీలుంటే భర్తీ చేయకుండా ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రంలో 2.21 లక్షల ఖాళీలు నింపకుండా చంద్రబాబు ప్రభుత్వాలు కాలక్షేపం చేస్తున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎన్. నాగేశ్వరరావు, విజయవాడ సెంట్రల్ కార్యదర్శి కె. స్వామి, పశ్చిమ కార్యదర్శి కె. భార్గవ్, తూర్పు కార్యదర్శి ఏ. రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

యువజన సదస్సు పోస్టర్ ఆవిష్కరణలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి సూర్యారావు



యువజన సదస్సు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సమాఖ్య నేతలు

మొక్కలు నాటడంలో జిల్లా ముందంజ: కలెక్టర్

విజయవాడ : మొక్కలు నాటే ప్రక్రియలో భాగంగా రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో ఉందని కలెక్టర్ బి.లక్ష్మికాంతం అన్నారు. క్యాంపు కార్యాలయంలో గురువారం అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎవెన్యూ ప్లాంటేషన్ ప్రక్రియలో 428 కి.మీ దూరంలో లక్షా 71 వేల మొక్కలు నాటడం జరిగిందన్నారు. బండ్ ప్లాంటేషన్ ప్రక్రియలో భాగంగా చెరువు గట్లపై పదమూడు వేల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. జిల్లాలోని వివిధ గ్రామీణ ప్రాంతాలలో 184 స్మశాన వాటికలు, 186 పాఠశాలలు అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. నందిగామ మండలం జొన్నలగడ్డ గ్రామంలో నిర్వహించిన పల్లె నిద్ర కార్యక్రమంలో భాగంగా పది పంట సంజీవని కుంటలు తవ్వే పనులు ప్రారంభించామన్నారు.

బ్యాక్‌లాగ్ పోస్టులకు మోక్షం

విజయవాడ : జిల్లాలో బ్యాక్‌లాగ్ నియామకాలలో భాగంగా తక్షణమే పోస్టులు వెల్లడించారు. గురువారం కలెక్టర్ తన క్యాంపు కార్యాలయంలో బ్యాక్‌లాగ్ పోస్టుల నియామకాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టుల నియామకాలు తక్షణమే జరిగే విధంగా జిల్లా జాయింట్ కలెక్టర్, డీఆర్వో, జిల్లా ఉపాధి కల్పనాధికారులతో కూడిన కమిటీ నివేదిక ఆధారంగా నియామకాలు చేస్తున్నామన్నారు. అర్హులైన అభ్యర్థులను పూర్తి పారదర్శకతతో చేపట్టిన ఇంటర్వ్యూలను మెరిట్ విధానంలో గుర్తించిన జాబితా ప్రకారం ఉద్యోగాలు నియామకాలు చేయనున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మికాంతం వెల్లడించారు.

ఇంజనీరింగ్ కళాశాలలో జాబ్ ఫెయిర్

గుడివాడ (రాజేంద్రనగర్): వీకేఆర్, వీఎన్‌బీ అండ్ ఏజీకే ఇంజనీరింగ్ కళాశాలలో సెప్టెంబరు 1, 2 తేదీల్లో జాబ్ ఫెయిర్ నిర్వహిస్తున్నట్టు కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి దాసరథి గురువారం తెలిపారు. ఈ ఫెయిర్‌లో 8 ఐటీ కంపెనీలు, 4 నాన్ ఐటీ కంపెనీలు నియామకాలు చేపడతాయన్నారు. 2015, 2016, 2017 సంవత్సరాల్లో బీటెక్, ఎంటెక్, ఎంబీఏ పూర్తిచేసిన విద్యార్థులు అర్హులని, ఈ నెల 25వ తేదీ నుంచి ఆసక్తిగల విద్యార్థులు ఎంట్రీఫాం పూర్తిచేసి రిజిస్ట్రేష్ చేసుకోవచ్చన్నారు. హైదరాబాద్, చెన్నై, బెంగుళూరుల నుంచి ప్రముఖ కంపెనీల హెచ్ ఆర్‌లు రాత పరీక్ష, బృంద చర్చ, ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారన్నారు. ఆసక్తిగలవారు జాబ్‌ఫెయిర్ సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ విజయకుమార్ కోరారు. వివరాలకు 9652022188, 9703322747 నెంబర్లను సంప్రదించాలన్నారు.

యూపీలో అకౌంట్లు.. ఏపీలో మోసాలు

- మారు పేర్లతో పదుల్లో బ్యాంక్ ఖాతాలు
- ఏటీఎంల నుంచి నగదు విత్‌డ్రా
- నకిలీ తాళాలతో టాప్ డోర్ తెరచిన నేరగాళ్లు
- నాలుగు గంటల్లో రూ.75వేల లాగేసిన జల్సా రాయుళ్లు
- నలుగురి అరెస్టు - పరారీలో కీలక నిందితుడు

ఆంధ్రజ్యోతి, విజయవాడ: ఖాతాదారుల మాదిరిగా ఏటీఎం లోపలకు వెళ్తారు. అందరి లాగే ఏటీఎం కార్డు స్వైప్ చేస్తారు. పిన్ నంబర్ టైపు చేశాక, ఎంత మొత్తం కావాలో నమోదు చేస్తారు. సరిగ్గా మిషన్ లెక్కింపును పూర్తిచేశాక ఈ మాయగాళ్ల 'దొంగ' నైపుణ్యం ప్రదర్శిస్తారు ఇలా ఏటీఎంలో నుంచి రూ.75వేలను లాగేసిన నేరగాళ్లను భవానీపురం పోలీసులు అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను ఉపకమిషనర్ టి.కాంతిరాణా, సహాయ కమిషనర్ జి.రామకృష్ణ, భవానీపురం ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు గురువారం వెల్లడించారు.

అలా వచ్చి.. ఇలా తీస్తారు..

సాధారణం మనం ఏటీఎంలకు వెళ్లినప్పుడు స్కిమ్మర్(మిషన్‌లో కార్డు పెట్టే పరికరం)లో కార్డును స్వైప్ చేస్తాం. తర్వాత పిన్ నంబర్ ఎంటర్ చేసి, ఎంత డబ్బు కావాలో ఆ అంకెను టైపు చేస్తాం. మిషన్‌లో కౌంటింగ్ పూర్తయ్యాక డబ్బులు బయటకు వస్తాయి. ఆ తర్వాత ఎంత డ్రా చేశారు, అకౌంట్‌లో ఇంకా ఎంత నిల్వ ఉందన్న సమాచారం తెలిపే రశీదు వస్తుంది. ఉత్తరప్రదేశ్ రాయ్‌బరేలీ జిల్లా లాల్‌గంజ్ మండలం తేజ్‌గావ్ గ్రామానికి చెందిన గౌరవ్‌సింగ్, కాన్పూర్ హరిజిందర్ నగర్‌కు చెందిన అభిషేక్‌సింగ్ చండేల్, పతేపూర్ జిల్లా ఘర్వాసీపూర్ అండీపూర్‌కు చెందిన దేవేందర్ సింగ్, కాన్పూర్ నగర్ చౌరహాకు చెందిన అజ్మత్‌ఖాన్ అలియాస్ ఆరీఫ్‌తోపాటు శోభిత్‌లు మాత్రం ఏటీఎంల్లో ఖాతాదారుల్లా వెళ్తారు. రాత్రి 11 గంటల నుంచి మూడు గంటల మధ్యే డబ్బులు డ్రా చేశారు. ఒక్కొక్కరి దగ్గర పదికి పైగా ఏటీఎం కార్డులు ఉంటాయి. ఒకరు లోపలకు వెళ్తే మరొకరు ఎవరూ లోపలకు వెళ్లకుండా బయట కాపలా ఉంటారు. ఏటీఎం కార్డు స్వైప్ చేసి, పిన్, డబ్బుల మొత్తం ఎంటర్ చేస్తారు. డబ్బులు లోపల కౌంటింగ్ పూర్తయ్యాక నకిలీ తాళాలతో ఏటీఎంపై ఉండే తలుపులు తెరుస్తారు. పక్కనే ఉన్న విద్యుత్ సరఫరాకు సంబంధించిన స్విచ్‌ను ఆఫ్ చేస్తారు. ఆ తర్వాత డబ్బులు బయటకు వచ్చే ప్రదేశంలో నుంచి వాటిని బయటకు తీస్తారు. ఇలా చేయడం వల్ల డ్రా చేసిన సమాచార మెసేజ్ సెల్‌ఫోన్లకు వెళ్లదు. విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ఖాతా నుంచి రూపాయి తగ్గదు. నిల్వ యథాతథంగా ఉంటుంది. ఏటీఎంలో పెట్టిన నగదు నిల్వ మాత్రం తగ్గిపోతుంది. నిందితుల్లో శోభిత్ ఇంతకుముందు ఏటీఎంలో నగదును నింపే సీఎంఎస్ (క్యాష్ మేనేజ్‌మెంట్ సర్వీస్) ఏజెన్సీలో పనిచేశాడు. ఆ సమయంలోనే ఏటీఎంల పని తీరు, వాటి లోపల ఉన్న పరికరాలు వేటివేటికి ఉపయోగపడతాయి అన్న విషయాలపై అవగాహన పెంచుకున్నాడు. గౌరవ్ సింగ్, అభిషేక్‌సింగ్ చండేల్, దేవేందర్ సింగ్, అజ్మత్‌ఖాన్ అలియాస్ ఆరీఫ్ ఉత్తరప్రదేశ్ నుంచి బయలుదేరి బెంగళూరు వెళ్లారు. అక్కడి నుంచి చెన్నై వెళ్లి శోభిత్‌సింగ్‌ను కలుసుకున్నారు. వీళ్లంతా కలిసి విజయవాడకు వచ్చారు. భవానీపురం క్రాంబే రోడ్డులో అక్షరా స్కూల్‌కు దగ్గరలో ఉన్న సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏటీఎం నుంచి ఈవిధంగా మొత్తం రూ.75వేలను డ్రా చేశారు. బ్యాంక్ మేనేజర్ ఇచ్చిన ఫిర్యాదుపై భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. ఏటీఎంలోని సీసీ కెమెరాల ఫుటేజీని పరిశీలించగా మొత్తం నలుగురు యువకులు లోపలకు రావడం, గంటల తరబడి ఏటీఎం దగ్గర ఉండడాన్ని పోలీసులు గుర్తించారు. ఈ ఫొటోలను బయటకు విడుదల చేశారు.



వివరాలను వెల్లడిస్తున్న ఉప కమిషనర్ కాంతి రాణా

ఇలా దొరికిపోయారు

భవానీపురం ఏటీఎంలో డబ్బులు డ్రా చేసిన ఈ గ్యాంగ్ నేరుగా వైజాగ్ వెళ్లింది. అక్కడా ఇదే తరహా నేరాలు చేసింది. విజయవాడ పోలీసులు ఈ నిందితుల ఫొటోలను అన్ని జిల్లాల పోలీసులకు పంపారు. దీంతో వైజాగ్ పోలీసులు రంగంలోకి దిగి గౌరవ్‌సింగ్, అభిషేక్ సింగ్ చండేల్, దేవేందర్ సింగ్, అజ్మత్‌ఖాన్ అలియాస్ ఆరీఫ్‌లను అరెస్టు చేశారు. గ్యాంగ్‌లో కీలక సూత్రధారి శోభిత్‌సింగ్ పరారీలో ఉన్నాడు. ఈ నలుగురు నిందితులను విజయవాడ పోలీసులు పీటీ (ప్రిజనర్‌ట్రాన్సిట్) వారెంట్‌పై ఇక్కడికి తీసుకొచ్చారు. ఈ గ్యాంగ్‌లో ఒక్కొక్కరికి పదుల సంఖ్యలో బ్యాంక్ ఖాతాలు ఉన్నాయి. వీటిని పరిశీలించిన పోలీసులు కంగు తిన్నారు. ఈ ఖాతాలన్నీ యూపీలో నకిలీ గుర్తింపు కార్డులతో ఉన్నాయి. ఒకేఒక్క అకౌంట్ మాత్రమే అసలైన చిరునామాతో ఉంది. దీన్ని గుర్తించిన వైజాగ్ పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. ఈ అకౌంట్లకు సంబంధించి ఏటీఎం కార్డులతోనే పరాయి రాష్ట్రాల్లో 'ఈ' నేరాలు చేస్తున్నారు.

హైకోర్టు న్యాయమూర్తితో అధికారుల భేటీ

ఆంధ్రజ్యోతి, గుంటూరు : ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంప్రసాద్‌తో జిల్లా అధికారులు భేటీ అయ్యారు. గురువారం ఉదయం జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన రోడ్లు, భవనాల శాఖ అతిథిగృహంలో బస చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయమూర్తి హరిహరినాథ్ శర్మ, కలెక్టర్ కోన శశిధర్, అర్బన్ ఎస్పీ విజయరావు, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, మునిసిపల్ కమిషనర్ సీహెచ్ అనురాధతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరావతి రాజధాని నగర అభివృద్ధి గురించి చీఫ్ జస్టిస్ వాకబు చేశారు. జిల్లా అభివృద్ధి చేపట్టిన వివిధ కార్యక్రమాల అమలు గురించి అడిగి తెలుసుకొన్నారు. అలానే కోర్టులలో కేసులు పెండెన్సీ లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో ప్రధానంగా కోర్టుల సుందరీకరణ గురంచి చర్చించారు. జిల్లాలో ఉన్న కోర్టుల ప్రాంగణాలన్నింటిని ఉద్యానవనాలుగా మార్చాలన్నారు. ఇందుకోసం అవసరమైన ప్రణాళికలు రూపొందించి సాధ్యమైనంత త్వరగా హైకోర్టుకు నివేదించాలని ఆదేశించారు.



హైకోర్టు జడ్జీతో సమావేశమైన కలెక్టర్, అర్బన్, రూరల్ ఎస్పీలు

ఉద్యోగుల జీవితాలను బలి చేస్తున్న ప్రభుత్వాలు : ఎస్టీయూ

చిలకలూరిపేట అర్బన్ : ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం(ఎస్టీయూ) రాష్ట్ర కార్యదర్శి కె.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. సామాజిక బాధ్యతగా పెన్షన్ చెల్లించాల్సిన ప్రభుత్వాలు బాధ్యతల నుంచి తప్పుకొని ఉద్యోగులు చెల్లించే సొమ్మును సైతం కార్పొరేట్ వర్గాల ప్రయోజనాల కోసం షేర్ మార్కెట్‌లో పెట్టి వారి జీవితాలను నాశనం చేస్తున్నాయని ధ్వజమెత్తారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన ఎస్టీయూ నియోజకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘాలు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్, కుటుంబ పెన్షన్, పీఎఫ్ సౌకర్యాన్ని ఒక్కవేటుతో ప్రభుత్వాలు రద్దు చేశాయన్నారు. 2004 నుంచి నియామకాలు పొందినవారు కూడా పెన్షన్ పొందుతారనే గ్యారంటీ లేదన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 29న కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాలో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక పెన్షనర్లు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. యూనియన్ నాయకులు పి.శ్రీనివాసరావు, కె.అనిల్‌కుమార్, వి.అక్కయ్య, ఎం.కోటేశ్వరరావు, మల్లేశ్వరరావు, బాలునాయక్, శివరామకృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టీయూ నేత కోటేశ్వరరావు

పార్టీ బలోపేతమే లక్ష్యం

- ఎంపీ గంగరాజు అతిథి గృహంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశం
- అమిత్ షా పర్యటన విజయవంతం చేసే దిశగా చర్చ89

తాడేపల్లి: రాష్ట్రంలో బీజేపీని బలోపేతం చేసేందుకు చేపట్టాల్సి చర్యలపై ఆ పార్టీ కోర్ కమిటీ సమావేశంలో నేతలు చర్చించారు. ఈ నెల 28న రాష్ట్రానికి వస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా పర్యటన విజయవంతం చేయాలని శ్రేణులు తీర్మానించాయి. ఈ మేరకు గురువారం గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం ఉండవల్లి కరకట్ట వద్ద వున్న ఎంపీ గోకరాజు గంగరాజు అతిథి గృహంలో బీజేపీ కోర్ కమిటీ సమావేశమైంది. అయితే ఈ సుదీర్ఘ సమావేశానికి విలేకర్లను అనుమతించలేదు. సేకరించిన వివరాలిలా వున్నాయి.. ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కంభంపాటి హరిబాబు మంత్రులు పి.మాణిక్యాలరావు, కామినేని శ్రీనివాస్, బీజేపీ శాసనసభపక్ష నేత విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు తదితరులు హాజరై పలు అంశాలపై చర్చించినట్టు తెలిసింది. అమిత్‌షా రాష్ట్రానికి రానున్న సందర్భంగా గన్నవరం విమానాశ్రయం నుండి భారీ ర్యాలీతో అమిత్‌షాకు ఘనస్వాగతం పలకాలని, ముందుగా ముఖ్యనేతలతో సమావేశం నిర్వహించి పార్టీ అభివృద్ధికి చేపట్టవలసిన చర్యల గురించి చర్చించాలని తీర్మానించారు. టీడీపీతో మిత్రుత్వం వున్నప్పటికీ సొంతగా బలం పెంచుకునే దిశగా భాజాపా నాయకులు ఎదగాలని అమిత్‌షా దిశానిర్దేశం చేయనున్నట్టు సమాచారం. తదనంతరం కార్యకర్తలతో సమావేశమై వారితో కూడా చర్చిస్తారు. అమిత్‌షా పర్యటన పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలనే లక్ష్యంగా కృషి చేయాలని సమావేశంలో తీర్మానించారు. కాకినాడ మునిసిపల్ ఎన్నికల్లో ఘనవిజయం సాధించే దిశగా కార్యకర్తలను సన్నద్ధం చేయాలని కోర్ కమిటీ సమావేశంలో నిర్ణయించారు. కాగా, ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు సన్మాన కార్యక్రమం పై కూడా శ్రేణులు చర్చించాయి యువతను బీజేపీ వైపు పయనింపజేసేలా భవిష్యత్తు నిర్ణయాలు వుండాలని సమావేశంలో నిర్ణయించినట్టు తెలిసింది.

ఉండవల్లిలో అనధికార నిర్మాణం కూల్చివేత



ఆంధ్రజ్యోతి, అమరావతి: రాజధాని పరిధిలోని ఉండవల్లిలో మద్యం దుకాణం కోసం అనుమతి లేకుండా చేపట్టిన ఒక నిర్మాణాన్ని సీఆర్డీయే అధికారులు గురువారం కూల్చివేయించారు. సంబంధిత యజమానికి ముందుగా నోటీసులు జారీ చేసి, గడువు ముగిసిన తర్వాత ఈ చర్యకు ఉపక్రమించారు. రాజధాని ప్రాంతంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి సాధించేందుకు నిబంధనలకు అనుగుణంగా, ముందుగా అనుమతిని పొందిన తర్వాతనే నిర్మాణాలు చేపట్టాలని సీఆర్డీయే కమిషనర్ డాక్టర్ శ్రీధర్ ఈ సందర్భంగా ప్రజలను కోరారు. కూల్చివేత కార్యక్రమంలో సీఆర్డీయే సీనియర్ ప్లానింగ్ ఆఫీసర్ జి.నాగేశ్వరరావు, జోనల్ జాయింట్ డైరెక్టర్ కె.హిమబిందు, జోనల్ అసిస్టెంట్ డైరెక్టర్ జుబిన్‌రాయ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆర్వీఆర్‌అండ్‌జేసీలో ఇండోర్ స్టేడియం ప్రారంభం



ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభిస్తున్న ఎంఎస్‌కే ప్రసాద్

స్థానిక చౌడవరంలోని ఆర్వీఆర్‌అండ్‌జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో బీసీసీఐ ఎంపిక కమిటీ చైర్మన్ ఎంఎస్‌కె ప్రసాద్ గురువారం ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. రూ.50లక్షలతో ప్రత్యేకంగా బ్లాక్ ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ కొండబోలు బసవపున్నయ్య, రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ కోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

\- గుంటూరు(విద్య)



గణపతి బొప్పా మోరియా... ఆదా లడ్డూ కాలియా నినాదాలు... యువత తీన్ మార్ డ్యాన్స్‌లు ఒకవైపు.. కలిసికట్టుగా పూజలు, భజనలు మరోవైపు.. ఇదీ నగరంలో వినాయక చవితి సందడి. ఇదంతా ఓ పది రోజులే.. తర్వాత ఎవరి దారి వారిదే అనుకుంటాం. కానీ.. గణపతి విగ్రహ ఏర్పాటుతో అనేక కొత్త విషయాలు తెలుసుకోవచ్చని మానసిక నిపుణులు చెబుతున్నారు. అవేంటో తెలుసుకుందామా..

- ఆర్థిక సర్దుబాట్లపై అవగాహన
- కొత్త స్నేహాలకు అవకాశం
- శ్రమపడే తత్వం అలవాటు

ఫైల్‌ఫోటో

చవితి నేర్పే జీవన పాఠాలు

(విజయవాడ)

యువతకు సామాజిక బాధ్యతను పెంచడంతో పాటు పర్యావరణంపై అవగాహన తీసుకురావడానికి వినాయక చవితి దోహద పడుతుందని మానసిక నిపుణులు చెబుతున్నారు. కొత్త పరిచయాలు, ఆర్థిక సర్దుబాట్లు, అధికారులతో పరిచయాలు.. ఇంతే కాదు సామాజిక విషయాలపై అవగాహన ఏర్పడుతుందంటున్నారు. ముఖ్యంగా లక్ష్యాన్ని చేరుకోవడం ఎలా అనే అంశంపై చవితి వేడుకలు అనేక పాఠాలు నేర్పుతాయని అంటున్నారు.

పరిచయాలు పెంచుతుంది..

మారుతున్న కాలంతో మనిషి పరుగులు తీస్తున్నాడు. విద్యార్థులైతే ఉదయం లేచిన దగ్గర్నుంచి రాత్రి వరకు బిజీ షెడ్యూల్‌తో గడిపేస్తున్నారు. కనీసం పక్కింట్లో ఎవరుంటున్నారో కూడా తెలియని లోకంలో బతికేస్తున్నారు. స్కూల్, కళాశాల ఫ్రెండ్స్ తప్పితే కాలనీ, బస్తీలో తమ వయసు వారు ఉంటున్నారని కూడా మరిచిపోతున్నారు. ఈ నేపథ్యంలో వినాయక నవరాత్రి వేడుకలు వయసుతో నిమిత్తం లేకుండా కొత్త పరిచయాలను పెంచుతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. వేడుకల్లో ఏర్పడ్డ పరిచయాలు చాలా కాలం అలాగే కొనసాగుతున్నాయని ఇటీవల ఓ సర్వేలో చెబుతుంది.

పర్యావరణ పాఠాలు..

రసాయనాలతో చేసిన విగ్రహాలు పర్యావరణానికి హాని కలిగిస్తాయని యువత తెలుసుకుంటున్నారు. చాలా మంది సహజ రంగులతో చేసిన వాటినే కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. మట్టి వినాయకులను పూజించడంతో పాటు కాలుష్యం కలిగించే వాటికి దూరంగా ఉండేందుకు ప్రయత్నిస్తున్నారు.

టీం స్పిరిట్..

ఏదైనా సాధించాలంటే శ్రమతో పాటు టీం స్పిరిట్ కూడా ముఖ్యమే. ఓ బృందంగా ఉంటూ ఎవరి మనసు నొప్పించకుండా ఎలా వ్యవహరించాలో నవరాత్రి ఉత్సవాలు యువతకు నేర్పుతాయి. ఉత్సవ కమిటీలో కనీసం ఇరవై మందికి పైగా ఉంటారు. వీరంతా వేడుకలకు పదిహేను రోజుల ముందు నుంచే ప్రణాళికలు సిద్ధం చేసుకుంటారు. బృందంలో ఎలా నడుచుకోవాలనే విషయం నవరాత్రి ఉత్సవాలు నేర్పిస్తాయి. దీనివల్ల నైతిక స్థైర్యం పెరుగుతుంది.

ఆర్థిక సంస్కరణలపై అవగాహన..

వేడుకల నిర్వహణ ఖర్చుతో కూడుకున్న పని. స్థాయిని బట్టి వేల రూపాయల నుంచి లక్షల వరకు వెళుతుంది. వచ్చిన చందాలతోనే ఉత్సవాలు పూర్తి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాల్సి ఉంటుంది. దీని వల్ల ఆర్థిక వ్యయంపై యువతకు అవగాహన కలుగుతుంది. మార్కెట్‌లో నిత్యావసరాల ధరలు తెలుసుకునే వెసులు బాటు లభిస్తుంది.



పాత చిత్రం



బెజవాడలో వినాయకుడు

వక్రతుండ మహాకాయ... కోటి సూర్య సమప్రభ.. నిర్విఘ్నం కురుమేదేవ సర్వ కార్యేషు.... అంటూ వీనుల విందుగా చెవికి ఇంపుగా వినబడుతున్న ప్రార్థనకు కైలాసంలో నిద్రలో ఉన్న వినాయకుడికి ఒక్క సారిగా మెలుకువ వచ్చింది. వినాయకుడు నిద్రలో నుంచి లేవడం గమనించి, అప్పటికే సిద్ధంగా ఉన్న వినాయకుడి వాహనం అనింద్యుడు (మూషికం) వినయంగా నమస్కరించింది. అనింద్యా.. ఈ రోజు వినాయకచవితి కదా.. భూలోకంలో మంచి సందడిగా ఉంటుంది కదా.. ఒక సారి వెళ్లి వద్దాం.. సిద్ధంగా ఉండు... అని ఆజ్ఞాపించాడు.

పట్టుపీతాంబరాలతో, వజ్రవైఢూర్యాభరణాలతో చూడముచ్చటైన అలంకారంతో సిద్ధమయిన వినాయకుడు తన వాహనం ఎక్కి భూలోకానికి పయనమయ్యాడు. నవ్యాంధ్రలో ముఖ్యమైన పట్టణం.. విద్యలవాడ అయిన విజయవాడలో దిగాడు. - మొగల్రాజపురం

● జీఎస్టీ అంటే ఏమిటి నాయనా...

అసలే కొండ ఎక్కి, దిగి.. విపరీతమైన ఆకలితో ఉన్న వినాయకుడిని గమనించిన అనింద్యుడు స్వామీ! ఈ సమీపంలోనే మంచి భోజనశాల ఉంది అక్కడికి వెళదాం రండి... అంటూ హోటల్‌కు తీసుకెళ్లాడు. ఇద్దరూ కలిసి రెండు ప్లేట్ల ఇడ్లీ, రెండు ప్లేట్ల గారె తిన్నారు. ఇక చాలు అని వెయిటర్‌కు చెప్పి చేయి కడుగుదామనుకుంటుండగానే వెయిటర్ చిన్నప్లేటుతో వచ్చాడు. ఇదేమి నాయనా? అంటే బిల్లు స్వామీ! అని చూపెట్టాడు. బిల్లు చూసిన అనింద్యుడు కళ్లు తిరిగి కింద పడిపోయాడు. వినాయకుడు కంగారు పడుతూ బిల్లును చూశాడు. ఆయనకూ కళ్లు భైర్లు కమ్మాయి. కాసేపటికి తేరుకుని ఏమి నాయనా! ఈ కాస్త అల్పాహారానికి బిల్లు 450 రూపాయల 30 పైసలా? అని అడిగాడు. అవును స్వామీ! జీఎస్టీ.. అసలు కొంటే.. కొసరు ముద్దు.. అని బిల్లుమీద జీఎస్టీ వేయడం వల్ల అంత అయింది అని సెలవిచ్చాడు వెయిటర్. ఇంతలో తేరుకున్న అనింద్యుడు ఇంతకూ జీఎస్టీ అంటే ఏమిటి? అని అడగ్గా, అది మా యజమానికే సరిగా అర్థం కాలేదు స్వామి.. మాకేం తెలుస్తుంది? ముందు బిల్లు కట్టండి.. అని గట్టిగా అడగడంతో వెయిటర్ ప్లేట్లులో నోట్లు వేసి, చిల్లర కోసం కూడా చూడకుండా బయటకు వచ్చేశారు.

● ఫ్లైవోవర్ భలే భలే..



అలా బయటకు వచ్చి బీసెంట్ రోడ్డుకు వెళ్లారు. అక్కడ కోలాహలం చూసిన వినాయకుడు అనింద్యా గతంలో మనం వచ్చినప్పటికీ ఇప్పటికీ బీసెంట్ రోడ్డు ఏమీ మారలేదంటూ అక్కడి నుంచి బెంజ్‌సర్కిల్ వద్దకు వచ్చారు. అక్కడ బారులు తీరి ఉన్న వాహనాలను చూసిన అనింద్యుడు స్వామీ! వాహనాలు బారులు తీరి ఉన్నాయి. మనం ముందుకు వెళ్లలేం. నా మీద ఆసీనులుకండి.. ఆకాశమార్గాన ముందుకు వెళదాం.. అనడంతో సరే అంటూ వినాయకుడు అనింద్యుడి మీద ఆసీనుడయ్యాడు. గాల్లోకి లేవగానే అసలు సంగతి అవగతం అయింది. రెండు పక్కలా పెద్ద పెద్ద యంత్రాలు పెట్టి ఏవో పనులు చేస్తున్నారు. వాహనాలు నిదానంగా వెళుతున్నాయి. ఇదేమిటో తెలుసుకునేందుకు కిందకు దిగి, ఓ ఆటోవాలాను వివరం అడిగారు. 'ఏమీ లేదు స్వామీ! ఇక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు పోవడానికి మా సీఎం ఫ్లైవోవర్ కట్టిస్తున్నారు. అవే మీరు చూస్తున్న పనులు'. అని బదులిచ్చాడు. ఇద్దరూ భేష్.. అంటూ ముందుకు సాగారు.



● అమ్మ దర్శనానికి మూడు వందలా!

విజయవాడలో దిగడంతోనే అనింద్యుడు స్వామీ నగర ప్రవేశానికి ముందు ఇంద్రకీలాద్రిపై ఉన్న అమ్మను దర్శించుకుని వెళదాం అని అభ్యర్థించాడు. వినాయకుడు సరేనన్నాడు. కృష్ణానదిలో మరో సారి స్నానం చేసి, దర్శనానికి ఘాట్ రోడ్డు వద్దకు వెళ్లాడు. అక్కడ సెక్యూరిటీ వారు వినాయకుడ్ని చూసి దసరా వేషగాడు వస్తున్నాడుకుని అయ్యా! ఇటు కాదు... అటు అటు.. అంటూ అర్జున వీధి వైపు చూపించారు. పాపం వినాయకుడు నడుచుకుంటూ అర్జున వీధిలోకి వచ్చాడు. అక్కడ అడ్డదిడ్డంగా ఉన్న మార్గం నుంచి కాంప్లెక్స్‌లోకి వెళ్లి ఏడు అంతస్థులు మెట్లెక్కి, ఆయాసపడ్తూ పైకి వెళ్లాడు. తిన్నగా వెళ్లబోతే అంతరాలయ దర్శనం టికెట్ ఉందా? అని మరో హుంకరింపు. టికెట్ ఏమిటి నాయనా? అని ప్రశ్నిస్తే.. 300 రూపాయలతో టికెట్ కొంటేనే అమ్మను చూడటానికి లోపలకి అనుమతి అని చెప్పారు. ఏమిటీ? మూడు వందలా? అని వినాయకుడు నోరు తెరిచాడు. సామాన్య భక్తుడు అంతరాలయంలో అమ్మను చూడాలంటే సాధ్యమేనా! అంటూ బయట నుంచి బయటే దర్శనం చేసుకుని కిందకు వచ్చేశాడు.

● ఏమిటీ బాదుడు నాయనలారా..!

స్వామీ! ఎంత సేపు నగర పర్యటనేనా? ఒక స్మాల్ బ్రేక్ తీసుకుందాం.. అంటూ అనింద్యుడు ఒక మల్టీప్లెక్స్‌కు దారి తీశాడు. టికెట్ తీసుకుని లోపలికి వెళ్లి సినిమా చూస్తుండగా, అనింద్యుడుకు దాహం అయింది. బయటకు వచ్చి వాటర్ బాటిల్‌తో పాటు పాప్‌కారన్ టబ్ అడిగాడు. 50+250 అన్నాడు కౌంటర్‌లోని వ్యక్తి. ఏమిటీ! కాసిని పేలాలు, మంచినీళ్లు 300 రూపాయలా! అని మరో సారి కళ్లు తిరిగి కింద పడ్డాడు అనిం ద్యుడు. బయటకు వెళ్లిన అనింద్యుడు ఎంతకూ తిరిగి రాక పోవడంతో వినాయకుడు తానూ బయటకు వచ్చాడు. ఆ పక్కనే కింద పడి ఉన్న అనింద్యుడు కనిపించాడు. వినాయకుడికి విషయం అర్థమయింది. అనింద్యుడ్ని తీసుకుని బయటకు పరుగు తీశాడు.

● మన కైలాసమే బెటర్

అనింద్యుడ్ని భుజాన వేసుకుని బయటకు వచ్చిన వినాయకుడు ఆయాసంతోనే పరిగెడుతూ పరిగెడుతూ ఒక చోట ఆగాడు. చుట్టూ అన్నీ పొలాలే కనిపించాయి. హుషారుగా ఈల వేసుకుంటూ వస్తున్న ఓ వ్యక్తిని అపాడు వినాయకుడు. ఉదయం నుంచి సాయంత్రం వరకు తనకు ఎదురైన అనుభవాలను అతనికి చెప్పాడు. అంతా విన్న ఆ వ్యక్తి నవ్వాడు. మీరు వచ్చింది నవ్యాంధ్ర రాజధాని ప్రాంతమైన విజయవాడ స్వామి.. మీరు గతంలో చూసిన విజయవాడకు ఇప్పటి విజయవాడకు తేడా ఉంది స్వామి... నన్ను చూడండి.. రియల్ ఎస్టేట్ చేస్తున్నా బోల్డంత డబ్బు... ఈ స్వల్పకాలంలోనే పెద్ద పెద్ద భవంతులు, స్టార్ హోటళ్లు, మల్టీప్లెక్స్‌లు, ఫ్లైవోవర్‌లు, అంతర్జాతీయ విమానాలు.. అబ్బో ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉంది... స్వామి.. అంతా లగ్జరీనే.. ఒక పక్కన అభివృద్ధివైపు దూసుకెళుతుంటే అందులో ఇమడలేని సామాన్యుడు మాత్రం దిగాలుగా ఉండిపోయాడు.' అంటూ ఒక నిట్టూర్పు విడిచాడు. అయినా స్వామీ! మీరు నిజంగా వినాయకుడేనా? అంటూ ప్రశ్న సంధించాడు... వినాయకుడికి ఏం చేప్పాలో తెలియక.. విజయవాడ మారింది కానీ మా కైలాసం ఏ మాత్రం మారలేదు... మనదే బెటర్ అనుకుంటూ రింగున మాయం అయిపోయాడు..




అంతటా చవితి సందడి

విజయవాడ సెంట్రల్/వన్‌టౌన్ : నగరమంతా చవితి పండగ సందడే. గణపతి పూజల్లో వినియోగించే సామగ్రి కొనేందుకు గురువారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాన్ని కూడా లెక్కచేయకుండా భక్తులు మార్కెట్‌లకు తరలివచ్చారు. గణపతి పూజలో 21 పత్రాలు వినియోగించడం ఆనవాయితీ. గరిక, జిల్లేడు, మాచి పత్రం, బృహతీ పత్రం, బిల్వ పత్రం, దుర్దూర పత్రం, బదిరీ పత్రం, చూత పత్రం, కరవీర పత్రం, విష్ణు క్రాంత, దాడిమీ పత్రం, దేవదారు పత్రం, మరువక పత్రం, సింధూర పత్రం, జాజి ఆకులు, గండకీ పత్రం, శమీపత్రం, అశ్వత్థ పత్రం అర్జున పత్రం ముఖ్యమైనవి. నగరంలోని బీసెంట్ రోడ్డు, బీఆర్‌టీఎస్ రోడ్డు, కాళేశ్వరరావు మార్కెట్, వన్‌టౌన్ గద్ద బొమ్మ సెంటర్, ఫైర్ స్టేషన్ సెంటర్, లెనిన్ సెంటర్, అల్లూరి సీతారామరాజు వంతెన, పటమట ఎన్టీఆర్ సర్కిల్ ప్రాంతాల్లో వినాయక పూజా సామగ్రి అమ్మకాలు జోరుగా సాగాయి. పూజకు వినియోగించే పత్రాలతో పాటు మామిడి ఆకులు, తోరణాలు, మట్టి వినాయకులు, చిన్నచిన్న పూజా విగ్రహాలను ఆయా ప్రాంతాల్లో విక్రయించారు.


● సిద్ధమైన మండపాలు...

కాలనీల్లోనూ, కూడళ్లలోనూ పందిళ్లనూ, వాటిలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేశారు. పలు డివిజన్లలో అనేక యువజన సంఘాలతో పాటు కులసంఘాలు కూడా వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడానికి సమాయత్తమయ్యారు. ఈ మేరకు చందాల వసూళ్ల కార్యక్రమం కూడా చురుగ్గా సాగుతోంది.



కమల గణనాథుడు





పాతబస్తీలో...



మార్కెట్‌లో మట్టి వినాయకులు





నిర్మలా కాన్వెంట్ రోడ్డులో...



ఎంజీ రోడ్డులో పైనాపిల్ వినాయకుడు



WANTED



☞ ప్రముఖ కాల్ సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీ/పు 90 మంది కావలెను. అర్హత: 10th - PG. జీతం: 9000/- (p.m.) సం॥ Dial Institutions సెల్ : **94916 96811**

AJB-0015

☞ **భవానిపురం, Cepro Building Systems** (P) Ltd. నందు Sales Executives గా MBA Fresh / Exp. 2 Wheeler గలవారు కావలెను. Sal: Negotiable. **88855 73566, 2415166**

AJB-398707

☞ **Required Males for PVR Cinemas** at VJA. Sal: 10,500/- Age: below 27, Qly: 10th - Degree. PVR Cinemas, 4th Floor, MG. Road, VJA-10. **Cell : 99121 59280**

AJB-398708

☞ **Computer Operator Jobs for Freshers** / Females, Free Training Direct Placement Q : Inter / Degree / Diploma (Pass / Fail) **Contact : 98481 89218, 73866 08708**

AJB-392168

➾ **సిరిభూమి డెవలపర్స్** నందు మార్కెటింగ్ చేయుటకు ఉత్సాహవంతులైన స్త్రీ/పు అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన ఫిక్స్‌డ్ జీతం. సం॥ విజయవాడ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఎదురు, చిలుకు దుర్గయ్య స్ట్రీట్, సూర్యారావుపేట, విజయవాడ. ఫోన్ : 9394667788, 9030616688

AJG-400907

■ **"GST ఆన్‌లైన్ సాఫ్ట్‌వేర్ కొరకు" ఆకౌంటెంట్స్** & మార్కెటింగ్ ఎగ్జిక్యూటీవ్ కావలెను. మరియు వ్యాపారసంస్థలకు & అన్ని రకాల వ్యాపారస్థులకు ఇవ్వబడును. సెల్ : **82976 40099**

AJO-395456

➾ **సిరిభూమి డెవపలర్స్** నందు మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు మరియు ఏజెంట్స్ కావలెను. ఫిక్స్‌డ్ ఆకర్షణీయమైన జీతం. సం॥ 8999555666, 9000616677

AJG-400912

● Wanted Building Painters, Texture, Spray Painters, Helpers for Chennai, Call Painters India 07299774929, 9176987764

AJH- 21228

GOLD FINANCE



☞ **బంగారం బ్యాంకులలో ఇతర ప్రైవేట్** సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : **93999 82777**

AJB-392179

బిల్డింగ్ అమ్మకం

☞ **విజయవాడ వన్‌టౌన్, గున్నాబత్తుల** అచ్చుయ్య వీధి, రావిచెట్టు సెంటర్, కొత్తపేటలో 240 గజముల G+2 బిల్డింగ్ అమ్మకం. సెల్ : **9433 03 7121**

AJB-398656

ఇల్లు అమ్మకం

☞ **విజయవాడ, పటమట, రామలింగేశ్వరనగర్,** ఈనాడు కాలని 3వ వార్డు 120 చ.గ. తూర్పు ఫేస్ GF, 1st ఫ్లోరు సింగిల్ బెడ్‌రూమ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. సెల్ : **73373 79394**

AJB-392219

TO-LET

☞ **పటమటలంక, మసీదు స్ట్రీట్‌లో గ్రూప్ హౌస్** 2100 Sft. డీలక్స్ ఫ్లాట్, 4th Floor, లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో, ఫర్నీచర్‌తో (లేక) ఫర్నీచర్ లేకుండా అద్దెకు ఇవ్వబడును. సెల్ : **98490 45509**

AJB-398711

☞ **టైమ్ హాస్పిటల్ ప్రక్కరోడ్డు, మహాదేవపురం** కాలనీ ప్రక్కన, మాణిక్యనగర్ 1వ లైన్‌లో శ్రీసాయి రామ భాస్కరనిలయంలో 2 B/R ఫ్లాట్ అద్దెకు. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో సెల్ : **92461 81779**

AJB-398657

TO-LET COMMERCIAL

☞ **హనుమాన్‌పేట, గాంధీనగర్, NE కార్నర్** గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీసులు, గోడౌన్లు, షాపులకు & గవర్నర్‌పేట గ్రౌండ్‌ఫ్లోర్ ఫుల్లీ ఫర్నీష్డ్ ఈస్ట్‌ఫేస్ అద్దెకు సెల్: **98662 00491, 95151 14704**

AJB-102

REPAIRS

☞ ACలు, వాషింగ్‌మెషిన్స్, రిఫ్రిజిరేటర్స్, TVలు రిపేరు చేయబడును & పంబ్లింగ్ వర్క్స్ కొరకు సంప్ర. MR ఎలక్ట్రానిక్స్, పటమట, విజయవాడ. సెల్ : **83414 00281, 84999 50163**

AJB-470

FLATS FOR SALE

☞ **విజయవాడ ఇందిరానాయక్ నగర్, అజిత్‌సింగ్** నగర్ ఫ్లైఓవర్ దిగిన వెంటనే పెట్రోలుబంక్ వెనుకవైపు 2 BHK, 3 BHK కొత్త కన్‌స్ట్రక్షన్ బ్యాంక్‌లోను, 2 లిఫ్టులు, జనరేటర్, కార్ పార్కింగ్ సౌకర్యములతో అమ్మకమునకు సిద్ధముగా ఫ్లాట్‌లు కలవు. సంప్ర. సెల్ : **90143 53734, 77027 03975**

AJB-385749

☞ **పోరంకి - బందరురోడ్డుకు అతి దగ్గరలో** 3 బెడ్‌రూమ్ ఫ్లాట్స్ కబోర్డ్స్‌తో 1770, 1900, 2200 Sqft. లలో అమ్మకమునకు కలవు. సం॥ సెల్: **92999 90923**

AJB-398575

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి అతి దగ్గరలో** 2 B/R ఫ్లాట్స్ అతి తక్కువ ధరలో లిఫ్ట్, కారు పార్కింగ్, బ్యాంక్‌లోను, అన్ని సౌకర్యాలతో అమ్మకం. సెల్ : **96031 45395**

AJB-461

COMMERCIAL SPACE

☞ **పెనమలూరు సెంటర్‌లో 3000 Sft** గ్రౌండ్ ఫ్లోర్ కమర్షియల్ for Lease or Rent. బ్యాంక్స్ & సూపర్ మార్కెట్స్ సంప్ర. సెల్ : **94901 95439, 94413 32222**

AJB-392177

PLOT FOR SALE

☞ **అమరావతి క్యాపిటల్ పరిధిని ఆనుకొని &** సీడ్‌ఏక్సెస్ రోడ్‌కి ఇరువైపుల 114 ఎకరాల మెగా గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్స్ & విల్లాస్ లోన్ సౌకర్యంతో. రాజేశ్వరి **77949 91455**

AJB-1809

☞ **విజయవాడ, బెంజిసర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్ రోడ్ దగ్గర ప్లాట్లు చ.గ. రూ. 4,900/-, 8,200/- మీ సొంతం. సెల్ : **93906 65999**

AJB-407

☞ **సత్యన్నారాయణపురం, చల్లపల్లి వారి** వీధి, దక్షిణం రోడ్‌లో 346 చ.గ. (45 x 68 కొలతలు) ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. సంప్రదించండి. సెల్ : **73861 73789**

AJB-463

LAND FOR SALE

★ 2 Acres Agriculture Land, Thotlavalluru Village & Mandal. 100 Mtrs from 30 ft. Road, 1/2 km from 80 ft Road, 25 km from Benz Circle Vja (New Capital) for Sale @ 65 Lakhs. Very Reasonable Price, Genuine Property & Excellent for Investment. Ph: 9490831232. No Mediaters.

AJV_394974

REAL ESTATE



☞ **నవ్యాంధ్ర రాజధాని, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్** & IT పార్క్ దగ్గరలో చెన్నై - కలకత్త హైవే ప్రక్కన నివాసాలకు ఆనుకొని తక్కువ ధరలో స్పాట్ బుకింగ్‌పై వెంచర్ ఓపెనింగ్ : 27-8-17, సండే సందర్భంగా 5 గ్రా. గోల్డ్ కాయిన్ కలదు. సెల్ : **81210 55998**

AJB-398578

☞ **కనిగిరి ప్రకాశం జిల్లా నందు కేవలం 6** లక్షలకే 22 సెంట్లు భూమి పట్టాదారు పుస్తకము 10 సం. మెయింటినెన్స్‌తో ఎర్రచందనం ద్వారా వచ్చే అదనపు ఆదాయం సంప్ర : **95812 70107**

AJB-392457

➾ **విజయవాడ :** అమరావతి AP CRDA అప్రూవ్డ్ 114 ఎ॥ల మెగా వెంచర్ రాజధాని హద్దుగా మంగళగిరి దగ్గరలో (114 ఎ॥ల లే అవుట్ మధ్యగా Kaza toll గేట్ నుండి సెక్రటేరియేట్‌కు 164 అ॥ల వెడల్పు గల సీడ్ క్యాపిటల్ రోడ్ కలదు). 183&1000 చ॥గ॥లలో ప్లాట్స్ & విల్లాస్ 50% LIC Loan సౌకర్యంతో అమ్మకం. ఫోన్ : 8309532223

AJG-400719

EDUCATION



☞ **Distance, Regular & One Sitting for 10th & Inter** (NIOS, APOSS), ITI, Degree, PG, Polytechnic, Diploma. B.Tech, M.Tech, MBA, MCA. ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు. **88850 70701, 97042 58499**

AJB-398705

★ Inter / Degree One Sitting, Direct 10th., B.E., B.Tech., MCA., M.B.A., B.Ed., M.Ed B.A.,Bcom., Diplom & P.G. **Cont: 8184804474, 9573886603**

AJN-75

ఆరోగ్యం

➾ **బొల్లి, తెల్లమచ్చలు, సోరియాసిస్‌**లకు ఎటువంటి పత్యంలేని చికిత్స కలదు. మందులు ఉచితంగా ఇవ్వబడును. సం॥ 9603055647, 7995392747

AJG-214



పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

బాలిక డెంగ్యూతో మృతి చెందలేదు

జిల్లా మలేరియా అధికారి



అధికారులతో చర్చిస్తున్న జిల్లా మలేరియా అధికారి

జి.కొండూరు: జి.కొండూరుకు చెందిన నారగాని సాయి సింధు పావని (10) అనే బాలిక డెంగ్యూ లక్షణాలతో మృతి చెందలేదని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ ఆదినారాయణ స్పష్టం చేశారు. డెంగ్యూ లక్షణాలతో బాలిక మృతి చెందిందని తెలియడంతో ఆయనతో పాటు మండలస్థాయి అధికారులు పంచాయతీ కార్యాలయం వద్దకు వచ్చి విలేకర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికకు 1.69 లక్షల ప్లేట్‌లెట్ల్ ఉన్నాయన్నారు. బాలికకు డెంగ్యూ లక్షణాలు ఉన్నాయెమో అని ఐజీఎం, ఐజీజీ పరీక్షలు చేయగా నెగిటివ్ అని తేలిందన్నారు. విషజ్వరానికి చేసే ఎన్ఎస్-1 పరీక్ష మాత్రం పాజిటివ్ వచ్చిందన్నారు. బాలిక మృతికి విషజ్వరం కారణం కావచ్చని చెప్పారు. ఈనెల 21న బాలిక జ్వరంతో తమ ఆసుపత్రికి రాగా వైద్యం చేశామని పీహెచ్‌సీ వైద్యాధికారిణి ఆర్.పద్మావతి చెప్పారు. 22న మళ్లీ బాలిక రాగా జ్వరం లేదని నీరసంగా ఉంటే సెలైన్ ఎక్కించి పంపామన్నారు. వారి కోరిక మేరకు బాలికను 108లో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి పంపామన్నారు. చికిత్స పొందుతూ 24న ఉదయం బాలిక మృతి చెందిందన్నారు. బాలిక తల్లి వరలక్ష్మి, చెల్లి నందిని కూడా జ్వరంతో బాధపడుతున్నారని ఆమె తెలిపారు. అనంతరం వారు బాలిక అద్దెకుంటున్న ఇంటిని, ఆచుట్టు పక్కల పరిసరాలను పరిశీలించారు. వాగులో మురుగు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె.సుధారాణి, ఎంపీడీవో బి.ఎం.లక్ష్మికుమారి, సీహెచ్‌వో ఆంజనేయప్రసాద్, పజ్జూరు రవికుమార్ (వెంకయ్య), కార్యదర్శి కుసుమ పాల్గొన్నారు.

పందిళ్ల వద్ద పక్కా నిఘా

- నిమజ్జనమంతా కృష్ణవేణి ఘాట్‌లోనే
- ఎంజీ, ఏలూరు రోడ్డులో ర్యాలీలకు అనుమతి లేదు
- ఉపకమిషనర్ కాంతిరాణా



(ఆంధ్రజ్యోతి - విజయవాడ)

చవితి సందడి రానే వచ్చేసింది. పందిళ్లు చకచక ఏర్పాటవుతున్నాయి. విభిన్న రూపాల్లో జీవం పోసుకున్న గణనాథులు నగరానికి చేరుకుని, తొమ్మిది రోజులపాటు పూజలు అందుకోనున్నారు. చవితి నుంచి నిమజ్జనమయ్యే వరకు ఆయా పందిళ్ల వద్ద ఒకటే హడావుడి.ఈ నేపథ్యంలో పందిళ్ల వద్ద పక్కా నిఘా ఏర్పాటు చేశామంటున్నారు ఉపకమిషనర్ - 2 టి.కాంతి రాణా. చవితి రోజు నుంచి నిమజ్జనం వరకు చేసిన బందోబస్తు ఏర్పాట్ల విషయాలు ఆయన ఇంటర్వ్యూలో...

? నగరంలో ఎన్ని పందిళ్లకు అనుమతిచ్చారు

! అన్ని జోన్లలో కలిపి మొత్తం 1500 వరకు చవితి పందిళ్లకు అనుమతులు ఇచ్చాం. ఫైర్ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ కార్పొరేషన్ అనుమతులు ఉన్న వాటికే మేం పర్మిషన్ ఇచ్చాం.

? గణపతి నవరాత్రులకు చేస్తున్న బందోబస్తు ఏర్పాట్లు

! పండగ మొదలుకొని నిమజ్జనమయ్యే వరకు నగరంలో పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశాం. అన్ని పందిళ్ల వద్ద పోలీసు బీట్ ఉంటుంది. ప్రముఖ పందిళ్ల దగ్గర ఒక కానిస్టేబుల్ నిరంతరం ఉంటారు.

? డూండీ వినాయకుడి వద్ద ఎలాంటి ఏర్పాట్లు చేశారు

! ఆ ఉత్సవ కమిటీకి అన్ని వివరించి చెప్పాం. భక్తులకు ఇబ్బంది లేకుండా వలంటీర్లను ఏర్పాటు చేయమన్నాం. పోలీసుల బందోబస్తు ఉంటుంది. విగ్రహానికి పక్కన ఈసారి కొత్తగా సాంస్కృతిక వేదిక నిర్మిస్తున్నారు. దానికి సంబంధించి కొన్ని సూచనలు చేశాం.

? నిమజ్జనానికి ఎంతమందిని బందోబస్తుకు ఉపయోగిస్తున్నారు

! మొత్తం 1200 మంది సిబ్బందిని బందోబస్తుకు ఉపయోగిస్తాం. నగరంలో ఉన్న విగ్రహాలన్నీ కృష్ణవేణి ఘాట్‌లో నిమజ్జనం చేయాలి. ఇందుకోసం ఇక్కడ రెండు క్రేన్లను ఏర్పాటు చేస్తాం. మహాత్మాగాంధీ, ఏలూరు రోడ్లలో ఊరేగింపులకు ఎలాంటి అనుమతి లేదు.

కోడిని తినేందుకు వచ్చి...

స్థానికుల చేతిలో కొండ చిలువ హతం



పాతపాడు (విజయవాడ రూరల్): విజయవాడ రూరల్ మండలం పాతపాడు శివారు మంగళాపురంలో కోడిని తినేందుకు ఇళ్ల మధ్యలోకి వచ్చిన కొండ చిలువ స్థానికులకు చిక్కి హతమైన ఘటన గురువారం జరిగింది. మంగళాపురం వాటర్ ట్యాంక్ సమీపంలో ఇళ్ల మధ్యన ఉన్న ఒక ఖాళీ స్థలంలో కోడి కోసం ఏడు అడుగుల కొండ చిలువ వచ్చింది. కోడి మెడను మెలేస్తున్న సమయంలో అది అరిచింది. ఆ అరుపులకు స్థానికులు అప్రమత్తమై చూడగా కొండ చిలువ పొదల్లోకి వెళుతూ కనిపించింది. దీంతో స్థానికులు కర్రలతో దానిని కొట్టేందుకు ప్రయత్నించారు. అయితే కర్ర దెబ్బలు అంతగా తగలలేదు. కొండేటి సోమయ్య అనే వ్యక్తి పదునైన ఆయుధంతో కొండ చిలువను హతమార్చారు.





టంగ్ ట్విస్టర్స్

1. I broke a brickbat and a brickbat broke me.
2. A wooden worm wouldn't be worthy of worship but would he if he wondered and worried about what he would be worthy of if he wasn't wooden?
3. Give papa a cup of proper coffee in a copper coffee cup.
4. Forgiveness forms a firm foundation for future fortitude.

మనింట్లోనే మహా గణపతి

విఘ్నాలు తొలగించి.. విజయాలు అందిస్తాడు. గరిక సమర్పించినా, ఉండ్రాళ్లు నివేదించినా కోరిన కోరికలు తీరుస్తాడు. భక్తితో పూజించినా.. ఆర్తితో పిలిచినా ఆలకించే ఆదిదేవుడు 'వినాయకుడు'. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. మరి ఆ లంబోదరుడి విగ్రహం తయారీకి 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' వాడుతున్నాం. ప్రతిమలకు కృత్రిమ రంగుల్ని ఉపయోగిస్తున్నాం. విఘ్నాలు తొలగించే దేవుణ్ణి కొలిచేందుకు ప్రకృతికి ఎన్నో విఘ్నాలు కలిగిస్తున్నాం. అందుకే మట్టి వినాయకులనే పూజిద్దాం.

మొదట్లో వినాయక చవితి ఉత్సవాలకు పూర్తిగా మట్టి విగ్రహాలనే తయారు చేసేవారు. ఆ తర్వాత 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్' రాకతో అందరూ ఆ విగ్రహాలనే కొనుగోలు చేయడం మొదలుపెట్టారు. విగ్రహాల తయారీకి ఉపయోగిస్తున్న 'ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్', కృత్రిమ రంగులు పర్యావరణానికి హాని చేస్తున్నాయి. అంతేకాదు వాటిని నీటిలో నిమజ్జనం చేయడంతో నీరు కలుషితమవుతోంది. ఇప్పుడిప్పుడే సమాజం 'ఎకో ఫ్రెండ్లీ' విగ్రహాల వైపు అడుగులు వేస్తోంది. ఈ మార్పును స్వాగతించి, మట్టి వినాయకులనే పూజిద్దాం.





మట్టి విగ్రహాన్ని మనమే చేసుకుందాం! ప్రకృతిని కాపాడుకుందాం!

కావాల్సినవి :

- ఒక కిలో బంకమట్టి (క్లే పౌడర్)
- పౌడర్‌ను ముద్దగా చేసేందుకు సరిపడేటన్ని నీళ్లు

తయారీ :

- ముందుగా బంకమట్టిలో నీళ్లు కలిపి ముద్దగా చేసుకోవాలి.
- మొదట ఉదర(పొట్ట) భాగాన్ని తయారు చేసుకునేందుకు ఒక పెద్ద ముద్దను తయారుచేసుకోవాలి.
- చేతులు, కాళ్లు, చెవులతో పాటు, ఇతర వాటి కోసం మూడు మధ్యస్థం, నాలుగు చిన్నపాటి ముద్దలు చేసుకోవాలి. వాటితో పాటే పొడవాటి ముద్దలను ఓ ఐదు తయారు చేసుకోవాలి.
- ఉదరభాగంగా తయారుచేసుకున్న మట్టి ముద్ద చుట్టూ, పొడవాటి మట్టి ముద్దను పేర్చుకుని, కాళ్ల ఆకారం వచ్చేలా తీర్చిదిద్దుకోవాలి. మరో పొడవాటి ముద్దతో పీఠం(గద్దె)లా తీర్చిదిద్దుకోవాలి.
- రెండు పొడవాటి ముద్దలతో చేతులను చేసుకోవాలి. చేతిలో లడ్డూలా కనిపించేందుక ఓ చిన్న ముద్దను పెట్టుకోవాలి.
- మధ్యస్థ పరిమాణంలో ఉన్న మట్టి ముద్దను, ఉదర పైభాగంలో నిలపాలి.
- పొడవాటి ముద్దతో తొండం తయారుచేసుకోవాలి. ఉదర పైభాగంలో నిలిపిన మట్టిముద్దతో ఈ తొండాన్ని అనుసంధానం చేయాలి. ఆ పైభాగానికే రెండు చిన్న ముద్దలను రెండు చెవులుగా పెట్టుకోవాలి. వాటిని కాస్త ఫ్లాట్‌గా చేసుకుంటే విశాలమైన చెవుల్లా కనిపిస్తాయి.
- కిరీటం కోసం మధ్యస్థ పరిమాణంలోని రెండు ముద్దలను ఉపయోగించుకోవాలి. వాటిని ఫ్లాట్‌గా తీర్చిదిద్దుకుంటూ ఒకదానిపై ఒకటి పేర్చాలి. దానిపైన ఒక చిన్నపాటి ముద్దను నిలిపితే సరి.
- జంధ్యం కోసం తాడులా ఉండే పొడవాటి మట్టి ముద్దను పేర్చుకోవాలి. కళ్లు, దంతాలు, బొట్టు కోసం ఇలానే తయారు చేసుకోవాలి.
- సహజమైన రంగులతో మరింత ఆకట్టుకునేలా వినాయకుణ్ణి తీర్చిదిద్దుకోవచ్చు.

మీకు తెలుసా?

- బ్రిటీష్ పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్ని సంఘటిత పరిచేందుకు బాల గంగాధర్ తిలక్ 1893 లో వినాయక పండగను అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
- రెండు చేతులే ఉన్న వినాయక విగ్రహం ఎక్కువగా కనిపించదు. అలాంటి విగ్రహం ఉండకూడదని భక్తుల విశ్వాసం.
- కొన్ని ప్రాంతాల్లో స్త్రీ రూపంలో ఉన్న గణపతులు కూడా ఉన్నాయి. వాటిని 'వినాయకి', 'గణేశని' అనే పేర్లతో పిలుస్తారు.
- తమిళనాడులోని నాగర్‌కోయిల్ మండలంలో ఉన్న వినాయక విగ్రహం 6 నెలలు తెల్లగా, మరో ఆరు నెలలు నల్లగా ఉంటుంది. ఇదే రాష్ట్రంలో 'తిరుచిరాపల్లి' అనే గ్రామం ఉంది. ఈ గ్రామంలో ఉన్న వినాయక ఆలయం దేశంలోనే అతి ప్రాచీనమైందిగా చెబుతారు.
- ఒక్క జపాన్‌లోనే దాదాపు 250 పైగా వినాయక ఆలయాలున్నాయి.
- ఇండోనేషియా, గ్రీస్ దేశాల కరెన్సీపై వినాయకుడి బొమ్మను ముద్రిస్తారు.
- దాదాపు ఎనిమిది దేశాలు గణపతి పోస్టల్ స్టాంపులను విడుదల చేశాయి.



ఔనా!



ఒక్కో ఏనుగు దంతం దాదాపు 45 కిలోల బరువు ఉంటుంది.

తొండం బరువు ఏకంగా 180 కిలోల వరకు ఉంటుంది.

మీకు తెలుసా?



పంచముఖ గణపతి ఆలయాలు అరుదుగా ఉంటాయి. బెంగుళూరుకు సమీపంలో మైసూరు రోడ్డులో ఉన్న 'మహా మేరు పంచ ముఖి' ఆలయాన్ని అందులో ఒకటిగా చెప్పుకోవచ్చు. దాన్ని 1984లో నిర్మించారు. 30 అడుగుల గణేశుడి విగ్రహాన్నే గోపురంగా మలిచి ఈ ఆలయాన్ని నిర్మించడం విశేషం.

చుక్కలు కలపండి





మట్టితో చేసిన వినాయక ప్రతిమలను పంపిణీ చేస్తున్న వైస్ర్కీన్స్ సీఎండీ రత్నకుమార్

వైస్ర్కీన్స్ ఆధ్వర్యంలో మట్టి ప్రతిమల పంపిణీ

విజయవాడ: సామాజిక బాధ్యతలో ఎప్పుడూ ముందుండే వైస్ర్కీన్స్ సంస్థ మరోసారి తన విశిష్టతను చాటుకుంది. విజయవాడ పాలీక్లినిక్ రోడ్‌లోని కార్పొరేట్ కార్యాలయంలో గో గ్రీన్ గణేశా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. పర్యావరణాన్ని పరిరక్షించేలా, ఎలాంటి రంగులూ కలపని విధంగా మట్టితో చేసిన వినాయక ప్రతిమలను సంస్థ సీఎండీ రత్నకుమార్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా రత్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఏడాది వేలాది మట్టి గణపతి ప్రతిమలను వైస్ర్కీన్స్ ద్వారా అందచేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది, ఇతరులు పాల్గొన్నారు. వైస్ర్కీన్స్ అందించిన మట్టి ప్రతిమలను పలువురు స్థానికులు స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు.



మనంఎంతో సంతోషంతో జరుపుకునే వినాయక చవితి పండుగను పర్యావరణ హితంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో శ్రీ రామకృష్ణ హౌసింగ్ (ప్రై) లిమిటెడ్ సంస్థ వారు ప్రజలకు, మట్టితో చేసిన వినాయక ప్రతిమలు, రకరకాలైన పూలమొక్కలు పంపిణీ చేశారు.
-విజయవాడ



జాయింట్ పోలీస్ కమిషనర్ రమణకుమార్‌ను సత్కరిస్తున్న డాక్టర్ సమరం, చెన్నుపాటి విద్య

మృతుల నేత్రాలను అందజేస్తాం

జాయింట్ కమిషనర్ రమణ కుమార్

పటమట: రోడ్డు ప్రమాదాలకు గురై రోజుకు ఒకరిద్దరు ప్రాణాలను కోల్పోతున్నారని, వారి కుటుంబ సభ్యులు ముందుకు వస్తే వారి నేత్రాలను దానం చేయడానికి పోలీస్ శాఖ నుంచి సహకరిస్తామని జాయింట్ కమిషనర్ రమణ కుమార్ స్పష్టం చేశారు. గురువారం వాసవ్య మహిళా మండలి సమావేశ మందిరంలో నేత్రదాన పక్షోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రమణ కుమార్ ప్రసంగించారు. రోడ్డు ప్రమాదాలలో చనిపోయిన వారి నేత్రాలను దానం చేయడానికి వారి కుటుంబ సభ్యులను పోలీస్ శాఖ తరపున ప్రోత్సహిస్తామన్నారు. మరో అతిథి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ జి.వి. రామారావు మాట్లాడుతూ ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా కృషి చేసినప్పుడే అంధత్వ సమస్యలను పరిష్కరించగలమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సమరం, మాజీ ఎంపీ చెన్నుపాటి విద్య, రశ్మి తదితరులు పాల్గొన్నారు.

వికాస్‌లో ఫ్రెషర్స్ డే

నున్న (విజయవాడ రూరల్): రూరల్ మండలం నున్న లోని వికాస్ ఇంజనీరింగ్ విద్యాసంస్థలలో ఫ్రెషర్స్ డే వేడుకలు గురువారం జరిగాయి. ఇంజనీరింగ్ మొదటి సంవత్సరం విద్యార్థు లకు రెండో సంవత్సరం విద్యార్థులు ఘనంగా స్వాగతం పలికారు. ర్యాగింగ్ వద్దు, స్నేహమే ముద్దంటూ విద్యార్థులు ఆడి పాడారు. కార్యక్రమంలో వికాస్ విద్యాసంస్థల చైర్మన్ నరెడ్ల నర్సిరెడ్డి, సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి, ప్రిన్సిపాల్స్ డాక్టర్ రమణ, డాక్టర్ రామ్మోహనరావు పాల్గొన్నారు.

తపాలా శాఖ మరిన్ని సేవలు అందించాలి

నగర కమిషనర్ జె.నివాస్

వన్‌టౌన్: సామాన్య ప్రజలకు తపాలా శాఖ మరిన్ని సేవలు అందించాలని, పాతబస్తీలోని తపాలా శాఖ కార్యాలయంలో ఆధార్ సవరణ సేవా కేంద్రాన్ని ప్రారంభించటం అభినంద నీయమని నగర కమిషనర్ జె.నివాస్ అన్నారు. గురువారం పాతబస్తీలోని ప్రధాన తపాలా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆధార్ సవరణ సేవా కేంద్రాన్ని నగర కమిషనర్ జె.నివాస్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కమిషనర్ జె.నివాస్ మాట్లాడుతూ తపాలా శాఖ కాలాను గుణంగా సమాజంలో వస్తున్న మార్పులు, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వినూత్న సేవలు అందిస్తోందని కొనియాడారు. మరిన్ని సేవలు సామాన్య ప్రజలకు రాబోయే రోజుల్లో ఇంకా అందించాలని కోరారు. విజయ వాడ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ కె.సతీష్ నేతా మాట్లాడుతూ ఆధార్ సవరణ కేంద్రం ద్వారా ఆధార్‌లో తప్పుల సవరణ, ఇతర మార్పుల, చేర్పుల కోసం తపాలా కార్యాలయాల ద్వారా ప్రజలు కాలయాపన లేని సేవలు త్వరితగతిన పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ హెడ్ పోస్టాఫీసు సీనియర్ పోస్టుమాస్టర్ కె.కనకరత్నారావు, విజయవాడ డివిజన్ డిప్యూటీ సూపరింటెండెంట్ డి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నగర కమిషనర్ జె.నివాస్

ఐసీడబ్ల్యుఏ ఫైనల్లో

సూపర్‌విజ్‌కు ఆలిండియా 2వ ర్యాంకు

(విజయవాడ,ఆంధ్రజ్యోతి): జూన్ 2017లో జరిగిన ఐసీడబ్ల్యుఏ ఫైనల్, ఇంటర్ పరీక్షలకు సంబం దించిన ర్యాంకులను ఐసీడబ్ల్యుఏ (సీఎంఏ) చాప్టర్ వారు అధికారికంగా గురువారం ప్రకటించారు. ఈ ఫలితాల్లో సూపర్‌విజ్ విద్యార్థులు ఐసీడబ్ల్యుఏ ఫైనల్లో ఆలిండియా 2వ ర్యాంకుతో పాటు ఐసీడబ్ల్యుఏ ఇంటర్‌లో 7, 20, 24, 28, 37, 40 ర్యాంకుల సహా ఏడు ర్యాంకులను సాధించారు. ఈ సందర్భంగా సూపర్‌విజ్ ప్రిన్సిపాల్ సబ్బినేని వెంకటేశ్వర్రావు మాట్లాడుతూ తమ విద్యార్థులు నేడు ర్యాంకులు సాధించడం ఆనందదాయకంగా ఉందన్నారు. ఈ ర్యాంకులు సాధించడానికి గుప్తా టెక్నిక్స్‌తోపాటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అధ్యాపకుల సహకారం ఎంతో ఉందన్నారు.




కె.ఎస్.ఎస్.లక్ష్మి 2వ ర్యాంక్

ఈ సందర్భంగా ఐసీడబ్ల్యుఏ ఫైనల్లో ఆలిండియా 2వ ర్యాంకు సాధించిన కృష్ణా జిల్లా కైకలూరుకు చెందిన కొణిజేటి సాయి శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ తన తండ్రి బిజినెస్ చేస్తుంటారని, అందుకు తగ్గట్లుగా బిజినెస్‌కు గానీ, ఉద్యోగానికి గానీ ఉపయోగపడే కోర్సులు చేయాలన్న కృత నిశ్చయంతో తాను ఈ కోర్సును ఎంచుకున్నానని తెలిపారు. అలాగే ఐసీడబ్ల్యుఏ ఇంటర్‌లో ఆలిండియా 7వ ర్యాంకు సాధించిన తూర్పు గోదావరికి చెందిన ఉపమాక చల్లారామ్ మాట్లాడుతూ తన తండ్రి ఫైనాన్స్ వ్యాపారం నిర్వహిస్తుంటార న్నారు. అందుకు సంబంధించి కామర్స్ ప్రొఫెష నల్ కోర్సు ఎంచుకున్నట్లుగా తెలిపారు. అనంతరం ఐసీడబ్ల్యుఏ ఇంటర్‌లో ఆలిండియా 20వ ర్యాంకు సాధించిన సిద్ధిపేటకు చెందిన గంగి స్వప్న మాట్లాడుతూ తన తల్లిదండ్రులు గ్రామంలో వ్యవసాయం చేస్తూ తనను కష్టపడి చదివిస్తున్నారని, ఆ కష్టానికి తగ్గ ప్రతిఫలం ఇవ్వాలన్న నిశ్చయంతో చదివానని అన్నారు.

మోడరన్ అకాడమీకి జాతీయ ర్యాంకులు

విజయవాడ: జూన్ 2017 సీఎంఏ (ఐసీడబ్ల్యుఏ) ఇంటర్ ఫైనల్ పరీక్షా ఫలితాల్లో మోడరన్ అకాడమీ విద్యార్థులు ర్యాంకులు సాధించారని చైర్మన్ సుంకర పాపారావు తెలిపారు. ప్రత్తిపాటి ప్రతిమ (02151006358) సీఎంఏ ఫైనల్‌లో ఆల్ ఇండియా 5వ ర్యాంకు ర్యాంకు సాధించారని, బీకామ్ డిగ్రీ కంటే ముందుగానే సీఎంఏ(ఐసీడబ్ల్యుఏ) ఫైనల్ పూర్తి చేసి ఆల్ ఇండియాలోనే రికార్డు సాధించారన్నారు. ప్రస్తుతం డిగ్రీ మోడరన్ అకాడమీలో చదువుతున్నారని తెలిపారు. ఇ.నాగార్జున, ఎస్.సతీష్ చంద్ర, బి.స్నేహ, బి.సునీల్ కుమార్‌లు బీకామ్ డిగ్రీతో పాటు సీఎంఏ ఫైనల్ కోర్సును పూర్తి చేశారని ఆయన తెలిపారు. సీఎంఏ (ఐసీడబ్ల్యుఏ) ఫౌండేషన్ కోర్సులో కూడా మోడరన్ అకాడమీ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించి ఆలిండియాలో రికార్డు సాధిం చారన్నారు. ర్యాంకులు సాధించిన విద్యార్థులు తమకు ఉత్తమ శిక్షణ ఇచ్చిన అధ్యాపకులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



పి.ప్రతిమ 5వ ర్యాంక్

అమ్మ దర్శనం



కనకదుర్గమ్మను గురువారం పశుసంవర్ధక శాఖ ముఖ్య కార్యదర్శి జెఎస్‌వి ప్రసాద్, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శ్యాంప్రసాద్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో ఏ సూర్యకుమారి, సిబ్బంది, అర్చకులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి చిత్ర పటం, శేషవస్త్రం, లడ్డూప్రసాదం బహుకరించారు. -వన్‌టౌన్

సమానత్వంతోనే సాధికారం

● ఆత్మవిశ్వాసంతోనే సాధ్యం

● రేపు అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్)

మహిళలు సుకుమారులని, పురుషుల మాటునే వారికి రక్షణ అని, వారికి ఏ హక్కులూ అవసరం లేదనే వారి వాదనలు పటా పంచలైన రోజది. అన్నింటా తాము సమానులమేనని చాటి చెబుతూ, ఏడు దశాబ్దాల పాటు అలుపెరుగని పోరాటం సాగించి, అమెరికన్ మహిళలు విజయం సాధించిన రోజు. ఇంకెంత కాలం స్వేచ్ఛకోసం నిరీక్షించాలని వేలాది మంది మహి ళలు ఆ దేశాధ్యక్షుణ్ణి నిలదీసి ఓటు హక్కు కోసం చట్టం చేయిం చడంలో సఫలమయిన రోజు. తొలిసారిగా అమెరికాలో మహి ళలు ఓటు హక్కు కోసం పోరాడి విజయం సాధించిన రోజు. 1920 ఆగస్టు 26.. అమెరికా తన దేశ మహిళల పోరాటాలకు దిగి వచ్చి, వారికి ఓటు హక్కు కల్పిస్తూ రాజ్యాంగ సవరణ చేసింది.

మన దేశంలోనూ చట్టసభల్లో సగభాగం కావాలని నారీలోకం నినదిస్తోంది. స్థానిక సంస్థల్లో 50 శాతం రిజర్వేషన్లు సాధించిన అతివలు మహిళాబిల్లు భారత పార్లమెంట్ ఆమోదం పొందితే చట్టసభల్లోనూ సరైన ప్రాతినిధ్యం సాధించడానికి మార్గం సుగమవుతుందనేది వీరి ఆకాంక్ష. శనివారం అంతర్జాతీయ మహిళా సమానత్వ దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు అతివల మనోగతం ఇది..

ఆశలకు, ఆశయాలకు అడ్డుకట్ట వేయకూడదు



గద్దె అనురాధ, జడ్పీ చైర్‌పర్సన్

మహిళలు ఎవరి కోసమో తమ ఆశలు, ఆశయాలకు అడ్డుకట్ట వేయకూడదు. లక్ష్యాన్ని సాధించే వరకూ శ్రమించాలి. మహిళా సమానత్వమంటే సామాజిక, రాజకీయ, ఆర్థిక న్యాయపరంగా మహిళకు సమాన అవకాశాలు కల్పించడం. ప్రపంచంలో ఆర్థిక మాంద్యానికి కారణం స్త్రీల పట్ల నేటికీ కొనసాగుతున్న వివక్షే.

స్వశక్తిపై ఎదగాలి

టి.విజయలక్ష్మి, ప్రిన్సిపాల్, సిద్ధార్థ మహిళా కళాశాల



విద్యతో ఆలోచనాశక్తి పెంచుకోవాలి. ఉపాధిమార్గాన్ని ఎంచుకుని ఆర్థికంగా పరిపుష్టం కావాలి. అప్పుడే మహిళాసాధికారత సాధ్యం. మహిళలు తమ హక్కులపై అవగాహన పెంచుకోవాలి. జాతీయ మహిళా కమిషన్‌కు రాజ్యాంగ ప్రతిపత్తి కల్పించాలి.

ప్రాతినిధ్యం పెరగాలి



ఎం.కృష్ణశ్రీ, వైద్యురాలు

చట్టాలు చేసే స్థాయిలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలి. నేటి జీవనశైలి తెస్తున్న మానసిక ఒత్తిడితో స్త్రీలు తమ ఆరోగ్యాన్ని అలక్ష్యం చేస్తున్నారు. ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అన్ని విధాలా బలంగా ఉంటేనే సమానత్వాన్ని సాధించగలం.

సమాజ తోడ్పాటు అవసరం

పి.అరుణ, బికాం



మహిళలకు రాజకీయాధికారం వస్తే సమాజం ఆర్థికంగా విద్యాపరంగా ఎదుగుతుంది. ఆర్థికంగా సమానవాటా దక్కించుకునేందుకు ప్రయత్నించాలి. మహిళల రక్షణకు ఉద్దేశించిన చట్టాలను కఠినంగా అమలు చేయాలి.

అసమానతలు అలాగే ఉన్నాయి

ఆలపాటి మానస, ఎంబీఏ, మిక్ ఇంజనీరింగ్ కళాశాల



అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నా సమాజంలో అసమానతలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలంటే మహిళాబిల్లు ఆమోదించాలి.

సామర్థ్యంతోనే సాధికారత : తుమ్మల పద్మ



మహిళాచట్టాలు ఎన్ని ఉన్నా అమలులో అలసత్వంతో ఎందుకూ పనికి రావడం లేదు. మహిళలపై పెచ్చుమీరుతున్న అరాచకాలు, హింస, వరకట్న మరణాలు, ఇతర నేరాలు రూపుమాపడానికి కఠిన చట్టాలు చేయాలి.

What is "Reverse Repo" ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. **Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. **'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between ________**
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. **What is "Repo"?**
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. **What is "Reverse Repo" ?**
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. **Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. **As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. **When Economic Survey Vol.2 was released?**
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. **Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. **What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. **Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
a) Soft Power: Incredible India 2.0;

BANK PO/ CLERKS EXAM SPECIAL

b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. **Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. **Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to terms and conditions of the sale from the stage of inviting of Express of Interests (Eols) till inviting of financial bid. AM consists of which of the following?**
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. **The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. **86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large barrowers?**
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. **The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?**
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. **How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. **When Asset Quality Review (AQR) exercise as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. **CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. **In the abbreviation WALR, the letter W stands for what?**
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. **All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

22. **Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Derivatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. **Who are eligible to issue CPs (Commercial Papers)?**
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. **The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. **Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .**
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. **The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) d	4) b	7) b	12) a	17) a	22) d
2) b	5) c	8) c	13) d	18) b	23) d
3) c	6) d	9) a	14) b	19) b	24) b
		10) a	15) c	20) b	25) c
		11) e	16) d	21) b	26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌హెచ్‌ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్‌ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్‌ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్ఎఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఏ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్, ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్/ పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్‌టిసి/ ఎన్‌సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్స్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లీష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

దేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ?

భారతదేశ పరిశ్రమలు

1. కింది వాటిలో భారీ పరిశ్రమ కానిది?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఉక్కు పరిశ్రమ
సి) జౌళి పరిశ్రమ డి) గ్రామీణ ఖాదీ పరిశ్రమ

2. భారతదేశం ఏ సంవత్సరంలో ప్రపంచంలో ఏడో అతిపెద్ద వాహనాల తయారీ దేశంగా ప్రకటితమైంది?
ఎ) 2007 బి) 2008 సి) 2009 డి) 2010

3. దేశంలో తొలి ఆధునిక పేపర్ మిల్లును ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1827 బి) 1832 సి) 1846 డి) 1854

4. కింది రాష్ట్రాల్లో చెరకు ఉత్పత్తిలో ఎక్కువ పేరుగాంచని రాష్ట్రం?
ఎ) ఉత్తరప్రదేశ్ బి) ఆంధ్రప్రదేశ్
సి) మధ్యప్రదేశ్ డి) మహారాష్ట్ర

5. ప్రపంచంలో 'స్పాంజ్ ఐరన్'ని అత్యధికంగా తయారు చేసే దేశం?
ఎ) అల్జీరియా బి) భారత్
సి) ఇరాన్ డి) సౌదీఅరేబియా

6. హెచ్ఎంటి సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 బి) 1957 సి) 1966 డి) 1958

7. భారత్‌లో అతి పెద్ద నౌకల తయారీ కేంద్రం?
ఎ) కొచ్చిన్ షిప్‌యార్డ్ బి) హిందుస్థాన్ షిప్‌యార్డ్
సి) గోవా షిప్‌యార్డ్ డి) గార్డెన్ రీచ్ షిప్‌యార్డ్

8. సూక్ష్మ, చిన్న తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి ప్రత్యేక ప్యాకేజీని ఎప్పుడు ప్రకటించారు?
ఎ) 2005 ఆగస్టు బి) 2007 ఫిబ్రవరి
సి) 2009 మార్చి డి) 2010 నవంబరు

9. బాంబేలో వస్త్ర పరిశ్రమను ఎప్పుడు నెలకొల్పారు?
ఎ) 1854 బి) 1855 సి) 1948 డి) 1956

10. భారత్‌లో మొదటి పారిశ్రామిక విధానాన్ని ఎప్పుడు ప్రవేశపెట్టారు?
ఎ) 1855 బి) 1948 సి) 1956 డి) 1961

11. 2010-11 లెక్కల ప్రకారం భారత్‌లో ఏ రాష్ట్రం కాటన్ మిల్ వస్త్ర తయారీలో అగ్రస్థానంలో ఉంది?
ఎ) గుజరాత్ బి) మహారాష్ట్ర
సి) పంజాబ్ డి) తమిళనాడు

12. కింది వాటిలో 'మాంచెస్టర్ ఆఫ్ ఉత్తరప్రదేశ్' అని దేన్ని పిలుస్తారు?
ఎ) ఆగ్రా బి) అలహాబాద్
సి) కాన్పూర్ డి) లక్నో

13. 'మాంచెస్టర్ ఆఫ్ సౌత్ ఇండియా'గా పేరుగాంచింది?
ఎ) మధురై బి) కోయంబత్తూర్
సి) ఈ-రోడ్ డి) సేలం

14. ఏ రాష్ట్రంలో అత్యధికంగా యంత్ర మగ్గాలు ఉన్నాయి?
ఎ) గుజరాత్ బి) మధ్యప్రదేశ్
సి) మహారాష్ట్ర డి) తమిళనాడు

15. కింది వాటిలో ఏ పట్టు వెరైటీ భారత్‌లో అధికంగా ఉత్పత్తి అవుతుంది?
ఎ) ఏరీ బి) మల్బరీ సి) ముడిపట్టు డి) టస్సర్

16. భారత్‌లో మొదటి ఆధునిక ఇనుము - ఉక్కు కర్మాగారాన్ని ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1830 బి) 1907 సి) 1919 డి) 1923

17. టాటా ఉక్కు పరిశ్రమను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1919 బి) 1907 సి) 1923 డి) 1973

18. భారతదేశంలోని ఏ పరిశ్రమలో ఎక్కువ మంది మహిళలు ఉపాధి పొందుతున్నారు?
ఎ) జనుము బి) వస్త్ర సి) బొగ్గు డి) తేయాకు

19. కింది వాటిలో ఏ సంస్థకు ఒక పరిశ్రమను ఖాయిలాపడిన పరిశ్రమగా ప్రకటించే అధికారం ఉంది?
ఎ) IRBI బి) MRTPC సి) BIFR డి) పైవన్నీ

20. బొకారొ ఉక్కు పరిశ్రమను ఏ దేశ సహకారంతో నెలకొల్పారు?
ఎ) చైనా బి) అమెరికా సి) జర్మనీ డి) రష్యా

21. వస్త్ర పరిశ్రమ తరవాత భారత్‌లో అతి ముఖ్యమైన పరిశ్రమ?
ఎ) జనుము బి) ఇనుము - ఉక్కు
సి) బొగ్గు డి) తేయాకు

22. భారత్‌లోని ఏ పరిశ్రమ ఎక్కువ ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది?
ఎ) వస్త్ర బి) వాహన
సి) ఉక్కు - ఇనుము డి) తేయాకు



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

23. భారతదేశ విభజనతో ఎక్కువగా నష్టపోయిన పరిశ్రమ ఏది?
ఎ) జనుము, సిమెంట్ బి) పత్తి, చెరుకు
సి) పేపర్, ఉక్కు డి) జనుము, వస్త్ర

24. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు అధికంగా ఉన్న రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) పంజాబ్ డి) అసోం

25. భారత్‌లో అతి ముఖ్యమైన చిన్నతరహా పరిశ్రమ?
ఎ) జనుము బి) వస్త్ర సి) చేనేత డి) ఏదీకాదు

26. భారత్‌లోని వస్త్రాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకొనే దేశం?
ఎ) ఇటలీ బి) రష్యా సి) జర్మనీ డి) అమెరికా

27. కింది వాటిలో ఏ వస్తువు ఎగుమతి వల్ల భారత్‌కు అత్యధిక విదేశీ మారకద్రవ్యం లభిస్తుంది?
ఎ) తేయాకు బి) జనుము సి) పత్తి డి) వస్త్ర

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ

28. కింది వాటిలో మాషెల్కర్ కమిటీ దేనికి సంబంధించి సూచనలు చేసింది?
ఎ) నల్లధనం బి) ఆర్థిక విధానం
సి) వాహన ఇంధన ధరల విధానం
డి) రాజ్యాంగంలో మార్పులు

29. తృతీయ రంగం నిర్వచనంలో కింది వాటిలో దేన్ని కలపలేదు?
ఎ) వాణిజ్యం బి) విద్యుత్తు
సి) రవాణా డి) వాణిజ్య సేవలు

30. కోర్ పరిశ్రమలన్నింటిలోకి అత్యుత్తమ పనితీరు కనబరిచిన పరిశ్రమ?
ఎ) వాహన రంగం బి) పెట్రోలియం
సి) గనుల రంగం డి) సిమెంట్

31. కింది ప్రదేశాల్లో ఏది వజ్రాల కటింగ్, పాలిషింగ్‌కి ప్రఖ్యాతిగాంచింది?
ఎ) బెంగళూరు బి) సేలం సి) సూరత్ డి) కుల్లి

32. భారత్‌లో టెలిఫోన్ కేబుల్స్ తయారీకి పేరుగాంచిన ప్రదేశం?
ఎ) పింప్రి బి) భోపాల్
సి) కపుర్తలా డి) రూప్‌నారాయణ్‌పూర్

33. కింది ప్రదేశాల్లో ఎక్కడ రైల్‌కోచ్ ఫ్యాక్టరీ ఉంది?
ఎ) భోపాల్ బి) వారణాసి
సి) కపుర్తలా డి) చిత్తరంజన్



34. పశ్చిమ బెంగాల్‌లోని టిటాఘడ్ దేనికి ప్రసిద్ధి?
ఎ) వస్త్ర పరిశ్రమ బి) ఎరువుల పరిశ్రమ
సి) పేపర్ పరిశ్రమ
డి) రైల్ ఇంజన్ల తయారీ పరిశ్రమ

35. భారత్‌లోని మొదటి ఎరువుల కర్మాగారాన్ని ఎక్కడ స్థాపించారు?
ఎ) నీంగల్ బి) ట్రాంబె సి) సింద్రి డి) అల్వాయ్

36. బిహార్‌లోని 'గోమియా' ప్రాంతం దేనికి ప్రసిద్ధి?
ఎ) బొగ్గు బి) టపాసుల తయారీ
సి) లిగ్నైట్ డి) పేలుడు పదార్థాల తయారీ

37. భారత్‌లో మొదటి జనపనార మిల్లును ఎక్కడ స్థాపించారు?
ఎ) కలకత్తా బి) హౌరా సి) బన్సబేరియా డి) రిష్రా

38. తాటినార పరిశ్రమ ఏ రాష్ట్రంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) అసోం బి) ఆంధ్రప్రదేశ్ సి) కేరళ డి) కర్ణాటక

39. భారత్‌లో పురాతనమైన నేవల్ డాక్‌యార్డ్ ఏది?
ఎ) బాంబే బి) మద్రాస్ సి) వైజాగ్ డి) కొచ్చిన్

40. కింది ప్రదేశాల్లో హెచ్ఎంటి వాచీల తయారీ కేంద్రం ఉంది?
ఎ) బెంగళూరు బి) పింజోరి
సి) హైదరాబాద్ డి) ఏదీకాదు

సమాధానాలు

1) డి	7) ఎ	13) బి	20) డి	27) ఎ	34) సి
2) సి	8) బి	14) సి	21) బి	28) సి	35) సి
3) బి	9) ఎ	15) బి	22) ఎ	29) బి	36) డి
4) సి	10) బి	16) ఎ	23) డి	30) సి	37) డి
5) బి	11) ఎ	17) బి	24) సి	31) సి	38) సి
6) ఎ	12) సి	18) డి	25) సి	32) డి	39) ఎ
		19) సి	26) ఎ	33) సి	40) బి

ఉద్యోగాలు

మజగావ్ డాక్

ముంబైలోని మజగావ్ డాక్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: **26**
సీనియర్ ఇంజనీర్ **ఖాళీలు:** 13
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్(ఎలక్ట్రికల్) ఉత్తీర్ణులై ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎగ్జిక్యూటివ్ ట్రైనీస్ **ఖాళీలు:** 13
అర్హత: సీఏ/ సీఎంఏ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: రాత పరీక్ష, గేట్ 2015/ 2016 స్కోరు, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.300
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
చిరునామా: CM(HR - CR) Executives, Recruitment Section, 2nd Floor, Mazdock House, Mazagon Dock, Shipbuilders Limited, Dockyard Road, Mumbai - 400010
వెబ్‌సైట్: www.mazdock.com/

ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్

ఎయిర్ ఇండియా ఇంజనీరింగ్ సర్వీసెస్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన **ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్ ఇంజనీర్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: **40**
కాంట్రాక్ట్ వ్యవధి: అయిదేళ్లు
అర్హత: ఇంటర్(ఎంపిసి) ఉత్తీర్ణతతోపాటు జెట్ ఇంజనీర్ ఎయిర్ క్రాఫ్ట్‌కు సంబంధించి సిఎటి బి1/ బి 2 లైసెన్స్ ఉండాలి.
వయసు: ఆగస్టు 1 నాటికి 60 ఏళ్లు మించరాదు
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1000
ఇంటర్వ్యూ: ఆగస్టు 30న
వేదిక: Air India Engineering Services Limited Maintenance Training Organization, Near Mascot Hotel Thiruvananthapuram - 695033
వెబ్‌సైట్: www.airindiaexpress.in/data/Advt.AME.docx

ఐఎఆర్ఐ

న్యూఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎఆర్ఐ)- కింది పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: **25**
రీసెర్చ్ అసోసియేట్ **ఖాళీలు:** 5
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 2, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 2, సిమ్యులేషన్ మోడలింగ్ 1
అర్హత: (పిహెచ్‌డి/ ఎమ్మెస్సీ)(జెనెటిక్స్/ బయోటెక్నాలజీ/ బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. నెట్/ గేట్ అర్హతతోపాటు రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
సీనియర్ రీసెర్చ్ ఫెలో **ఖాళీలు:** 20
విభాగాలు: క్రాప్ ఇంప్రూవ్‌మెంట్ 5, నేచురల్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ 9, సిమ్యులేషన్ మోడలింగ్ 2, ప్లాంట్ ప్రొటెక్షన్ 2, సోషల్ సైన్సెస్ 2
అర్హత: (పిహెచ్‌డి/ఎమ్మెస్సీ)(ఆగ్రోనమీ/ సాయిల్ సైన్స్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ వాటర్ సైన్స్/ లైఫ్ సైన్సెస్) + నెట్ / గేట్ అర్హత లేదా (పిహెచ్‌డి/ ఎంటెక్/ ఎంసిఏ/ ఎమ్మెస్సీ)(అగ్రికల్చర్/ ఆగ్రానమీ/ సాయిల్ సైన్స్/ ఫిజియోలజీ/ హైడ్రాలజీ/ రిమోట్ సెన్సింగ్ జిఐఎస్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్/ జెనెటిక్స్/ బయో టెక్నాలజీ / బయో కెమిస్ట్రీ/ ప్లాంట్ ఫిజియోలజీ/ లైఫ్ సైన్సెస్) పూర్తిచేసి ఉండాలి. రెండేళ్ల రీసెర్చ్ అనుభవం ఉండాలి
వయసు: రీసెర్చ్ అసోసియేట్స్‌కు 40 ఏళ్లు, సీనియర్ రీసెర్చ్ ఫెలోస్‌కు 35 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: సెప్టెంబరు 7న
వేదిక: Board Room of the Center for environment Science and Climate Resilient Agriculture, NRL Building, IARI, New Delhi - 110012
వెబ్‌సైట్: www.iari.res.in/

నాల్కో

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్(నాల్కో)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: **16**
జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్- ఇ 1 గ్రేడ్ పోస్టులు **ఖాళీలు:** 5
అర్హత: ఎంబిబిఎస్ ఉత్తీర్ణతతోపాటు రెండేళ్ల అనుభవం ఉండాలి. పీజీ సర్టిఫికెట్ (ఇండస్ట్రియల్ హెల్త్)పూర్తి చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. **వయసు:** ఆగస్టు 18 నాటికి 32 ఏళ్లు మించరాదు
సీనియర్ మెడికల్ ఆఫీసర్ - ఇ 2 గ్రేడ్ పోస్టులు
ఖాళీలు: 11
విభాగాలవారీ ఖాళీలు: మెడిసిన్ 2, ఆర్థోపీడిక్స్ 1, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 1, పీడియాట్రిక్స్ 2, ఆప్తల్మాలజీ 1, అనెస్థీషియా 1, రేడియాలజీ 1, పాథాలజీ 1, డెర్మటాలజీ 1
అర్హత: ఎండి/ ఎంఎస్/ పోస్ట్ ఎంబిబిఎస్ డిప్లొమా (మెడిసిన్/ ఆర్థోపీడిక్స్/ అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ/ పీడియాట్రిక్స్/ ఆప్తల్మాలజీ/అనెస్థీషియా/ రేడియాలజీ/ పాథాలజీ/ డెర్మటాలజీ) పూర్తిచేసి ఉండాలి
ఎంపిక: రిటెన్ టెస్ట్/ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
వెబ్‌సైట్: www.nalcoindia.com

రొయ్యూరు ఇసుక క్వారీలో అడ్డగోలు వసూళ్లు

- ప్రవేశించే ముందు రూ 400 వసూలు
- లోపల కార్మికులు మరో రూ 200 వసూలు
- టీడీపీ నేత అనుచరుల అక్రమ వసూళ్లు





క్వారీలోకి వెళ్లే ట్రాక్టర్లకు స్లిప్పులు రాసి డబ్బులు వసూలు చేస్తున్న సిబ్బంది

> ఇసుక విషయంలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి చేస్తున్న హెచ్చరికలు బేఖాతర్ చేసున్నారు. తోట్లవల్లూరు మండలం రొయ్యూరు క్వారీలో కార్మికులు, అధికార పార్టీ నాయకులు ట్రాక్టర్ ఇసుక లోడింగ్ చార్జీ రూ 300 వసూలు చేయాల్సింది పోయి రూ .600 వసూలు చేస్తున్నారు.
>
> రహదారి అభివృద్ధి పేరుతో మండల స్థాయికి చెందిన ఒక టీడీపీ నేత, ఆయన అనుచరులు అక్రమ వసూళ్లుకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

తోట్లవల్లూరు : రొయ్యూరు ఇసుక క్వారీలో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.. ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన ఈ నెల 22న రొయ్యూరు క్వారీ ప్రారంభించి సీఎం ఆదేశాల మేరకు ఒక ట్రాక్టర్ లోడింగ్ చార్జీ రూ 300 , రహదారి నిర్వహణకు ఒక్కో ట్రాక్టర్ నుంచి రూ 100 వసూలు చేయాలని ఆదేశించారు. ఇవేమీ పాటించకుండా. రహదారి పేరుతో తెలుగుదేశం నాయకుడు తన అనుచరులను క్వారీవద్ద ఏర్పాటు చేసి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. క్వారీలోకి వెళ్ళే ట్రాక్టరు డ్రైవర్ ముందుగా స్లిప్ తీసుకుని రూ 400 చెల్లిస్తున్నాడు. వీటిలో రూ 300 కార్మికులకు, రూ 100 రహదారికి అని చెపుతున్నారు. స్లిప్ తీసుకుని క్వారీలోకి వెళ్ళిన తరువాత అక్కడ కార్మికులు మరో రూ 200 వసూలు చేసి ట్రక్కుపైవరకు ఎత్తుగా ఇసుకను పోస్తున్నారు. రూ. 200 ఇవ్వకుంటే ట్రక్కుకు సమాంతరంగా పోస్తున్నారు. సమాంతరంగా పోస్తే గోతుల రహదారిలో కరకట్ట ఎక్కేలోపు సగం గుంట ఏర్పడుతుందని, వినియోగదారుడు తక్కువ రేటుకి కొంటారని ట్రాక్టర్ డ్రైవర్లు చెపుతున్నారు. అందుచేత రూ 200 అదనంగా ఇచ్చి ట్రక్కుకి నిండుగా ఇసుక పోయించుకుంటున్నామని డ్రైవర్లు చెప్పారు. ఈ లెక్కన ఒక ట్రాక్టర్లో ఇసుక లోడింగ్కి రూ 600 చెల్లించినట్టవుతోందని చెప్పారు. ఇలా ఎక్కువగా వసూలు చేయటం వల్ల ఆ భారం వినియోగదారుడి పైనే పడుతుంది.

రహదారి పేరుతో రోజుకి రూ. 40వేలు జేబుల్లోకి

రొయ్యూరు క్వారీకి బుధవారం 300 ట్రాక్టర్లు రాగా గురువారం సుమారు 4 0 0 ట్రాక్టర్లు వచ్చినట్టు క్వారీ వద్ద కొందరు చెప్పారు. ఒక ట్రాక్టర్ నుంచి రహదారి మెయింటినెన్స్కి రూ 100 వసూలు చేస్తున్నారు. ఈ లెక్కన రోజుకి రూ 30వేల నుంచి, రూ 40వేల వరకు వసూలవుతున్నాయి. గతంలో ఒక్కో రోజు 500 ట్రాక్టర్లకు పైగానే వచ్చిన సందర్భాలున్నాయి. 500 ట్రాక్టర్లు వస్తే రూ 50 వేలు వసూలవుతాయి. అంటే నెలకు రూ 40 లక్షలు, 50 లక్షలు రహదారి పేరుతో నాయకులు వసూలు చేస్తున్నట్టవుతోంది. రహదారుల మరమ్మతులకు నెలకు ఐదారు లక్షలు కూడా ఖర్చు అవవని తెలుస్తోంది. ఇక్కడే అవినీతి నడుస్తోంది. రహదారి మెయింటినెన్స్ కింద రోజుకి రూ 40 వేలు వసూలు చేస్తున్నా రహదార్లు మాత్రం అధ్వాన్నంగానే వున్నాయి. రహదారిని గోతులు లేకుండా అభివృద్ధి చేస్తే చాలని ట్రాక్టర్ల డ్రైవర్లు కోరుతున్నారు.

అందరికీ వాటాలు

గతంలో మూడు నెలలు క్వారీ నడిచింది. అపుడు నెలకు రూ.60, 70 లక్షల దాకా రహదారి అభివృద్ధి పేరుతో వసూలయినట్టు బహిరంగంగా చెపుతున్నారు. ఈ డబ్బుల్లో అందరికీ వాటాలు వెళ్ళాయని ఆరోపణలు వస్తున్నాయి. ఈ వాటాలు అందుకున్న వారిలో అధికారులు, రాజకీయ నాయకులు, కొందరు పెద్ద వ్యక్తులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు కూడా ఆ విధంగానే ఒడంబడిక జరిగినట్టు తెలుస్తోంది.

నియోజకవర్గ నేతకు సింహభాగం చేరుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. గతంలో పామర్రు మండలానికి చెందిన ఒక టీడీపీ నాయకుడు రొయ్యూరు క్వారీని నడిపి రహదారి పేరుతో లక్షలు వసూలు చేయగా ఇపుడు తోట్లవల్లూరు మండలానికి చెందిన టీడీపీ నాయకుడు వచ్చాడు. ఆ టీడీపీ నేత విశాఖపట్నం నుంచి ఒక వ్యక్తిని తీసుకు వచ్చి రొయ్యూరు క్వారీ వద్దపెట్టి డబ్బులు వసూలు చేయిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి.



గోతుల వల్ల టైరు పంక్చర్ అయి మధ్యలోనే నిలిచిన ఇసుక ట్రాక్టర్

న్యూట్రిషనిస్ట్ ఎంటర్ ప్రెన్యూరియల్ ప్రోగ్రాంకు సుష్మా ఎంపిక



విశ్వాస్ వెల్నెస్ ఎల్ఎల్పీ సర్టిఫికెట్ అందుకుంటున్న సుష్మా గుమ్మా

విజయవాడ కల్చరల్ : ముంబైలోని విశ్వాస్ వెల్నెస్ ఎల్ఎల్పీ సంస్థ నిర్వహించిన ఆరు నెలల న్యూట్రిషనిస్ట్ - ఎంటర్ప్రెన్యూరియల్ ప్రోగ్రాంకు రాష్ట్రం నుంచి సుష్మాగుమ్మా ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా 15 మందిని ఎంపిక చేసినట్లు ఆ సంస్థ అధిపతి విశాల్ మార్వా గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్గా ఆమె హాస్పటల్లో పని చేయటమే కాకుండా సొంతంగా ప్రాక్టీస్ పెట్టుకునే అర్హత సంపాదించారని ఆయన తెలిపారు. ఈ సంస్థలో తర్ఫీదు ముగిసిన సందర్భంగా ఇచ్చిన సర్టిఫికెట్ను మండలి బుద్ధప్రసాద్ గురువారం కల్చరల్ సెంటర్లో ఆమెకు అందించి అభినందించారు. కల్చరల్ సెంటర్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి, గోళ్ల నారాయణరావు, సందీప్ మండవలు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్యశిబిరం 27న

ఉంగుటూరు: ఆత్కూరు గ్రామం స్వర్ణ భారత్ ట్రస్ట్ ఆవరణలో ఈ నెల 27న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు మేనేజింగ్ ట్రస్టీ దీపా వెంకట్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రఖ్యాత స్టార్, మణిపాల్ హాస్పిటల్స్ సౌజన్యంతో ఉదయం 8నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నరాలు, కీళ్లు, హృద్రోగం, రొమ్ము క్యాన్సర్, సాధారణ వ్యాధులకు పరీక్షలు నిర్వహిస్తారన్నారు. హృద్రోగ నిపుణులు జి. రమేష్, జగదీష్, విజయ చైతన్య, నరాల వైద్య నిపుణుడు వి.రవికాంత్, సాధారణ వైద్య నిపుణుడు శ్రీరామ్, రేడియాలజిస్ట్ వి.రామకృష్ణ, కాట్రగడ్డ అజయ్ రోగులను పరీక్షిస్తారని తెలిపారు. వైద్యశిబిరం ప్రారంభించిన అనంతరం ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ట్రైనీలకు సర్టిఫికెట్లు పంపిణి చేసి ముఖాముఖిలో పాల్గొంటారన్నారు.

అన్నదాతను విస్మరిస్తున్న ప్రభుత్వం

- 17న రైతు సమర భేరి
- వడ్డే శోభనాద్రీశ్వరరావు

పటమట : అందరికీ అన్నం పెట్టే అన్నదాత పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించకుండా, రుణాలు సక్రమంగా ఇవ్వకుండా అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని మాజీ మంత్రి, రైతు రక్షణ కమిటీ కన్వీనర్ వడ్డే శోభనాద్రీశ్వరరావు ఆరోపించారు. ఆటోనగర్ గేటు వద్ద నున్న ఎగ్జిబిషన్ సొసైటీ హాలులో గురువారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. సెప్టెంబరు 17న అన్ని రైతు సంఘాల నేతలతో కలసి రైతు రక్షణ యాత్ర చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. అనంతరం పీబీ సిద్ధార్థ ఆడిటోరియంలో రైతు సమరభేరీ నిర్వహించనున్నట్లు తెలిపారు. వడ్డే మాట్లాడుతూ మార్కెట్లో దళారుల మోసాలకు గురవుతూ, ప్రభుత్వ బ్యాంకుల్లో రుణాలు అందక వడ్డీ వ్యాపారుల ఊబిలో చిక్కుకుని బయటపడలేక ఆత్మహత్యలకు పాల్పడు తున్నారన్నారు. అవసరం లేకున్నా, అవసరానికి మించి భూసేకరణ చేయడం వల్ల రైతాంగాన్ని సంక్షోభంలోకి నెడుతోందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకుని కొబ్బరి, నూనె గింజలు, వేరుశనగ, తదితర పంటలకు ప్రోత్సాహం కల్పించి, రుణాలను సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాల సమాఖ్య అధ్యక్షుడు యెర్నేని నాగేంద్రనాథ్,రైతు సంఘం అధ్యక్షుడు కేశవరావు, చెరకు రైతు సంఘం అధ్యక్షుడు ఎన్ఎస్పీ శర్మ, కృష్ణా డెల్టా పరిరక్షణ సమితి కన్వీనర్ కొలనుకొండ శివాజీ, అఖిల భారత కిసాన్ మహాసభ జాతీయ అధ్యక్షుడు తోట ఆంజనేయులు, రైతు కూలీ సంఘం అధ్యక్షుడు ఎన్ నరసింహయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, చిత్రంలో ఆయా రైతు సంఘాల నాయకులు

మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

ఆదివాసి సంఘం డిమాండ్

పూర్ణానందంపేట (పాతరాజరాజేశ్వరి పేట) : దళితులను, గిరిజనులను అవమానపరిచేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణ రెడ్డిని వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేసి, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసులను నమోదు చేయాలని యునైటెడ్ ట్రైబల్ ఫెడరేషన్ (యూటీఎఫ్) రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు కుందనాటి సంజయ్ డిమాండ్ చేశారు. బాప్టిస్ట్ నగర్లోని యూటీఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులు, గిరిజనులకు వందేళ్లు రిజర్వేషన్లు కల్పించినా అభివృద్ధి సాధించలేరని, కించపరిచేలా మాట్లాడిన మంత్రి ఆదినారాయణ రెడ్డిపై ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. యూటీఎఫ్ ప్రధాన కార్యదర్శి కృష్ణ హెచ్ఆర్సీలో ఫిర్యాదు చేయడంతో అతనికి ప్రాణహాని ఏర్పడిందని, ఆయనకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.షెడ్యూల్ ట్రైబ్స్ డెవలప్మెంట్ అవైర్నెస్ వెల్ఫేర్ అసోసియేషన్ (స్టెడ్వా) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామస్వామి, రాష్ట్ర కార్యదర్శి సత్యం, యూటీఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్, అర్బన్ ప్రెసిడెంట్ రవివర్మ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయకుడి వినియోగంపై అవగాహన



వినాయక చవితి రోజున మట్టి వినాయకుడిని పూజించమంటూ మేరిస్టెల్లా కళాశాల ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథి డీసీపీ భూపతి రాజు మాట్లాడుతూ మట్టి వినాయకుడికి పూజలు నిర్వహించాలని సూచించారు. అనంతరం మట్టి వినాయకుడి ప్రతిమలను పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ రేఖ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **- పటమట**

స్కేటింగ్లో గిన్నిస్ రికార్డుకు దేవిశ్రీప్రసాద్ యత్నం

ఆంధ్రజ్యోతి, విజయవాడ : లింబో స్కేటింగ్లో పది సంవత్సరాల జి.దేవిశ్రీ ప్రసాద్ గిన్నిస్ రికార్డుకు ప్రయత్నిస్తున్నట్లు శాప్ అధికారులు గురువారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఆగస్టు 31న ఆచార్య నాగార్జున యూనివర్శిటీ వద్ద కాజాలోని రామకృష్ణ హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వద్ద ఉదయం ఏడు గంటలకు ఈ రికార్డు కోసం ప్రయత్నిస్తున్నాడని తెలిపారు. అందుకు కావాల్సిన రూ.16.09 లక్షలను రాష్ట్ర ప్రభుత్వం అందించిందని వివరించారు. ఈ బాలుడు గతంలో కూడా అనేక అంతర్జాతీయ రికార్డులను కైవసం చేసుకున్నాడని, వాటి రికార్డులన్నీ యూ ట్యూబ్ వెబ్సైట్లో అందుబాటులో ఉన్నాయని తెలియజేస్తున్నారు. ఆ రికార్డుల్లో దాదాపు 60 కార్ల కిందగా ముందుకు, వెనక్కు స్కేటింగ్ చేసిన రికార్డు దేవిశ్రీ పేరున ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. అలాగే 145 మీటర్లకు పైగా అండర్ బార్స్ స్కేటింగ్లో ముందుకు, 60 మీటర్లపైగా అండర్ బార్స్లో వెనక్కు స్కేటింగ్ చేసిన రికార్డును ఆ చిన్నారి కైవసం చేసుకున్నట్లుగా తెలిపారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 6, 7 **25-8-17**

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో దూకుడు తగదు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి. సమావేశాలు, వేడుకల్లో కీలకపాత్ర పోషిస్తారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కృషి రంగంలో కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. ప్రియతముల ఆరోగ్యం మెరుగవుతుంది. రిటైల్, ఆహారం, ఆస్పత్రుల రంగాల వారికి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి

మిథునరాశి: (మే21-జూన్21): ప్రేమానుబంధాలు బలపడతాయి. ప్రియతముల కలయిక ఉల్లాసం కలిగిస్తుంది. విద్యార్థులు చేపట్టిన పనులు పూర్తి చేస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. సంకల్పం నెరవేరుతుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): మార్పులు, చేర్పులకు అనుకూలం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారి కీలక సమాచారం అందుకుంటారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. మెయిల్స్, శుభవార్త అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థిక లక్ష్యాలు సాధిస్తారు. ప్రయాణాలు, చర్చల్లో జాగ్రత్తలు పాటించాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువులు సేకరిస్తారు. పెట్టుబడులు మంచి ప్రతిఫలాలను ఇస్తాయి. అదనపు ఆదాయం కోసం ప్రయత్నాలు చేస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): నూతన అంశాలపై దృష్టి సారిస్తారు. మనసు ఆహ్లాదకరంగా ఉంటుంది. ఉత్సాహంతో కొత్త పనులను ప్రారంభిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్ప సిద్ధికి పట్టుదలతో కృషి చేయాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బృంద కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. యూనియన్ కార్యకలాపాలు, ప్రదర్శనలు,సమావేశాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ప్రేమలు బెడిసికొట్టే ప్రమాదం ఉంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఉన్నత పదవులు అందుకుంటారు. ప్రభుత్వ రంగంలోని వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. పైఅధికారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. వృత్తి, వ్యాపారాల్లో ఆశించిన ఫలితాలు సాధిస్తారు. వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. విదేశీవ్యవహారాలు, దూరప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. ఆధ్యాత్మిక, కళా, సాంస్కృతిక కార్యక్రమాలు ఆనందం కలిగిస్తాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. పెట్టుబడుల విషయంలో నిదానం అవసరం. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. వారసత్వ విషయాలు ఒక కొలిక్కి వస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సినిమా గైడ్

అలంకార్	వివేకం
అన్నపూర్ణ	నేనేరాజు నేనేమంత్రి
అప్సర	జయ జానకి నాయక
శ్రీదుర్గాకళామందిర్	లక్ష్మీ
జయరామ్	విఐపి-2
కళ్యాణచక్రవర్తి	మాయమల్
కపర్థి	ఫిదా
నవరంగ్	ఆనబెల్/జెంటిల్‌మన్
నీలిమ	అర్జున్‌రెడ్డి
రాజ్	అర్జున్‌రెడ్డి/విఐపి-2
రామ్‌గోపాల్	అర్జున్‌రెడ్డి
రాజకుమారి	ఆనందో్బ్రహ్మ
రాఘవేంద్ర	వివేకం
స్వర్ణప్యాలెస్	అర్జున్‌రెడ్డి
శకుంతల	అర్జున్‌రెడ్డి
శైలజ	అర్జున్‌రెడ్డి
శ్రీనివాసమహల్	వివేకం
స్వాతి	వివేకం
సౌమ్య	అర్జున్‌రెడ్డి
వెంకటేశ్వరప్యాలెస్	ఆనందోబ్రహ్మ
వెంకటస్వర్ణ ప్యాలెస్	విఐపి-2
యువరాజ్	వివేకం/ఆనందోబ్రహ్మ/నేనేరాజు నేనేమంత్రి

పాయకాపురం

రవీంద్ర సినిమాస్ -	వివేకం/ విఐపి-2/అర్జున్‌రెడ్డి
స్వర్ణలక్ష్మి	అర్జున్‌రెడ్డి
శ్రీవెంకటేశ్వరడీలక్స్	జయ జానకి నాయక

పటమట

దుర్గామహల్	అర్జున్‌రెడ్డి
రామకృష్ణ	ఆనందోబ్రహ్మ
వినాయక్	వివేకం
విజయలక్ష్మి (కానూరు)	వివేకం

పోరంకి

బాలాజీ సినీవిల్లా	వివేకం/ఆనందోబ్రహ్మ
వెంకటకృష్ణ	అర్జున్‌రెడ్డి
శ్రీనివాస	విఐపి-2/జయ జానకి నాయక

కంకిపాడు

శ్రీవిజయలక్ష్మి	వివేకం
శ్రీచంద్ర	నేనేరాజు నేనేమంత్రి
శ్రీరామచంద్ర	అర్జున్‌రెడ్డి

గన్నవరం

శాంతి	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వర	వివేకం

ఇబ్రహీంపట్నం

బాలాజీ	జయ జానకి నాయక
శ్రీవెంకటేశ్వరడీలక్స్	అర్జున్‌రెడ్డి
శివకృష్ణ(కొండపల్లి)	వివేకం

ఊర్వశి ఐనాక్స్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి

మీరజ్ సినిమాస్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం

వైస్క్రీన్స్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ

పీవీఆర్ సినిమాస్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, ఆన్‌బెల్, జంటిల్‌మాన్

క్యాపిటల్ సినిమాస్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, నేనేరాజు నేనేమంత్రి, జంటిల్‌మాన్, ఖైదీబాండ్, జయ జానకి నాయక, ఆన్‌బెల్, ఫిదా, ది డార్క్‌టవర్

ఎల్ఈపీఎల్ఐనాక్స్: అర్జున్‌రెడ్డి, విఐపి-2, వివేకం, ఆనందోబ్రహ్మ, ఆన్‌బెల్, నేనేరాజు నేనేమంత్రి, జంటిల్‌మాన్

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూపాయల్లో)		వెన్‌కాబ్ (రూపాయల్లో)	
బ్రాయిలర్ బర్డ్	91, 99, 110	ఫారం ధర	84
చికెన్ విత్ స్కిన్	176	రిటైల్ ధర	99
చికెన్ స్కిన్‌లెస్	186	చికెన్ విత్ స్కిన్	139
		చికెన్ స్కిన్‌లెస్	163

నెక్ కోడిగుడ్ల ధర

విజయవాడ జోన్ రైతు ధర
రూ. 3.59

బులియన్

బిస్కెట్ (100 గ్రా)	రూ.3,01,000
బిస్కెట్ బంగారం22 క్యారెట్లు(10గ్రా)	రూ.27,800
వెండి (కిలో)	రూ.40,200
వెండి (10 గ్రా)	రూ.402



మట్టి గణపతి ప్రతిమలతో చిన్నారులు, ప్రముఖ చిత్రకారుడు నడిపల్లి రవికుమార్

నా పూజ గణపతిని నేనే తయారు చేస్తా..

● మట్టిగణపతి తయారీకి మేక్ ఏ డిఫరెన్స్ చేయూత

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్: 'నా పూజా గణపతిని నేనే తయారు చేసుకుంటా'.. అనే నినాదంతో మేక్ ఏ డిఫరెన్స్ వలంటీర్లు గురువారం సాయంత్రం మొగల్రాజపురంలోని జమ్మి చెట్టుకూడలిలో మట్టి వినాయక ప్రతిమల తయారీపై పాఠశాల, కళాశాలల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, తయారు చేయించారు. సుమారు రెండు వేల మందికిపైగా విద్యార్థులు ఈ మట్టి గణపతిని తయారుచేసి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమాన్ని లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ డాక్టర్ నడిపల్లి రవికుమార్ ప్రారంభించారు. లయన్స్ సభ్యులు, గ్లోబల్ టోటర్స్ స్కూల్, ప్రింట్స్ స్కూల్ విద్యార్థులు, మేక్ ఏ డిఫరెన్స్ హ్యూమన్ ఫెలో గొట్టిపాటి మౌనిక, మేక్ ఏ డిఫరెన్స్ వలంటీర్లు నిఖిత సాయి, హర్షిత, మరో 15 మంది మ్యాడ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



ఎంపిక అయిన క్రీడాకారులతో శాప్ అధికారులు, కోచ్‌లు

ఫుట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

లబ్బీపేట స్పోర్ట్స్: జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో గురువారం ఫుట్‌బాల్ పోటీలకు క్రీడాకారుల ఎంపికలు నిర్వహించారు. ఎంపికల ప్రక్రియను జిల్లా స్కూల్‌గేమ్స్ సెక్రటరీ కె.శకుంతలదేవి ఆధ్వర్యంలో శాప్ ఫుట్‌బాల్ కోచ్ ఎండీ సిరాజుద్దిన్ టెక్నికల్ అఫిషియల్‌గా వ్యవహరించారు. ఎంపికైన బాల, బాలికలు అండర్ - 14లో కర్నూలులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో, అండర్ - 17లో గుంటూరులో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు.

పెంటాథ్లాన్ పోటీల్లో నగర విద్యార్థికి పతకాలు



ప్రవీణ్‌బాబును అభినందిస్తున్న నల్లూరి వెంకటేశ్వరరావు తదితరులు

లబ్బీపేట స్పోర్ట్స్ : అంతర్జాతీయ పెంటాథ్లాన్ పోటీల్లో నగరానికి చెందిన విద్యార్థి పతకాలు సాధించాడు. పీబీ సిద్ధార్థ కళాశాలలో యోగాలో డిప్లమో చేస్తున్న కె.ప్రవీణ్ బాబు ఈ నెల 10 నుంచి 12 వరకు పూణెలో జరిగిన 8వ జాతీయ స్థాయి మోడరన్ పెంటాథ్లాన్ చాంపియన్‌షిప్‌లో ట్రయాత్లి అంశంలో ద్వితీయ స్థానం, బయోత్లి అంశంలో తృతీయస్థానంలో నిలిచాడు. ఈ ఫలితాల ఆధారంగా మోడరన్ పెంటాథ్లాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రవీణ్ బాబును ట్రయాత్లి, బయోత్లి చాంపియన్ షిప్ పోటీలకు భారతదేశం తరుపున పాల్గొనడానికి ఎంపిక చేసినట్లు ఆ ఫెడరేషన్ జనరల్ సెక్రటరీ నామ్‌ధేవ్ షిర్గాల్‌కర్ తెలిపారు. ఈ పోటీలు సెప్టెంబర్ 20 నుంచి 24 వరకు స్పెయిన్‌లో జరుగుతాయి. ఈ సందర్భంగా సిద్ధార్థ అకాడమీ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పి.లక్ష్మణ్‌రావు, కోశాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, కన్వీనర్ పిఎల్.ప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రమేష్, డైరెక్టర్ వి.బాబురావు, డీన్ ఆచార్య రాజేష్, వ్యాయామ విభాగాధిపతి డాక్టర్ నల్లూరి శ్రీనివాసరావులు ప్రవీణ్‌బాబుని అభినందించారు.

హుండీల ఆదాయం లెక్కింపు 30న

మోపిదేవి : మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ హుండీలను ఈ నెల 30న లెక్కించనున్నట్టు ఆలయ ఈవో ఎం.శారదాకుమారి గురువారం తెలిపారు. ఆలయ ప్రాంగణంలో దేవాదాయ శాఖాధికారుల పర్యవేక్షణలో నిర్వహించే హుండీల లెక్కింపుల్లో పాల్గొనదలచిన భక్తులు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నగరంలో 'ర్యాలీ ఫర్ రివర్స్' 13న

ఆంధ్రజ్యోతి, విజయవాడ

జీవ నదుల నాడులు తెగిపోతున్నాయి. ప్రజలకు 'చుక్క'లు కనిపిస్తున్నాయి. నాటి సజీవ నదులు నేడు నిర్జీవంగా మారుతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే మున్ముందు నీటి యుద్ధాలే. ప్రస్తుతం ఉన్న నదుల రూపాలను మార్చడానికి ఈశా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సద్గురు సెప్టెంబర్ మూడో తేదీన కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు 'ర్యాలీ ఫర్ రివర్స్' పేరుతో యాత్రను ప్రారంభిస్తున్నారని ఈశా ఫౌండేషన్ విజయవాడ ప్రతినిధి జోగులాంబ వెల్లడించారు. కేంద్ర మంత్రి హర్షవర్ధన్ దీన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఇందులో భాగంగా 13వ తేదీన సద్గురు విజయవాడకు చేరుకుని సిద్ధార్థ ఆడిటోరియంలో భారీ సభను నిర్వహిస్తారని, ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరవుతారని తెలిపారు. పదహారు రాష్ట్రాల్లో 21 నగరాల మీదుగా జగ్గీ వాసుదేవ్ యాత్ర సాగుతుందన్నారు. ఇందులో భాగంగా అన్ని వర్గాలకు అవగాహన కల్పిస్తారన్నారు. యువతీ యువకులు, ప్రజలు 80009 80009 నంబర్ మిస్డ్‌కాల్ ఇచ్చి ఓటేయాలని ఆమె కోరారు. సెప్టెంబర్ ఒకటో తేదీ నుంచి నదీ అధ్యయనం పేరుతో విజయవాడలోని అన్ని విద్యాసంస్థల్లో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని ఆమె తెలిపారు.

పాపులర్ కప్ టోర్నమెంట్ ప్రారంభం

లబ్బీపేట స్పోర్ట్స్: ఆంధ్రాక్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మూలపాడులో గురువారం నుంచి ప్రారంభమైన పాపులర్ కప్ టోర్నమెంట్‌లో మొదటిరోజు ఆంధ్రాగ్రీన్ బెంగాల్, ఆంధ్రాబ్లూ - చత్తీస్‌ఘడ్‌ల మధ్య మ్యాచ్‌లు జరిగాయి.

మొదటి మ్యాచ్‌లో ఆంధ్రాగ్రీన్, బెంగాల్ తలపడ్డాయి. ఆంధ్రాగ్రీన్ 62 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 113 పరుగులు చేసింది. వర్షం కారణంగా మ్యాచ్ ఆగింది. రెండో మ్యాచ్‌లో ఆంధ్రాబ్లూ - చత్తీస్‌ఘడ్‌లు తలపడగా మొదటి బ్యాటింగ్ దిగిన ఆంధ్రాబ్లూ 60 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి. 109 పరుగులు చేసింది. వర్షం కారణంగా మ్యాచ్ నిలిచింది.


మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ చేస్తున్న మండవ మహేష్, కిరణ్


గుణదలలో వినాయక మట్టి ప్రతిమలు,పత్రి పంపిణీ

ప్రకృతికి ప్రతీక వినాయకుడు

● ఏబీఎన్-ఆంధ్రజ్యోతి, ఇందిరాపుడ్స్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

గుణదల: పర్యావరణ పరిరక్షణను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలతో పూజచేయాలన్న సంకల్పంతో ఏబీఎన్ - ఆంధ్రజ్యోతి, ఇందిరాఫుడ్స్ సంయుక్తంగా గుణదల పరిసర ప్రాంత వాసులకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం గుణదలలోని ఇందిరా ఫుడ్స్ వద్ద గురువారం జరిగింది. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండి, ట్రాక్టర్లలో మట్టి వినాయక విగ్రహాలతోపాటు భక్తులకు పత్రి కూడా పంపిణీ చేశారు. బోలో గణేష్ మహరాజ్‌కు జై అంటూ గుణదల పుర వీదుల్లో ఊరేగింపుగా వెళ్లి మట్టి వినాయక విగ్రహాలను భక్తులకు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భగా ఇందిరాఫుడ్స్ నిర్వాహకులు మండవ మహేష్, కిరణ్‌లు మాట్లాడుతూ వినాయకుణ్ణి 21 రకాల చెట్ల ఆకులతో పూజించాలని శాస్త్రాలు చెబుతున్నాయన్నారు. ప్రతి కుటుంబంలోనూ విఘ్నాలు తొలగిపోయేందుకు వినాయక పూజ దోహదపడుతుందన్నారు. ఐదేళ్ల నుంచి మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా అందజేసే కార్యక్రమం చేస్తున్నామని, వెయ్యి విగ్రహాల పంపిణీతో ప్రారంభించి నేడు పది వేల మట్టి వినాయక విగ్రహాలను పత్రితో పాటు ఉచితంగా భక్తులకు అందించడం జరుగుతుందని తెలిపారు. దీనికి ప్రధాన కారణం కాలుష్య రహిత నగరంగా విజయవాడను తీర్చిదిద్దడంలో తమవంతు కృషి చేస్తున్నామని, నగరాన్ని అద్భుతంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటును అందించాలన్నారు. వినాయక చవితి అందరి కుటుంబాల్లో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇందిరాఫుడ్ ఇన్‌చార్జ్ వెలగా భవానీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న యువజనోత్సవాలు

విజయవాడ కల్చరల్ : రాష్ట్ర యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ డివిజన్ యువజనోత్సవాలు నిర్వహించారు. సత్యనారాయణపురం ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించిన పోటీల్లో కూచిపూడి నృత్యంలో జి.రమ్య సాహితి ప్రథమ, జి.సత్య నందిని ద్వితీయ బహుమతులు సాధించారు. కథక్ నృత్యంలో ప్రథమ బహుమతి చరిష్మా అందుకోగా, కర్నాటక గాత్రంలో పి.శ్రీహంసిని (ప్రథమ), బి.ఆశ్రీత (ద్వితీయ) బహుమతులు అందుకున్నారు. తబలాలో పి.డానియేల్ (ప్రథమ), కె.జయరాజు (ద్వితీయ), బహుమతులు అందుకున్నారు. మృదంగంలో కె.నాగసుందర్ మహేష్, (ప్రథమ), ఎం.ఎస్.ఎస్.హరిసర్వోత్తమం (ద్వితీయ) వక్తృత్వంలో ఎం.శ్రీనిధి (ప్రథమ), ఎండి ఆయేషా (ద్వితీయ) బహుమతులు అందుకున్నారు. ఏకాంకికమ - కె.సాయిరాధిక బృందం, జానపద నృత్యం - జి.విద్యాప్రవల్లిక బృందం, జానపద గీతంలో జి.సుస్వర బృందాలు బహుమతులు గెలుచుకున్నారు. విజేతలుగా నిలిచిన వారికి యువ జన సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్.వి.డి.ఎస్.రామకృష్ణ, సంగీత కళాశాల ప్రిన్సిపాల్ కె.గోవిందరాజన్, క్రిషి మేనేజర్ పి.రామచంద్రరావులు బహుమతులను అందజేసి సత్కరించారు.


ఏకాంకిక అంశంలో బహుమతి అందుకుంటున్న కె.సాయి రాధిక బృందం


'కూచిపూడి'లో బహుమతి అందుకుంటున్న రమ్య

● కాలం కాని కాలంలో..



ఉయ్యూరు గిరిజనకాలనీ రోడ్డు పక్క వీధిలో జి.సత్యనారాయణరెడ్డి ఇంటి ఆవరణలోని చిన్నరసాల మామిడిచెట్టు గుత్తులు గుత్తులుగా విరగకాసింది. సీజన్‌కాని సమయంలో మామూలు రకానికి చెందిన మామిడి చెట్టు కాయలు కాయడం విశేషం.

ఉయ్యూరు


ఉద్యోగికి అవార్డు అందిస్తున్న డీఆర్ఎం ధనుంజయులు

హిందీ భాష అమలులో అధికారుల కృషి అభినందనీయం


రైల్వేస్టేషన్ : హిందీ భాష అమలు విషయంలో అధికారులూ ఉద్యోగులు చేస్తున్న కృషి అభినందనీయమని విజయవాడ రైల్వే డివిజన్ మేనేజర్ ఆర్.ధనుంజయులు పేర్కొన్నారు. డివిజనల్ రాజభాషా అవార్డుల కార్యక్రమం గురువారం రైల్వే ఇన్‌స్టిట్యూట్ హాల్లో నిర్వహించారు. 60 మంది అధికారులు, 475 మంది ఉద్యోగులకు డీఆర్ఎం ధనుంజయులు అవార్డులను అందజేశారు. హిందీ భాషను ప్రతి రైల్వే ఉద్యోగి నేర్చుకునే విధంగా ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తి కొనసాగిస్తే విజయవాడ రైల్వే డివిజన్‌కు మరింత మంచి గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఆర్ఎం వేణుగోపాలరావు, సీనియర్ డీపీవో నెహెమియా, రాజభాషా అధికారి వీణాటర్కి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవం

నూజివీడు టౌన్: వారసత్వ సంపదకు పర్యాటక రంగానికి విడదీయరాని సంబంధం ఉందని, నూజివీడు ట్రిపుల్‌ఐటీ క్యాంపస్ డైరెక్టర్ వి.విదాసు అన్నారు. గురువారం ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో వివిధ కేంద్రాల్లో వరల్డ్ టూరిజం డే సెలబ్రేషన్స్ 2017 సంబంధించి పోటీ పరీక్షలను నిర్వహించారు.

కపోతేశ్వరాలయంలో తొలి గణపతి శిల్పం

విజయవాడ కల్చరల్ : మొగల్రాజపురంలోని మధు మాలక్ష్మి చాంబర్స్‌లోని కల్చరల్ సెంటర్‌లో గురువారం రాష్ట్రంలో గణేష్ ఆరాధన - చారిత్రకాధారం అనే అంశంపై చర్చాగోష్ఠి జరిగింది. కల్చరల్ సెంటర్ సీఈవో ఈమని శివనాగిరెడ్డి మాట్లాడుతూ తెలుగువారి తొలిగణపతి శిల్పం, గుంటూరు జిల్లా నకరేకల్ మండలం చేజర్లలోని కపోతేశ్వ రాలయంలో ఉందని చెప్పారు. కేంద్ర పురావస్తు శాఖ నియంత్రణలో ఉన్న ఈ గణేష్ విగ్రహం పల్నాటి సున్నపు రాతిలో చెక్కి ఉండటం విశేషమన్నారు. చేజర్ల రాజధానిగా పాలించిన ఆనంద గోత్రిక రాజులు చెక్కించిన గణపతి రెండు చేతులు కలిగి వాటిలో మోదకము, దంతాలను ధరించి కిరీటం లేని సహజమైన ఏనుగు ముఖంతో లలితా సనంలో కూర్చుని ఉన్నారని తెలిపారు. ఈ విగ్రహమే చారిత్రకంగా పేర్కొనదగిన తొలి రాతి శిల్పమని శివనాగిరెడ్డి చెప్పారు. అమరావతి స్థూపం రాతి కంచెపై భాగంలో గజముఖం గల గజరూపం గణేశ ప్రతిమ రూపకల్పనకు దారితీసిందని కర్నూలు జిల్లా వీరాపురంలో బిర్లా పురావస్తు సంస్థ జరిపిన తవ్వకాల్లో క్రీ.శ ఒకటవ శతాబ్దానికి (శాతవాహన) చెందిన మట్టితో చేసిన గణేశ ప్రతిమ దొరికిందని తెలిపారు.


తెలుగు వారి తొలి గణపతి శిల్పం

అటు తరువాత పశ్చిమ గోదావరి జిల్లా పెదవేగిలో కేంద్ర పురావస్తుశాఖ జరిపిన తవ్వకాల్లో బయల్పడిన మూడు అడుగుల ఎత్తు, రెండు అడుగుల వెడల్పుగల సున్నపురాతితో చెక్కిన గణపతి శిల్పం గజాపత్య ఆదరణను తెలియజేస్తుందన్నారు.

గుంటూరు జిల్లా వేల్పూరులోని విష్ణుకుండిన రెండవ మాధవ వర్మ క్రీ.శ 485వ సంవత్సరపు శాసనంలో దంతి ముఖ స్వామినః ప్రతిమ ప్రతిష్ఠాపితః శ్రీవినాయకం నమస్యంతి అని పేర్కొన్నట్లు వేల్పూరులో తొలి గణేశాలయమున్నట్లు తెలుస్తుందని శివనాగిరెడ్డి చెప్పారు. ఈ చర్చలో చరిత్రకారులు మొవ్వా శ్రీనివాసరెడ్డి, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ వెన్నా వల్లభరావు, గోళ్ల నారాయణరావులు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా రేమల్లె

హనుమాన్‌జంక్షన్: బాపులపాడుమండలం రేమల్లెను సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి చాగంటిపాటి ఆంజనేయులు తెలిపారు. గురువారం గ్రామంలో నిర్మాణదశలో ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో అత్యధికంగా 373 వ్యక్తిగత మరుగుదొడ్లను రేమల్లె గ్రామానికి మంజూరయ్యాయన్నారు. వీటిలో 80శాతానికి పైగా నిర్మాణం పూర్తయ్యాయన్నారు. మిగిలిన వాటిని కూడా త్వరితగతిన పూర్తిచేయటానికి కృషిచేస్తున్నామని, సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా రేమల్లెను తీర్చిదిద్దటానికి సహకరిస్తున్న ప్రజలందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


గణపతివిగ్రహం తయారుచేస్తున్న చిత్రకారుడు


అమ్మకానికి సిద్ధమైన ఐదు అడుగుల మట్టి విగ్రహాలు


గన్నవరం రవీంద్ర భారతిలో పూజలు చేస్తున్న విద్యార్థులు


వేషధారణల్లో గన్నవరం నారాయణ విద్యార్థులు

మట్టి గణపతిని పూజిద్దాం.. పర్యావరణాన్ని రక్షిద్దాం

హనుమాన్‌జంక్షన్: వినాయకచవితి ఉత్సవాలకు మట్టితో తయారుచేసిన వినాయకవిగ్రహానికి తొమ్మిది రోజులపాటు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించి, నిమజ్జనం చేయటం ఆచారంగా వస్తోంది. ఆధునిక పోకడల కారణంగా ఉత్సవాలరూపును పూర్తిగా మార్చేసి పర్యావరణానికి హాని కలిగించేవిధంగా వినాయకుని విగ్రహాలను ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేయటం ఒక కొత్త అలవాటుగా మారింది. ఈ విధంగా తయారు చేసిన విగ్రహాల నిమజ్జనం ద్వారా జలచరాలతో పాటు ప్రజలకు అనేకరకమైన వ్యాధులు సంక్రమిస్తున్నాయి. ప్లాస్టర్‌ఆఫ్ ప్యారిస్ ఉపయోగించే విగ్రహాలవల్ల కలిగే అనర్థాలు, మట్టిగణనాథునివల్ల కలిగే లాభాలను హనుమాన్‌జంక్షన్‌లోని వివిధ స్వచ్ఛంద సంస్థలవారు ప్రజలకు వివరిస్తున్నారు.

● జలచరాలకు హాని ఉండదు

కాలువనుంచి మట్టి సేకరించి తయారుచేసిన గణనాథునికి పసుపు, కుంకుమ, వివిధ రకాల పూలు, పత్రితో పూజించటం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం కనిపిస్తోంది. ఉత్సవాలు పూర్తి అయ్యాక, నదీ లేక చెరువు ఇలా ఎక్కడ నిమజ్జనం చేసినా త్వరితగతిన మట్టి కరిగిపోవడం వల్ల జలచరాలకు ఎలాంటి హానికలగదు.

● ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో...

ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారుచేసిన గణపతి విగ్రహం నీటిలో కరగదు. వీటి తయారీకోసం ప్రమాద కరమైన రంగులు, మేకులు, సీసం వంటివి వినియోగిం చటంవల్ల నిమజ్జనం చేసినప్పుడు నీరంతా కలుషిత మవుతోంది. నీటిలో నివసించే చేపలు, ఇతర కీటకాలు వీటి కారణంగా చనిపోతాయి.

● కాలువలు, చెరువులను కాపాడుకుందాం

కాలువలు, చెరువుల్లో కాలుష్యాన్ని అరికట్టాలని పర్యావరణశాస్త్రవేత్తలు చేస్తున్న ప్రయత్నాలు ఆచరణలో సాధ్యంకావడం లేదు. మట్టిగణపతిని పూజించటం ద్వారా పర్యావరణాన్ని ప్రజలంతా రక్షించుకుందామని పారిశ్రామికవేత్త పుట్టగుంట సతీష్‌కుమార్ కోరారు. హనుమాన్‌జంక్షన్ సీఐ జయకుమార్ ఆధ్వర్యంలో మట్టితో తయారుచేసిన వినాయకుడి ప్రతిమలను పంపిణీ చేశారు. ప్రజలందరూ మట్టితోతయారుచేసిన వినాయకుడి ప్రతిమలను మాత్రమే కొనుగోలు చేసి పూజలు నిర్వహించాలని వారు కోరారు.

మట్టి విగ్రహాలే మేలు

(హనుమాన్‌జంక్షన్ రూరల్): పర్యావరణాన్ని పరిరక్షిద్దాం. మట్టివిగ్రహాలే మేలు. విగ్రహాలు ఆకర్షణీయంగా ఉండాలనే ప్రధాన కారణంతో రంగురంగుల రసాయనాలు పూసిన విగ్రహాలు వాడటం వల్ల వాతావరణం, జలకాలుష్యంతో పాటు అనేక రోగాలకు మూలమవుతున్నాయి. మండలపరిధిలో సుమారు 100విగ్రహాలకు పైగా ఏర్పాటుచేశారు. మూడు, ఐదు, తొమ్మిదిరోజులు ఉత్సవాలు నిర్వహించేందుకు అనుమతులు కోసం బారులుతీరారు. బాపులపాడులో విగ్రహాల తయారీకేంద్రాన్ని ఏర్పాటుచేసి 90శాతం ప్లాస్టర్ ఆఫ్ పారిస్(పీవోపీ)తో తయారుచేసినవే. అధికారులు, పర్యావరణ వేత్తలు స్వచ్ఛంధసంస్థ ప్రతినిధులు మట్టిప్రతిమలు వినియోగించాలని ఎంత ప్రచారం చేసినా ఆచరణలో అమలుకావడం లేదు. బంకమట్టితో తయారుచేసిన వినాయకుడి విగ్రహాల వల్ల ఎలాంటి ముప్పువాటిల్లదని అధికారులు, ప్రకృతి ప్రేమికులు వివరిస్తున్నారు.

విద్యాసంస్థల్లో చవితి వేడుకలు

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలంలోని పలు విద్యాసంస్థల్లో వినాయక చవితి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. పండుగ రోజున విద్యాసం స్థలకు సెలవు కావటంతో ముందుగానే ఉపాధ్యాయులు చవితి వేడుకలు నిర్వహిం చారు. పర్యావరణ పరిరక్షను దృష్టిలో పెట్టుకుని మట్టి విగ్రహాలను ఉపయోగించాలని ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. నున్న రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ నీలిమ ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామాల్లో మట్టి విగ్రహాలనే ఉపయోగించి వేడుకలు నిర్వహించాలని ఆమె సూచించారు. కార్య క్రమంలో అకడమిక్ ఆఫీసర్లు సీత, జ్యోతి, క్యాంపస్ ఇన్‌చార్జి మల్లేష్ పాల్గొన్నారు. నున్న కోటకట్ట సెంటర్‌లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు భారతి ఆధ్వర్యంలో విద్యార్థులు మట్టి వినాయకుడికి పూజలు నిర్వహించారు.

రవీంద్రభారతి, నారాయణ పాఠశాలల్లో..

గన్నవరం: స్థానిక రవీంద్రభారతి, నారాయణ పాఠశాలల్లో గురువారం వినాయకచవితి వేడుకలను నిర్వహించారు. రకరకాల ప్రతిమలను మట్టితో చేసి ఆయా విద్యార్థులు పాఠశాలలకు తీసుకువచ్చి పూజలు చేశారు. వివిధ వేషధారణలతో విద్యార్థులు అలరించారు. వినాయకచవితి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


చిన్నారులకు వ్యాక్సినేషన్ వేస్తున్న వైద్యులు

దివ్యాంగులకు ఉచిత వ్యాక్సినేషన్

హనుమాన్‌జంక్షన్: స్థానిక ఏపూరులోని ఆదిత్య బదిరుల పాఠశాలలో గురువారం తట్టు, రుబెల్లావ్యాధినిరోధక వ్యాక్సిన్‌ల కార్యక్రమం నిర్వహించారు. వట్లూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 15 సంవ త్సరాల్లోపు ఉన్న 30మంది విద్యార్థులకు వ్యాక్సినేషన్ వేయించారు. కార్యక్రమంలో మానవతా సంస్థ ఛైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఆకుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

విజయవాడ రూరల్ : ప్రభుత్వం పలు ఫైనాన్స్ కార్పొరేషన్ల నుంచి నిరుద్యోగ యువతకు రుణాల మంజూరుకు నిర్వహించిన ఇంటర్వ్యూలు గురువారం ముగిశాయి. విజయవాడ రూరల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) కొడాలి అనురాధ పర్యవేక్షణలో ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో మొత్తం 3,343 మంది దరఖాస్తు చేసుకోగా, 2,870 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. రెండు రోజుల పాటు ఈ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాలలోని బ్యాంక్‌ల బ్రాంచ్ మేనేజర్లు కూడా హాజరయ్యారు.


మాట్లాడుతున్న సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి కల్నల్ రాములు. హాజరైన ఆరోగ్య సిబ్బంది

విద్యార్థులకు ఆరోగ్యవంతమైన జీవితం అందించాలి

చిన అవుటపల్లి(గన్నవరం): విద్యార్థులకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి కల్నల్ రాములు అన్నారు. చిన అవుటపల్లి పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆరు జిల్లాలలో పనిచేసే గురుకుల పాఠశాలల వైద్య సిబ్బందికి శిక్షణ తరగతులు గురువారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాములు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో విద్యార్థులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దాలన్నారు. విద్యతో పాటు వైద్యంలో కూడా మెళకువలు నేర్పాలన్నారు. ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పొట్లూరి గంగాధర్ మాట్లాడుతూ ఈ శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొత్త పరిజ్ఞానాన్ని అందుపుచ్చుకోవాలని చెప్పారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవితం కోసం తమ కళాశాల కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లో అవగాహన సదస్సులు, ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కొల్లి శ్రీకరుణామూర్తి, డాక్టర్ జె.రవికుమార్, శ్రీనివాసరావు, శ్రీకాంత్, రాజారావు, రవికుమార్, అనూష, లావణ్య పాల్గొన్నారు.


సీఎం సహాయనిధి అందజేస్తున్న దొంతు చిన్న

వైద్యంకు సీఎం సహాయ నిధి

గన్నవరం: ఉంగుటూరు గ్రామానికి చెందిన పూసపాటి వెంకటేశ్వరరావుకు మంజూరైన సీఎం సహాయనిధి రూ.72వేలు చెక్కును గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి దొంతు చిన్న అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ మీర్జావలి, చింతల వెంకటేశ్వరరావు, పొట్లూరి శివరామకృష్ణ, గండికోట అశోక్, తదితరులు పాల్గొన్నారు.


ఆర్థిక సహాయం అందజేస్తున్న ఎమ్మెల్యే వంశీ

ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకారాదు

గన్నవరం: బాలికల ఉన్నత చదువులకు పేదరికం అడ్డుకారాదని ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అన్నారు. బాపులపాడు మండలం ఓగిరాల గ్రామానికి చెందిన కొండపావులూరి సింధుశ్రీకి కళాశాల ఫీజు నిమిత్తం రూ.20వేలు ఎమ్మెల్యే గురువారం అందజేశారు. సింధుశ్రీ తండ్రి కరుణాకర్ పార్టీ కార్యకలాపాల్లో క్రియాశీలకంగా పనిచేసేవారని, ఇటీవల అనారోగ్యం కారణంగా మరణించటంతో కుటుంబం ఆర్థిక ఇబ్బందులలో పడి చదువు మాన్పించేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వంశీ అండగా ఉంటానని భరోసా కల్పించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీని నమ్ముకున్న వారికి ఎన్నటికి అన్యాయం జరగదన్నారు. కార్యకర్తలకు తాను ఎప్పుడు అందుబాటులో ఉంటానని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పొట్లూరి బసవరావు, టీడీపీ మండల కార్యదర్శి గొంది శివ కోటేశ్వరరావు, ముస్తాబాద కో-ఆపరేటీవ్ బ్యాంకు అధ్యక్షులు మేచినేని బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ గృహాలకు బిల్లులు మంజూరు

ఉంగుటూరు: మండలంలో మొదటి బిల్లు తీసుకున్న ఇందిరమ్మ గృహాలకు బిల్లులు మంజూరైనట్లు హౌసింగ్ ఏఈ ఎస్‌వై చౌదరి పేర్కొన్నారు. గురువారం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ 2014 ఎన్నికలకు ముందు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి ఒక బిల్లు అందుకొని బిల్లులు అందక నిలిచిన ఇళ్లకు బిల్లులు వారి బ్యాంక్ ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు. రెండు బిల్లులు అందుకున్న వారికి ఇప్పటికే వారి ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. తేలప్రోలు, పెద్ద అవుటపల్లి, తుట్టగుంట, లంకపల్లి, ఇందుపల్లి, ఆముదాలపల్లి, గారపాడు గ్రామాల్లో ఒక్కో ఇంటికి, ఆత్కూరు-2, మానికొండ-3, నాగవరప్పాడు-8, నారయ్య అప్పారావు పేట-6, పొట్టిపాడు-11, తరిగొప్పల-3, వేంపాడులో ఐదు ఇళ్లకు బిల్లులు మంజూరయ్యాయన్నారు.

గీతాంజలి విద్యాసంస్థల ఛైర్మన్ కన్నుమూత


వల్లూరి వేణుగోపాల కృష్ణారావు

హనుమాన్‌జంక్షన్: స్థానిక గీతాంజలి విద్యాసంస్థల ఛైర్మన్ వల్లూరి వేణుగోపాలకృష్ణారావు (85) గురువారం కన్నుమూశారు. ఆయనకు ఆరుగురు కుమారులు, కుమార్తె ఉన్నారు. కృష్ణాజిల్లాలోనే కాక పలుప్రాంతాల్లో విద్యాసంస్థలను నెలకొల్పారు. కొద్దికాలంగా అస్వస్థతగా ఉన్న ఆయన గురువారం మృతిచెందారు. ఆయన బౌతిక కాయాన్ని స్థానిక ప్రముఖులు డాక్టర్ దుట్టా రామచంద్రరావు, చలమలశెట్టి రమేష్‌బాబు తదితరులు సందర్శించి నివాళులర్పించారు.



టీడీపీ కార్యాలయంలో కేక్‌కట్‌చేస్తున్న ఆళ్ల గోపాలకృష్ణ

ఘనంగా ఆళ్ల గోపాలకృష్ణ జన్మదిన వేడుకలు

హనుమాన్‌జంక్షన్: ఆంధ్రప్రదేశ్ జలవనరులశాఖ అఫెక్స్ కమిటీ ప్రతినిధి ఆళ్ల గోపాల కృష్ణారావు జన్మదిన వేడుకలను గురువారం రాత్రి జంక్షన్ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మండల టీడీపీ అధ్యక్షుడు వీరమాచినేని సత్యప్రసాద్, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కొల్లి వెంకట్రావుల ఆధ్వర్యంలో గోపాలకృష్ణ కేక్‌కట్‌చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తుమ్మల ఉదయ్, చెన్నుబోయిన శివయ్య, సరిపల్లి అద్భుతరావు, వరిగంజి కిషోర్, నాని తదితరులు పాల్గొన్నారు


రంగయ్యఅప్పారావుపేటలో పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వంశీ

రంగయ్యఅప్పారావుపేట పంచాయతీ భవనం ప్రారంభం

హనుమాన్‌జంక్షన్ రూరల్: బాపులపాడు మండలం రంగయ్యఅప్పారావుపేట గ్రామంలో పంచాయతీ భవనాన్ని గన్నవరం శాసనసభ్యుడు వల్లభనేనివంశీమోహన్ ప్రారంభించారు. గురువారం గ్రామసర్పంచ్ నన్నపనేని సరోజిని ఆధ్వర్యంలో పంచాయతీ భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. గ్రామంలో గతంలోనే పంచాయతీ భవనాన్ని మరోచోట నిర్మించగా గ్రామస్థుల మధ్య వర్గపోరు విభేదాలు నెలకొనడంతో పంచాయతీభవనాన్ని మరోచోట నిర్మించాలని పట్టుబట్టి ఆ భవనంకూడా నిర్మాణం పూర్తిచేశారు. రెండుభవనాల్లో ఎక్కడ పంచాయతీ కార్యాలయం ఏర్పాటు చేయాలని మీమాంసతో అధికారులు భవననిర్మాణం పూర్తయినా ప్రారంభించకుండా నిలిపి వేశారు. చివరకు పాత స్థలంలో నిర్మించిన భవనంలోనే పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు.

వైభవంగా అమ్మవారి ఆలయ వార్షికోత్సవం

రాజీవ్‌నగర్(గన్నవరం): మండల పరిధిలోని బుద్ధవరం శివారు రాజీవ్‌నగర్ శ్రీ విజయదుర్గ అమ్మవారి ఆలయ 5వ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. ఉదయం విశేష పూజలు జరిపి శ్రీ సూక్తా, పురుషసూక్త, జోతిష్య సోక్తా పూజలు, క్షీరాభిషేకం చేశారు. ఆలయ అర్చకులు గుడిమెళ్ళ రంగాచార్యులు పర్యవేక్షణలో గ్రామ క్షేమం కోరుతూ శాంతి హోమం నిర్వహించారు. భక్తులకు తీర్ధ ప్రసాదాలను అందజేశారు.


సీతారాంపురం నుంచి వేలేరు గ్రామం వెళ్లే వంతెనపై నిలిచిన నీరు


పల్లెర్లమూడి, సీతారాంపురం గ్రామాల మధ్య వంతెనపై నిలిచిన నీరు

పట్టిసీమ నీటికి.. వర్షం తోడైతే...

● కాలువ పరివాహక ప్రాంత గ్రామాల్లోకి నీరు ● దిగువకు తాత్కాలిక వంతెనల నిర్మాణమే కారణం
● తరచూ నిలిచిపోతున్న రాకపోకలు ● తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఆయా గ్రామాల ప్రజలు

హనుమాన్‌జంక్షన్: పట్టిసీమకాలువ తమకు ఎంతకలిసొచ్చిందో తెలియదు కాని, దానివల్ల తాము పడుతున్న ఇబ్బందులు అంతాఇంతా కాదని నూజివీడు మండలంలోని కాలువ పరివాహక ప్రాంత వాసులు వాపోతున్నారు. అటు కాలువవల్ల చెరువుల్లోకి ఫీడర్‌ఛానల్స్ ఆగిపోవడమే కాక వర్షంపడితే గ్రామాల్లోకి రాకపోకలు కూడా నిలిచిపోతున్నాయని, అందుకు కారణం కాలువలపై నిర్మించిన తాత్కాలిక వంతెనలేనని వారు వాపోతున్నారు. తాత్కాలిక వంతెనలు బాగా దిగువకు ఉండటంతో వర్షం వచ్చినప్పుడు పట్టిసీమ నీటితో పాటు వర్షపునీరుకూడా తోడై కాలువలపై ఉన్న కల్వర్టులు మునుగుతున్నాయని ఫలితంగా రాకపోకలు నిలిచిపోయే పరిస్థితి నెలకొంటుందని వాపోతున్నారు. మర్రిబంధం నుంచి సీతారాంపురం, ఎమ్ఎన్‌పాలెం నుంచి పల్లెర్లమూడి, పల్లెర్లమూడి నుంచి మడిచర్ల, సీతారాంపురం నుంచి వేలేరు గ్రామాలకు వెళ్ళే రహదారులపై తాత్కాలిక వంతెనలు నిర్మించటం జరిగింది. వర్షంపడితే ఈ వంతెనలపై సుమారు మూడు అడుగుల మేర నీరునిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.

బాపులపాడుమండలానికి వెళ్ళే రహదారులపై కూడా ఈ తాత్కాలిక వంతెననిర్మాణం పట్టిసీమపై జరగడంతో మల్లవల్లినుంచి రంగన్న గూడెం, వీరవల్లి, రేమల్లె నుంచి వేలేరు వెళ్ళే గ్రామాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి ప్రధాన కారణం. ఈ వంతెనలను తక్కువ ఎత్తులో నిర్మించటం వలననేనని నూజివీడు, బాపులపాడు మండలప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పట్టిసీమ కాలువపై నిర్మాణంలోవున్న రోడ్డుకమ్ బ్రిడ్జ్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రయాణానికి అనువుగా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు సేవలందించేందుకే మీ సేవా కేంద్రాలు

చిన అవుటపల్లి(గన్నవరం): ప్రజలకు ప్రభుత్వ సేవలను దగ్గర చేసేందుకు మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయటం జరుగుతుందని ఎంపీపీ పత్రా కవిత అన్నారు. మండల పరిధిలోని చిన అవుటపల్లిలో మీ సేవా కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఆన్‌లైన్ సేవలలో భాగంగా ప్రతి గ్రామానికి మీ సేవా కేం ద్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ప్రజలు ఏ సర్టిఫికెట్ కావాలన్న మీ సేవాలో దరఖాస్తు చేసుకుంటే వస్తుందని చెప్పారు. భూములకు సంభంధించి, కుల, ఫ్యామిలీ, సర్టిఫికెట్‌లకు ఇక్కడే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. సర్పంచ్ కోట వినయ్‌కుమార్, ఎంపిటీసీ సరిహద్దు నాగరాజు, కటికల నాగేశ్వరరావు వార్డు సభ్యులు పాల్గొన్నారు.


సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులు

బుద్ధవరం(గన్నవరం): మండల పరిధిలోని బుద్ధవర ంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో పొలం బడి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వరిలో సేంద్రియ వ్యవసాయం చేస్తే అధిక దిగుబడులతో పాటు తక్కువ ఖర్చు అవుతుందని రైతులకు తెలిపారు. చీడపీడలను అధిగమించే మెళకువలను వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందేందుకు ఉన్న అవకాశాలను తెలిపారు. ఏడిఏ జయ ప్రద ఏఓ తేజశ్వి, ఆత్మ ఛైర్మన్ గూడవల్లి శివరామకృష్ణ, ప్రసాద్, ఆత్మ ఏటిఎం రజియా సుల్తానా, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

మోడల్ సెంటర్‌గా కేసరపల్లి అంగన్వాడీ కేంద్రం

కేసరపల్లి(గన్నవరం): మండల పరిధిలోని కేసరపల్లి అంగన్వాడీ సెంటర్-5ను మోడల్‌గా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు అధికారులు గురువారం పరిశీలించారు. సెంటర్‌లో డక్ పోండ్, స్విమ్మింగ్ పూల్, ప్లే మెటీరియల్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి కె.కృష్ణకుమారి, ఏసీడీపీవో, సూపర్‌వైజర్ పద్మావతి, సర్పంచ్ కె.శివనాగరాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

అల్లాపురం(గన్నవరం): ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ అనగాని రవి అన్నారు. మండల పరిధిలోని అల్లాపురంలో సామాజిక తనిఖీ నివేదికల గ్రామసభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూలీలు ఉపాధి పథకంలో పనులను చేయాలన్నారు. గ్రామంలో 10 పనులకు రూ.5.20లక్షలు కూలీల వేతనం ఇచ్చినట్లు ఏపీవో వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రత్యేకాధికారి జె.సత్యవాణి, వైద్యాధికారి డాక్టర్ వినయ్‌కుమార్, ఉప సర్పంచ్ బాలశౌరి ఎఫ్ఎ జి.విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.


గన్నవరంలో కొలువుదీరిన గణనాథులు

గన్నవరంలో చవితి సందడి

గన్నవరం: గన్నవరం పట్టణంలో గురువారం సాయంత్రం వినాయకచవితి పండుగ సందడి నెలకొంది. ఎన్‌టిఆర్ బొమ్మ సెంటర్‌లో రకరకాల వినాయకుని బొమ్మలు, గొడుగులు (చత్రం), పత్రులు అమ్మకాలు జోరుగా సాగాయి. పరిసర ప్రాంత భక్తులు వచ్చి కొనుగోలు చేస్తున్నారు. దీంతో ఆ సెంటర్ కిటకిటలాడింది.

మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

హనుమాన్‌జంక్షన్: మద్యంసేవించి వాహనాలు నడిపేవారిపై కఠినచర్యలు తీసుకుంటా మని, న్యాయస్థానం కూడా వారికి జైలుశిక్ష విధిస్తుందని హనుమాన్‌జంక్షన్ సిఐ కె.ఎన్.వి జయకుమార్ హెచ్చరించారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 16వ నంబర్‌జాతీయరహదారిపై రోడ్డుప్రమాదాల నివారణ కోసం తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. మద్యంసేవించి వాహనాలు నడిపేవారి వల్లే అధికంగా ప్రమాదాలు జరుగుతున్నాయని గుర్తించామన్నారు. గత రెండు, మూడుసంవత్సరాలుగా జిల్లాలో అత్యధిక డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసులు నమోదు చేసింది జంక్షన్ పోలీస్‌స్టేషన్ అన్నారు. నూజివీడు న్యాయస్థానం డ్రంక్‌అండ్‌డ్రైవ్ కేసుల్లో పట్టుబడిన వారికి జైలుశిక్ష విధిస్తున్నదని చెప్పారు.

మూడురోజులు జైలుశిక్ష

హనుమాన్‌జంక్షన్‌లో బుధవారం రాత్రి మద్యంసేవించి ద్విచక్రవాహనం నడిపిన నిమ్మగడ్డ రవికుమార్‌కు నూజివీడు జడ్జి క్రాంతికుమార్ మూడురోజులు జైలుశిక్ష విధిస్తూ గురువారం తీర్పుచెప్పారు.

బుధవారం రాత్రి పోలీసుల తనిఖీల్లో ముగ్గురు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డారు. వారిలో ఇద్దరికి రూ.1500 చొప్పున జరిమానా విధించగా నూజివీడుకు చెందిన నిమ్మగడ్డ రవికుమార్‌కు మూడురోజులు జైలుశిక్ష విధించారు. ఇటీవల జంక్షన్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడిన వ్యక్తికి వారం రోజులు జైలుశిక్ష విధించిన సంగతి తెలిసిందే.



ఉయ్యూరు రైతు బజార్ ధరలు

టమాటా 36, వంకాయలు 25/20, బెండకాయలు 16, మిర్చి 15, కాకరకాయలు 12, బీరకాయలు 14, క్యాబేజి 18, క్యారెట్ 45, దొండకాయలు 16, బంగాళదుంపలు 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుడు 20, దోసకాయలు 10, సొరకాయ 10/8, పొట్లకాయ 12/10, అరటికాయ 8/7, చిక్కుడు 40/30, చామదుంపలు 25, ములగకాయ ఒకటి 6/5, కంద 25, ఆకుకూరలు కట్ట 2, బీట్‌రూట్ 23, కీరదోస 19, బీన్స్ 55, క్యాప్సికమ్ 47, చిలగడ దుంప 28, కొత్తిమీర కట్ట 10/5, పుదీనా 3/7, ముల్లంగి 8, బజ్జీమిర్చి 22, నిమ్మకాయలు డజను 8/6, కోడిగుడ్డు ఒకటి 3-75 (నిన్నటివి)



మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేస్తున్న రోటరీ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ కొండలు



యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వినాయక చవితి పూజా పుస్తకాల పంపిణీ

మట్టి గణపతినే పూజిద్దాం

ఉయ్యూరు: మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షిద్దామని రోటరీ క్లబ్ జిల్లా అసిస్టెంట్ గవర్నర్ చొప్పవరపు కొండలు అన్నారు. ఉయ్యూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం 500 మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు ఎస్.సంపత్‌కుమార్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో చేసిన బొమ్మలను పూజించడం వల్ల పర్యావరణం దెబ్బతింటుందన్నారు. క్లబ్ ద్వారా ప్రజల్లో అవగాహన కలిగించేందుకు కృషి చేశామన్నారు. కార్యదర్శి అనీస్ తదితరులు పాల్గొన్నారు. **యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో..** పట్టణంలోని పలు ప్రాంతాల్లో పది వేల మట్టి వినాయక ప్రతిమలు, పూజా సామగ్రి, పుస్తకాలు పంపిణీ చేశారు. ట్రస్టు చేస్తున్న సేవల్లో భాగంగా వినాయక చవితికి ఉయ్యూరు, కంకిపాడు మండలాల్లో పది వేల ప్రతిమలతోపాటు ఐదడుగుల విగ్రహాలు 40 అందజేశామని అధ్యక్షుడు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. ట్రస్టు సభ్యులు పాల్గొని సేవలందించారు. **లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..** మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్షుడు వెంట్రప్రగడ బాబ్జి, కార్యదర్శి సాంబశివరావు, నూకల సాంబశివరావు, కృష్ణప్రసాద్, రాంబాబు ఇతర సభ్యులు పాల్గొన్నారు. పూజా పుస్తకాలు అందజేశారు. ఉయ్యూరు ఇంగ్లీషు మీడియం స్కూల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక ప్రతిమలు పంపిణీ చేశారు.

కంకిపాడు: మండలంలోని వివిధ గ్రామాల్లో యార్లగడ్డ ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం మట్టి వినాయకుడి విగ్రహాలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ ట్రస్టు ప్రతినిధులు కడియం సతీష్ మాట్లాడుతూ ఐదు అడుగుల విగ్రహాలను 20 పంపిణీ చేశామన్నారు. సుమారు ఐదు వేల చిన్న విగ్రహాలు, ఐదు వేల వినాయకుడి కథా పుస్తకాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు డి.బలరామ్, వై.సతీష్ పాల్గొన్నారు.

కానూరు (పెనమలూరు రూరల్): వీఆర్ సిద్ధార్థ కళాశాలలోని ఎన్ఎస్ ఎస్ ఆధ్వర్యంలో సివిల్ విభాగం విద్యార్థులు మట్టి వినాయకుని ప్రతిమలను తయారు చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎ.వి.రత్నప్రసాద్ అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బందికి పంపిణీ చేశారు. వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ కొల్లా నరేంద్ర, వాలంటీర్లు పాల్గొన్నారు.



కంకిపాడులో...



వీఆర్ సిద్ధార్థలో...



వృద్ధులు, పిల్లలతో ఆశాజ్యోతి ఆదరణ సంస్థ నిర్వాహకులు

ఆశాజ్యోతి ఆదరణ ఆశ్రమం ప్రారంభం

వణుకూరు (పెనమలూరు): వణుకూరులో ఆశాజ్యోతి ఆదరణ సంస్థ ఆధ్వర్యంలో పిల్లలు, వృద్ధుల ఆశ్రమాన్ని సర్పంచ్ కోటా జేజిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాజ్యోతి ఆదరణ సంస్థ వారు పిల్లలు, వృద్ధులను ఆదుకోవటానికి ముందుకు రావడం చాలా సంతోషకరమన్నారు. పది మందికి మంచి చేయాలనే ఆలోచన కలిగినప్పుడే సమాజాభివృద్ధి జరుగుతుందన్నారు. వణుకూరులో ఆదరణ కేంద్రం నడుస్తుందని అందులో 40 మంది వృద్ధులు ఆశ్రయం పొందుతున్నారన్నారు. ఈ సందర్భంగా 22 మంది వృద్ధులకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యులు వణుకూరు సంతోషమ్మ, పంచాయతీ రాజ్ మట్టపూడి అనూష, సంస్థ నిర్వాహకుడు మండల చిన్నమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రతిభ కనబర్చిన ధనేకుల ఇంజనీరింగ్ విద్యార్థులు

ఐటీ నైపుణ్య పరీక్షలో ‘ధనేకుల’ విద్యార్థుల ప్రతిభ

గంగూరు (పెనమలూరు): నగరంలో జరిగిన ఐటీ నైపుణ్య పరీక్షలో గంగూరు ధనేకుల ఇంజనీరింగ్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. ఐఎన్ఎల్ఐటీ సంస్థ 4వ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన పరీక్షలో జిల్లాలోని 25 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 900 మంది విద్యార్థులు పాల్గొన్నారు. సీఎస్ఈ విభాగం 4వ సంవత్సరం విద్యార్థిని పి.అనూహ్య ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానంలో ఎన్.నాగనవ్య, కె.పృథ్వీ, జి.సాయితరుణ్, సిహెచ్.నాగమణిలు విజేతలుగా నిలిచారు. వీరు నగదు బహుమతులు అందుకున్నారు. ఈసీఈ విభాగానికి చెందిన ఎన్.రవిచంద్ర, ఎస్.ఎన్.మొహ్మద్, ఎన్.శ్రీదేదీప్య, వి.వెంకటశైలజ, జి.తేజస్విని ప్రతిభ కనబర్చడంతో కళాశాల ప్రిన్సిపాల్ కడియాల రవి ప్రశంసాపత్రాలు అందజేశారు. కళాశాల చైర్మన్ ధనేకుల ఠాగూర్, కార్యదర్శి ధనేకుల భవానీ ప్రసాద్, కె.శ్రీనివాస్, ఐటీ సంస్థ డైరెక్టర్ ఆర్.శివ తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేకాధికారి రమణా రెడ్డిని సత్కరిస్తున్న ఎంపీపీ రాజా, సిబ్బంది

సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి వేగవంతం

కంకిపాడు: ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మండల అభివృద్ధి వేగంగా జరుగుతుందని ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. స్వాతంత్ర్యం దినోత్సవంలో కలెక్టర్ నుంచి అవార్డులు అందుకున్న మండల ప్రత్యేకాధికారి వెంకట రమణారెడ్డి, కె.జె.నాగేశ్వరిలను, పామర్రు ఎంపీడీవో కార్యాలయానికి టైపుస్టుగా బదిలీ అయిన స్థానిక ఎంపీడీవో కార్యాలయ అటెండర్ సాంబశివరావును గురువారం ఘనంగా సత్కరించారు. డిప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్, ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకట రామకృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ దుర్గాప్రసాద్, గృహ నిర్మాణ శాఖ డీఈ రవికాంత్ పాల్గొన్నారు.

సామాజిక భవనానికి నిధులు మంజూరుపై హర్షం

కానూరు (పెనమలూరు రూరల్): అగ్నికుల క్షత్రియ సామాజిక భవన నిర్మాణానికి రూ.కోటి నిధులు మంజూరు చేసినందుకు ఏపీ పల్లవ సేన, నగర అగ్నికుల క్షత్రియ సంక్షేమ సంఘం నాయకులు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని పల్లవ సేన రాష్ట్ర అధ్యక్షుడు శివరామ్ నాయక్, నగర అగ్నికుల క్షత్రియ సంఘం అధ్యక్షుడు మోకా సురేష్‌లు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

ఆరు నెలల శిక్షణకు పెనమలూరు ఎంపీడీవో

పెనమలూరు: గ్రూప్ - 1కు ఎంపికైన పెనమలూరు ఎంపీడీవో విమాదేవి శ్రీకాళహస్తిలో సోమవారం నుంచి ఆరు నెలల పాటు జరిగే శిక్షణకు వెళ్తున్నారు. జిల్లాలో ముగ్గురు ఎంపీడీవోలు, రాష్ట్రంలో ఎనిమిది మంది ఈ శిక్షణకు ఎంపికయ్యారు. ఆరు నెలల శిక్షణ అనంతరం ఎవరికి కేటాయించిన మండలాల్లో వారు తిరిగి విధులకు హాజరయ్యే అవకాశం ఉంది. పెనమలూరుకు ఇన్‌చార్జి ఎంపీడీవోగా సూపరింటెండెంట్ రామచంద్రరావు నియమితులయ్యారు.

పది వేల ఆధిక్యంతో ‘భూమా’ విజయం ఖాయం

ఉయ్యూరు: నంద్యాల ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి పది వేల ఆధిక్యంతో విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్, టీడీపీ రాష్ట్రకార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు జోస్యం చెప్పారు. ఎమ్మెల్సీ నివాసంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. నంద్యాల ప్రజలు అభివృద్ధిని కోరుకుని టీడీపీకే ఓటు వేశారన్నారు. నియోజకవర్గంలో చరిత్రలో లేని విధంగా రూ.1200 కోట్లతో అభివృద్ధి జరిగిందన్నారు. నంద్యాల గత ఎన్నికల వరకు టీడీపీది కాకపోయినా ఈసారి టీడీపీకి మద్దతు పలికారన్నారు. జగన్నాథరావు మాట్లాడుతూ నంద్యాలలో అభివృద్ధికి, అరాచకానికి మధ్య ఎన్నిక జరిగిందన్నారు. కనకదుర్గ ఆలయ పాలకవర్గ సభ్యుడు పామర్తి శేఖర్, టీడీపీ యువజన నాయకుడు కాగిత కొండ, బత్తిన వెంకటదాసు, రాజులపాటి ఫణి తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, కొనకళ్ల జగన్నాథరావును సత్కరిస్తున్న పారా మెడికల్ అసోసియేషన్ నాయకులు

ఆర్ఎంపీలు, పీఎంపీల సేవలు ప్రశంసనీయం

ఉయ్యూరు: గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలందిస్తున్న ఆర్ఎంపీ, పీఎంపీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో గుర్తించి ఊరట కల్పించడం పట్ల టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కొనకళ్ల జగన్నాథరావు, ఎమ్మెల్సీ వై.వి.బి.రాజేంద్రప్రసాద్ హర్షం ప్రకటించారు. ఆర్ఎంపీలు, పీఎంపీలను గుర్తించి శిక్షణ ఇచ్చేందుకు ప్రభుత్వం జీవో జారీ చేయగా అందుకు కృషి చేసినందుకు జగన్నాథరావు, రాజేంద్రప్రసాద్‌ను అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గబ్బిట నాగ గోపాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీలు పేదలకు వైద్య సేవలందిస్తున్నారన్నారు. టీడీపీ యూత్ నాయకుడు కాగిత కొండ తదితరులు పాల్గొన్నారు.

అక్షరలో ఎకో ఫ్రెండ్లీ వినాయక



కానూరు (పెనమలూరు రూరల్): వినాయక చవితిని పురస్కరించుకుని కానూరు అక్షర పాఠశాలలో ఎకో ఫ్రెండ్లీ వినాయక పేరిట విద్యార్థుల తల్లిదండ్రులకు గురువారం పోటీలు నిర్వహించారు. మట్టి, గోధుమ, మైదా పిండి, పసుపు, వినియోగించి రంగుల కోసం బీట్ రూట్, మందారాకులను ఉపయోగించి వినాయకుని ప్రతిమలు తయారు చేశారు. ప్రతిమను అద్భుతంగా తయారు చేసిన సుష్మకు ప్రథమ, అనితకు ద్వితీయ, పార్వతికి తృతీయ బహుమతులను ప్రిన్సిపాల్ కాకర్ల శారద అందజేశారు.

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు

పెనమలూరు: వివిధ కార్పొరేషన్ల నుంచి వ్యక్తిగత రుణాల మంజూరుకు ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్, కాపు వర్గాల వారు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. మొదటి రోజు జరిగిన ఇంటర్వ్యూలకు పెనమలూరు, గోసాల, గంగూరు, చోడవరం, వణుకూరు గ్రామాల నుంచి 600 మంది హాజరైనట్లు అధికారులు తెలిపారు. కార్పొరేషన్ అధికారులు ఇంటర్వ్యూలు చేసి దరఖాస్తుదారుల సర్టిఫికెట్లు, ఆధార్, పాన్ కార్డు, బ్యాంక్ అకౌంట్‌లు తీసుకున్నారు. రుణాలు మంజూరుకు అర్హత కలిగిన వారి పేర్లు త్వరలో ప్రకటిస్తామన్నారు.

రేపు మళ్లీ ఇంటర్వ్యూలు

పోరంకి, కానూరు, యనమలకుదురు, పెదపులిపాక, తాడిగడప గ్రామాల దరఖాస్తుదారులకు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నారు.

కంకిపాడులో 320 మంది హాజరు

కంకిపాడు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో కార్పొరేషన్ రుణాల మంజూరుకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఈవో కృష్ణమోహన్ మాట్లాడుతూ మండలంలో మొత్తం 18 బ్యాంకులు సుమారు 320 మందికి రుణాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆంధ్రా బ్యాంకుల్లో రుణాలకు ఎక్కువ మంది దరఖాస్తు చేశారన్నారు. ఆయా బ్యాంకుల్లో ఒక్కో కార్పొరేషన్‌కు కేవలం ఐదు లేదా ఆరుగురికి మాత్రమే రుణాలు అందిస్తారన్నారు. దరఖాస్తుదారులకు ఏ బ్యాంకు అనుకూలంగా ఉందో తెలుసుకోవాలన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో వేమూరి వెంకట రామకృష్ణ, ఈవోఆర్డీ దివాకర్, వివిధ బ్యాంకుల మేనేజర్లు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ సీఈవో ఎం.కృష్ణమోహన్

రెవెన్యూ సేవలు చేరువ చేసేందుకే...!

ఈడుపుగల్లు (కంకిపాడు): రెవెన్యూ సేవలను ప్రజలకు చేరువ చేసేందుకు ప్రభుత్వం మీ ఇంటికి - మీ భూమి గ్రామ సభలు నిర్వహిస్తుందని ఎంపీపీ దేవినేని రాజా అన్నారు. ఈడుపుగల్లులో గురువారం గ్రామ సభ జరిగింది. సర్పంచ్ షేక్ మాబు సుభాని, ఎంపీటీసీ సభ్యురాలు అనుమోలు ఝాన్సీ లక్ష్మి, తహసీల్దార్ ఎల్లా రావు, డిప్యూటీ తహసీల్దార్ దుర్గాప్రసాద్, వీఆర్వో నరసింహారావు తదితరులు పాల్గొన్నారు. **జగన్నాథపురం లో...** జరిగిన మీ ఇంటికి మీ భూమి కార్యక్రమానికి సర్పంచ్ నాదెళ్ల శ్రీదేవి హాజర య్యారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సుదిమళ్ల రవీంద్ర, టీడీపీ నాయకులు నాదెళ్ల వెంకటేశ్వరరావు, మేకల నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ఉయ్యూరులో భారీ వర్షం

ఉయ్యూరు: పట్టణంలో గురువారం కురిసిన భారీ వర్షానికి పల్లపు ప్రాంతాల్లో నీరు నిలిచి స్థానికులు అసౌకర్యానికి గురయ్యారు. మధ్యాహ్నం ఆకాశంలో మేఘాలు కమ్మి గంటసేపు విరామం లేకుండా వర్షం కురిసింది. ఈ వర్షం పంటలకు ఎంతో మేలు చేస్తుందని రైతులు సంతోషం వ్యక్తం చేశారు.



వినాయకుడి పందిళ్లను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు

వినాయక చవితికి సర్వం సిద్ధం

కంకిపాడు: మండలంలోని వివిధ గ్రామాల్లో వినాయక చవితికి ఏర్పాట్లు పూర్తయ్యాయి. కంకిపాడు గౌరీ శంకర్ టింబర్ డిపో వద్ద, జడ్పీ హైస్కూల్, చిన్న ఆంజనేయ స్వామి ఆలయం వద్ద, లాకు రోడ్డులోని చింత చెట్టు సెంటర్‌తో పాటు వివిధ గ్రామాల్లో సుమారు 40 విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారు. పందిళ్లు, విద్యుద్దీపాల ఏర్పాట్లు చేశారు. పోలీసులు సైతం విస్తృతంగా పర్యటిస్తున్నారు. అనుమతులు లేకుండా విగ్రహాలు ఏర్పాటు చేయ కూడదని హెచ్చరికలు జారీ చేశారు.

మట్టి విగ్రహాల ఏర్పాటుకు పెరిగిన ప్రోత్సాహం

మట్టి వినాయకుడి విగ్రహాల ఏర్పాటుపై ప్రోత్సాహం పెరిగింది. గతంలో సింథటిక్, ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను వినియోగించే వారు. ఈ విగ్రహాలను నిమజ్జనం చేసిన తరువాత నీటిలో కరిగిపోకుండా నీరు కలుషితమవుతుంది. పర్యావరణానికి విఘాతం కలుగుతుంది. దీంతో మట్టి వినాయకుడి విగ్రహాల వినియోగంపై ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలు విస్తృత ప్రచారం నిర్వహించాయి. యార్లగడ్డ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ యార్లగడ్డ వెంకట్రావు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మూడు మండలాల్లో సుమారు 20 వేలకు పైగా మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు.


సాటి లేని మట్టి విగ్రహాలు: తుమ్మలపల్లి హరికృష్ణ, స్వచ్ఛ భారత్ సమన్వయకర్త



మట్టి విగ్రహాల వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. నిమజ్జనం చేసేందుకు నీటి అవసరం లేదు. ఇంటి పరిసరాల్లో మట్టి వినాయకుడిని నిమజ్జనం చేసుకోవచ్చు. ఇలా చేస్తే పర్యావరణాన్ని కాపాడిన వారవుతారు.

నిబంధనలు కచ్చితంగా పాటించాలి

చవితి నిర్వాహకులతో మాట్లాడుతున్న సీఐ సత్యనారాయణ



ఉయ్యూరు: వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించే వారు నిబంధనలు కచ్చితంగా పాటించాలని సీఐ సత్యనారాయణ అన్నారు. సర్కిల్ పరిధిలోని ఉయ్యూరు, పమిడిముక్కల, తోట్లవల్లూరు మండలాల్లో వినాయక చవితి నవరాత్రులు నిర్వహించే కమిటీల ప్రతినిధులతో గురువారం సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా కమిటీ బాధ్యత వహించాన్నారు. ఎస్సైలు రాంబాబు, రమేష్, రామారావు, విద్యుత్, అగ్నిమాపక శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే డైరీ



ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ శుక్రవారం నగరంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

ఎమ్మెల్సీ డైరీ



ఎమ్మెల్సీ వెంకన్న శుక్రవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ప్రజలకు కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

లంబోదరా.. మనోహరా..



పసుపుతో కుశాల్ చేసిన గౌరీపుత్రుడు



యూకేజీ విద్యార్థిని రోషిత చేసిన మట్టి వినాయకుడు



మైదా పిండి, పువ్వులతో సిద్ధివినాయకుడ్ని తయారు చేసిన రాధాకృష్ణ (మూడో తరగతి)



గోధుమ పిండితో ప్రతిమను చేసిన యూకేజీ విద్యార్థిని వాసల్య



శాకంబర వినాయకుడితో మౌనిక (ఏడో తరగతి)



మైదా గణేష్‌తో భవ్యశ్రీ (ఒకటో తరగతి)

పండ్లు, కూరగాయలు, పిండి, మట్టితో వివిధ రకాలుగా వినాయకుడి ప్రతిమలను సాయిశ్రీ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఆవిష్కరించారు. మట్టి ప్రతిమలను పూజించి పర్యావరణాన్ని కాపాడదామని పిలుపునిచ్చారు. చవితి వేడుకల్లో మట్టి ప్రతిమలనే వాడాలంటూ గురువారం పాఠశాల విద్యార్థులు ప్రదర్శన నిర్వహించారు. రసాయనాలు, రంగులు, హానికర పదార్థాలతో తయారుచేసే భారీ వినాయక ప్రతిమల కారణంగా పర్యావరణానికి ఏర్పడే నష్టాలను విద్యార్థులు స్థానికులు, వారి తల్లిదండ్రులకు వివరించారు. స్కూల్ కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ రాము మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం మట్టి బొమ్మలను పూజించాలన్నారు. వివిధ రకాల రసాయనాలు, రంగులతో చేసిన బొమ్మలు వినియోగిస్తే పర్యావరణం కాలుష్యమవుతుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్థానికులు పాల్గొన్నారు.

-చిట్టినగర్




పిండి గణపతి

పండ్లు, కూరగాయలు, పిండి వినాయకుళ్లను చూద్దాం రారండోయ్











ఒకే టీకాతో రెండు వ్యాధుల నివారణ



మల్లికార్జునపేటలో బాలుడికి టీకా వేస్తున్న సిబ్బంది

వన్‌టౌన్ : ఒకే టీకాతో రెండు వ్యాధులు తట్టు, రుబెల్లాలను నివారిద్దామని 25వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు అన్నారు. మల్లికార్జునపేటలోని అడపా రాములు స్కూల్లో గురువారం 15 ఏళ్లలోపు విద్యార్థినీ, విద్యార్థులకు తట్టు, రుబెల్లా వ్యాధుల నివారణకు టీకాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు పి.కిషోర్, గోలి శ్రీనివాసరావు, టి.శంకర్ పాల్గొన్నారు.

సమయాన్ని సద్వినియోగం చేసుకోండి



స్టడీ మెటీరియల్ ఇస్తున్న నిర్వాహకులు

విద్యాధరపురం : టెన్త్ విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, రాబోయే ఆరు నెలలు బాగా శ్రమించి సత్ఫలితాలు సాధించాలని డీఎస్ఎంసీ హైస్కూల్ హెచ్ఎం ఎ.జానకిరాణి అన్నారు. ట్రిపుల్ఎక్స్ సబ్బుల అధినేత ఎ.మాణిక్యవేర్ కుమారుడు, సినీనటుడు ఈ పర్విన్ రాజ్ పుట్టిన రోజు సందర్భంగా హైస్కూల్లో టెన్త్ విద్యార్థులకు స్టడీమెటీరియల్‌ను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త, వాసవి క్లబ్ భవానీపురం కార్యవర్గ సభ్యుడు వక్కలగడ్డ వెంకట శ్రీనివాసరావు, ఎస్.వి.ప్రసాద్, నాగ అనసూయ, జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు కథలు, పద్యాల పోటీలు

సత్యనారాయణపురం : చిత్తరంజన్ శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 4,5 తరగతుల బాలబాలికలకు పద్యాలు, నాట్యం, కథలు, జానపదం, 6,7 తరగతి విద్యార్థులకు నీతి కథలు, రైటింగ్ అండ్ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలను మండల స్థాయి పోటీలకు పంపిస్తామని గ్రంథాలయాధికారి కె.పద్మావతి తెలిపారు. పోటీలకు కేంద్రీయ విద్యాలయం, టీవీఆర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

కాస్త వర్షం కురిస్తేనే..



ఎర్రకట్టపై మలుపులో వర్షం నీరు

పాతరాజరాజేశ్వరి పేట : ఇటీవల కురుస్తున్న వానలకు ఎర్రకట్ట రోడ్డుపై నీళ్లు నిలుస్తున్నాయి. కాస్త వాన కురిసినా చాలు ఎర్రకట్ట రోడ్డుపై వాహనచోదకులకు కష్టాలే. అసలే ఎర్రకట్ట రోడ్డు వెడల్పు తక్కువగా ఉంటుంది. దీనికి తోడు రోడ్డులోని ఓ మలుపులో వర్షం నీరు నిలిచిపోయింది. పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు వెళ్లినప్పుడు నీళ్లు చింది పాదచారులపై పడుతున్నాయి.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత



చెక్కు ఇస్తున్న ఎమ్మెల్యే జలీల్‌ఖాన్



చెక్కు అందజేస్తున్న రవీంద్ర

వన్‌టౌన్ : ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ పాతబస్తీలోని తన కార్యాలయంలో గురువారం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను బాధితులకు అందజేశారు. లంబాడీపేట ముక్క అప్పారావు వీధికి చెందిన తాజునోతు గౌరి అనారోగ్యానికి గురవ్వగా, ఆమెకు మెరుగైన వైద్యం కోసం రూ.1,15,846, పాతబస్తీ గులాబ్‌చాంద్ వీధికి చెందిన వెంకటేశ్వరరావుకు రూ.55,000 చెక్కులను అందజేశారు.

● ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న కార్యాలయంలో భవానీపురానికి చెందిన మాల్యాద్రికి రూ.40,000 చెక్కును కార్యాలయం ఇన్‌చార్జి కె.రవీంద్ర అందజేశారు.

తెల్లవార్లూ మంటలు.. ఇబ్బందిపడ్డ అగ్నిమాపక సిబ్బంది

వన్‌టౌన్ : పాతబస్తీలో బుధవారం రాత్రి ఎలక్ట్రికల్ పరికరాల షాపు, గోడౌన్లలో జరిగిన అగ్ని ప్రమాదంలో తెల్లవారు మంటలు వ్యాపించాయి. ఘటన ప్రదేశం ఇరుకుగా ఉండటంతో వెళ్లటానికి అగ్నిమాపక సిబ్బంది అనేక ఇబ్బందులు పడ్డారు. పాతబస్తీ ఇమామ్ పంజా వీధిలో మహావీర్ దుగ్రషకు చెందిన లక్ష్మి మార్కెటింగ్ పేరుతో నిర్వహిస్తున్న మిక్సీలు, కుక్కర్లు హోల్‌సేల్ దుకాణం, గోడౌన్లు అగ్ని ప్రమాదానికి గురయ్యాయి. విషయం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు నాలుగు అగ్నిమాపక వాహనాలను రంగంలోకి దింపి మంటలను ఆర్పడానికి ప్రయత్నించారు. వారు అక్కడకు రావడానికి ఇబ్బందులు పడ్డారు. గురువారం ఉదయం మంటలను పూర్తిగా ఆర్పివేశారు. అయితే అగ్నిమాపక వాహనాల నుంచి వాటర్ తాకిడికి రెండవ అంతస్తు రేకుల శ్లాబు కూలిపోయింది.

'చవితి'కి సర్వం సిద్ధం

వన్‌టౌన్/చిట్టినగర్ : పాతబస్తీలో చవితి సందడి ప్రారంభమైంది. వాడవాడలా ఏర్పాటు చేసిన చవితి పందిళ్లను, వినాయకుని దేవాలయాలకు రంగులు అద్ది విద్యుత్ దీపాలతో అలంకరించారు. కొత్తపేట, వించిపేట, చిట్టినగర్, కె.ఎల్.నగర్, లంబాడీపేట తదితర ప్రాంతాల్లో యువకులు భారీ ఎత్తున పందిళ్లను వేసి విగ్రహాలను ఏర్పాటు చేశారు. 9 నుంచి 16 రోజుల పాటు పండుగను నిర్వహించనున్నారు. శుక్రవారం పండుగను పురస్కరించుకొని చిట్టినగర్, సర్కిల్-1 కార్యాలయం ఎదుట, నెహ్రూబొమ్మసెంటర్ తదితర ప్రధాన కూడళ్లు కిటకిటలాడాయి. పలు కూడళ్లలో, స్కూళ్లలో ఉచితంగా మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు.

ముస్తాబైన చవితి పందిళ్లు

విద్యాధరపురం, భవానీపురంలో వినాయక చవితి పందిళ్లు గురువారం సాయంత్రానికి ముస్తాబయ్యాయి. కందుల వారి వీధి, పులిపాటి వారి వీధి, పూలబావిరోడ్లు, కె.టి.రోడ్డు, మెయిన్ రోడ్డు, శివాలయం వీధి, భావనారాయణ వీధి రామ్ గోపాల్ వీధి, చల్లంరాజు వీధి, తాటాకుల వారి వీధి, బ్రాహ్మ


కొత్తపేట ఉమాపుత్ర దేవాలయం ముస్తాబు

ణవీధి, కొత్తపేట, వస్త్రలత ప్రాంగణం, తారాపేట తదితర ప్రాంతాల్లో పందిళ్లను అలంకరించారు. విద్యాధరపురం కామ కోటినగర్, ఆర్టీసీ వర్క్‌షాప్ రోడ్డు, భవానీపురం తదితర ప్రాంతాల్లో పండుగకు సర్వం సిద్ధం చేశారు.

● **కబేళా :** న్యూహెచ్‌బీ కాలనీ మందా కనకమహాలక్ష్మి భక్త బృందం, మిథిలానగర్ ఓనర్స్ అసోసియేషన్, ఏకలవ్యనగర్‌లో ఫ్రెండ్స్ సర్కిల్, విద్యాధరపురం లేబర్


నన్నేసాహెబ్ వీధిలో పందిరి

కాలనీ, ఊర్మిళానగర్, కబేళా సెంటర్, బ్రహ్మయ్య కాలనీ తదితర ప్రాంతాల్లో చవితి పందిళ్లు ముస్తాబయ్యాయి. సితారసెంటర్, కబేళా సెంటర్, చర్చిసెంటర్, హెచ్‌బీకాలనీ, అప్నా బజార్, విద్యాధరపురం చెరువు సెంటర్‌లో పూజా సామగ్రిని కొనుగోలు చేయటానికి ప్రజలు రోడ్డు వద్దకు రావడంతో ఎంతో సందడి నెలకొంది.


వీరాంజనేయ మార్కెట్‌లో


ప్రధాన కూడళ్లలో పూజాపత్రిక విక్రయం


వీరాంజనేయ మార్కెట్‌కు విద్యుత్ అలంకరణ

గోతుల రోడ్లపై అవస్థలు


గోతులు పడిన పప్పులమిల్లు రోడ్డు

అడుగడుగునా గోతులతో రోడ్లు అధ్వానంగా కనిపిస్తున్నాయి. కేదారేశ్వరపేట, పెజ్జోనిపేట పప్పులమిల్లు రోడ్డు, పూర్ణానందంపేట విక్రమ్ హోటల్ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నాయి. కంకర పైకి తేలి కనిపిస్తోంది. ఈ


విక్రమ్ హోటల్ రోడ్డులో..

రోడ్లు నిర్మించి ఏడాది గడవక ముందే అధ్వానంగా మారడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొన్నిచోట్ల వివిధ పనుల నిమిత్తం తవ్వడం, కొన్నిచోట్ల నాణ్యత లోపించింది. అధికారులు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

-పాతరాజరాజేశ్వరి పేట

వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం

అజిత్‌సింగ్‌నగర్ : గొలగమూడి వెంకయ్యస్వామి నాలుగో ఆరాధన మహోత్సవాలు అజిత్‌సింగ్‌నగర్ పైపులరోడ్డు సెంటర్‌లో గురువారం కనులపండువగా జరిగాయి. ఉదయం స్వామికి దీపారాధన, హారతితో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం మహా అన్నసంతర్పణతో ముగిశాయి. జక్కంపూడి సర్పంచ్ కొమ్ము రవి, రియల్టర్లు పెరుమాళ్ల గుర్నాథం, అలంపూరు విజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు.

మట్టి వినాయక విగ్రహాలే మేలోయ్


మట్టి ప్రతిమ అందజేస్తున్న హెచ్‌ఎం శ్రీనివాసరావు

వన్‌టౌన్ : మట్టి వినాయక ప్రతిమలను పూజించి పర్యావరణ పరిరక్షణకు నాంది పలుకుదామని కొత్తపేట ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కంచర్ల శ్రీనివాసరావు అన్నారు. పాఠశాల ఎనిమిదవ ఆంధ్ర ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ అధికారి బి.బ్రహ్మేశ్వరరావు పర్యవేక్షణలో ఎన్‌సీసీ విద్యార్థులు గురువారం వినాయక మట్టి ప్రతిమల పంపిణీ, పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, రసాయనాలతో తయారు చేసిన వినాయక విగ్రహాలు, ప్రతిమలను పూజించవద్దన్నారు. వాటిని నీటిలో నిమజ్జనం చేస్తే కాలుష్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.ఆనంద్‌కుమార్, కుంచం శ్రీనివాస్, జి.పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు..

చిట్టినగర్ : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మట్టి వినాయక విగ్రహాలనే పూజించాలని పద్మశాలీయ యువజన సేవా సంఘం అధ్యక్షుడు అవ్వారు శ్రీనివాసరావు (బుల్లిబ్బాయి) అన్నారు. సంఘం ఆధ్వర్యాన గురువారం చిట్టినగర్ కలరా ఆస్పత్రి ప్రాంతంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ మూడేళ్లు సంఘం ఆధ్వర్యాన వినాయక మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్నామన్నారు. మట్టి విగ్రహాలు వినియోగిస్తే జలకలుషితం కాదని తెలిపారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి మంద్రు శ్రీనివాసరావు, కోశాధికారి బండి లక్ష్మణరావు,


కేటీ రోడ్డులో..


విగ్రహాలను పంపిణీ చేస్తున్న అవ్వారు శ్రీనివాసరావు

తదితరులు పాల్గొన్నారు.

● వెల్లంపల్లి యూత్ ఆధ్వర్యాన గురువారం వీరాంజనేయ మార్కెట్, కేటీరోడ్డులో వినాయకుని మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో 30వ డివిజన్ వైసీపీ అధ్యక్షుడు వెన్నం రజనీకుమార్, 31వ డివిజన్ అధ్యక్షుడు కూరకుల నాగ, కనిశెట్టి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

● **కబేళా :** భవానీపురం హెచ్‌బీ కాలనీ రామాలయం వద్ద తిరుపతి సురేష్ ఆధ్వర్యాన పారిశ్రామికవేత్త కోగంటి సత్యం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టి.భ్యాగరాజు, యువత పాల్గొన్నారు.



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు శుక్రవారం వినాయక చవితి వేడుకల్లో పాల్గొటారు. సాయంత్రం కాకినాడ వెళ్తారు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శుక్రవారం పలు కార్య క్రమాల్లో పాల్గొంటారు. అనంతరం ఆయన కార్యాలయంలో అందుబాటులో ఉంటారు.

జయ..జయ.. మట్టి వినాయకా..



మట్టి ప్రతిమలు పంపిణీ చేస్తున్న నరసాపురం ఎంపీ గోకరాజు, కార్పొరేటర్ బాలస్వామి

విజయవాడ సెంట్రల్ : వాతావరణ కాలుష్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు అన్నారు. భద్రత-బాధ్యత ఫౌండేషన్ ఆధ్వర్యాన గురువారం గవర్నర్‌పేటలోని రైతుబజారు వద్ద మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణానికి ప్రమాదం పొంచి ఉందని, ప్లాస్టిక్, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడకంతో పర్యావరణం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు. భవిష్యత్తు తరాలకు ఆరోగ్య వంతమైన సమాజాన్ని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మట్టి విగ్రహాలను పూజించేలా ప్రజల్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత స్వచ్ఛంద సంస్థలపై, ప్రభుత్వ ఏజెన్సీలపై ఉందన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు, 21వ డివిజన్ కార్పొరేటర్ నెల్లిబండ్ల బాలస్వామి, ఫౌండేషన్ కన్వీనర్ సింగలూరి శ్రీనివాసరావు, సభ్యులు బడే ధర్మారావు, గోపాలదాసు సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

● మట్టి వినాయకుడినే పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని సీపే విద్యా సంస్థ మాస్టర్‌మైండ్స్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాస్ (కెఎస్ఎన్) కోరారు. వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుల విగ్రహాలనే పూజించాలని కోరుతూ ఆ సంస్థ విద్యార్థులు గురువారం విజయ టాకీస్ సెంటర్ నుంచి బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

● **అజిత్‌సింగ్‌నగర్ :** పర్యావరణాన్ని కాపాడుకుందాం..మట్టి వినాయక విగ్రహాలను పూజిద్దాం నినాదంతో క్షత్రియ యువజన సంఘం గురువారం బుడమేరు వంతెన సెంటర్‌లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం ఎదుట మహిళలకు మట్టి వినాయకుడి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేసింది. విజయకృష్ణ సూపర్‌బజార్ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు పాల్గొన్నారు.



అల్లూరి సీతారామరాజు వంతెన వద్ద

● **పాయకాపురం :** వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఫ్యూచర్ వింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యాన గురువారం మట్టి వినాయకుడి ప్రతిమల పంపిణీ చేశారు. పైపులరోడ్డులో జరిగిన కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పరసా ఆదిశేషు, వైసీపీ నగర అధికార ప్రతినిధి బీహెచ్ఎస్‌వీ జానారెడ్డి 600 మట్టి ప్రతిమలను అందజేశారు. ఆదిశేషు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాల వాడకంపై ప్రజలను చైతన్య పరుస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నేతలు ఎస్‌కే బాజీ, తేలుకుట్ల వెంకట్, ఫౌండేషన్ సభ్యులు డెన్నిస్, భాను పాల్గొన్నారు.



మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు ర్యాలీ

● **మధురానగర్:** పర్యావరణ సమతుల్యత దెబ్బ తినకుండా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకుడినే పూజించాలని ఫ్రెండ్స్ సేవా సమితి ప్రతినిధులు అక్బర్, అన్వర్ అన్నారు. చవితి పురస్కరించుకుని మధురానగర్ మెయిన్ రోడ్డులో గురువారం సాయంత్రం మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేశారు.

● మధురానగర్ రవీంద్రభారతి పాఠశాలలో వినాయచవితి పండగ ప్రాశస్త్యాన్ని పాఠశాల ఏవో పద్మ విద్యార్థులకు తెలిపారు. వినాయక చవితి అంతే ప్రకృతిని ఆరాధించడమని చెప్పారు. పండగ రోజు ప్రతి విద్యార్థి తమ ఇంట్లో మట్టి విగ్రహాలను పూజించేలా తల్లిదండ్రులను ఒప్పించాలని సూచించారు.



మధురానగర్‌లో..



రవీంద్రభారతి పాఠశాలలో..



మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్న ఫ్యూచర్ వింగ్ ఫౌండేషన్ సభ్యులు, జానారెడ్డి

● వెంకయ్యస్వామి ఆరాధనోత్సవం



వెంకయ్య స్వామికి పూజలు

అజిత్‌సింగ్‌నగర్ : గొలగమూడి వెంకయ్యస్వామి నాలుగో ఆరాధన మహోత్సవాలు అజిత్‌సింగ్‌నగర్ పైపులరోడ్డు సెంటర్‌లో గురువారం కనులపండువగా జరిగాయి. ఉదయం స్వామికి దీపారాధన, హారతితో ప్రారంభమైన పూజా కార్యక్రమాలు మధ్యాహ్నం మహాఅన్నసంతర్పణతో ముగిశాయి. జక్కంపూడి సర్పంచ్ కొమ్ము రవి, రియల్టర్లు పెరుమాళ్ల గుర్నాథం, అలంపూరు విజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. ఏర్పాట్లను ఆర్గనైజర్ అలంపూరు ప్రసాద్ పర్యవేక్షించారు.

చెత్త ఎక్కడ వేయాలో..

సత్యనారాయణపురం : ఆంధ్రరత్న పార్కు వద్ద ఏర్పాటు చేసిన డంపర్‌బిన్లలో చెత్తను నిత్యం తొలగించడం లేదు. చెత్తను ఎక్కడ వేయాలో తెలియక సిబ్బంది తోపుడు బళ్లను రోడ్డు వెంట నిలిపారు. డంపర్‌బిన్ల నుంచి చెత్త బయట పడుతుండటంతో ఆవులు వాటిని చిందరవందర చేస్తున్నాయి. ఆహ్లాదం కోసం పార్కుకు వచ్చేవారికి చెత్త నుంచి వచ్చే దుర్వాసనతో ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి నిత్యం ఇక్కడ డంపర్‌బిన్లలో చెత్తను తొలిగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



ఆంధ్రరత్న పార్కు వద్ద చెత్తాచెదారం

కాస్త వర్షం కురిస్తేనే..

పాతరాజరాజేశ్వరి పేట : ఇటీవల కురుస్తున్న వానలకు ఎర్రకట్ట రోడ్డుపై నీళ్లు నిలుస్తున్నాయి. కాస్త వాన కురిసినా చాలు ఎర్రకట్ట రోడ్డుపై వాహనచోదకులకు కష్టాలే. అసలే ఎర్రకట్ట రోడ్డు వెడల్పు తక్కువగా ఉంటుంది. దీనికి తోడు రోడ్డులోని ఓ మలుపులో వర్షం నీరు నిలిచిపోయింది. పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు వెళ్లినప్పుడు నీళ్లు చింది పాదచారులపై పడుతున్నాయి.



చవితి వేడుకలకు సర్వం సిద్ధం



రాజీవ్‌నగర్‌లోని నీలంపాటి అమ్మవారి ఆలయంలో చవితి ఏర్పాట్లు



క్రేన్‌లో తీసుకొస్తున్న వినాయక విగ్రహం



కండ్రిక కాలనీలో..

పాయకాపురం : నగర శివారు ప్రాంతాలు చవితి వేడుకలకు సర్వం సిద్ధమయ్యాయి. పాయకాపురం పరిసరాల్లో వాడవాడలా చవితి పందిళ్లు వేసి సందడి చేస్తున్నారు. వారంముందు నుంచే ఆలయ కమిటీలు, భక్తబృందాలు చవితి వేడుకల్లో నిమగ్నమయ్యాయి. ప్రకాష్‌నగర్, రాజీవ్‌నగర్, కండ్రికకాలనీ, శాంతీనగర్, వాంబేకాలనీ, ఎల్‌బీఎస్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఈ ఏడాది 90వరకు వినాయకవితి పందిళ్లు ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే 75 మంది వరకు పోలీస్, ఫైర్ అధికారుల అనుమతులు లభించగా మిగిలిన వాటికి అనుమతులు రావాల్సి ఉంది. నున్న రోడ్డులోని మ్యాంగో మార్కెట్ నుంచి వందల సంఖ్యలో వినాయక విగ్రహాలు జిల్లాలోని పలు ప్రాంతాలకు తరలుతున్నాయి. దీంతో నూజివీడు రహదారి సందడిగా కనిపిస్తోంది.

నిర్వాహకులూ.. నిబంధనలు పాటించండి

సత్యనారాయణపురం/అజిత్‌సింగ్‌నగర్ : వినాయక చవితి ఉత్సవాల్లో నిబంధనలు పాటించాలని పందిళ్ల నిర్వాహకులకు ఏసీపీ వి.వి. నాయుడు హెచ్చరించారు. సత్యనారాయణపురం పీఎస్‌లో గురువారం పందిళ్ల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ అనుమతి తీసుకొన్న వారే చవితి పందిరి వేయాలన్నారు. లౌడ్‌స్పీకర్లతో శబ్ధకాలుష్యం కలిగించవద్దన్నారు. పెద్దశబ్దం పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. పందిరి వద్ద రాత్రిసమయంలో తప్పకుండా కాపలా ఉండాలన్నారు. 100మంది నిర్వాహకులు పాల్గొన్నారు. సీఐ సత్యనారాయణ మాట్లాడుతూ నిర్వాహకులు కార్పొరేషన్, ఫైర్, విద్యుత్, పోలీస్‌తో పాటు ప్రయివేటు స్థలమైతే వాటి యజమాని అనుమతి తీసుకోవాలన్నారు. నిమజ్జన సమయంలో గొడవలు జరగకుండా చూసుకోవాలన్నారు. సమావేశంలో ఎస్సైలు, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



గణేష్ ఉత్సవాల నిర్వహణకు ముందుకొచ్చిన ముస్లిం యువకులను అభినందిస్తున్న సీఐ



మాట్లాడుతున్న ఏసీపీ వి.వి.నాయుడు, పక్కన సీఐ సత్యనారాయణ

మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలి

వినాయక చవితి ఉత్సవాలు మతసామరస్యానికి ప్రతీకగా నిలవాలని అజిత్‌సింగ్‌నగర్ ఇన్‌చార్జ్ సీఐ ఎం.సత్యనారాయణ అన్నారు. స్టేషన్ పరిధిలోని చవితి ఉత్సవ కమిటీ నిర్వాహకులతో గురువారం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంలో సింగ్‌నగర్ జెండా చెట్టు సెంటర్‌లో చవితి ఉత్సవాల నిర్వహణకు ముస్లిం యువకులు అనుమతి తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేసిన సీఐ, వీరిని ఆదర్శంగా తీసుకుని, అందరు కలసి మెలసి ఉండాలని కోరుతూ వారిని అభినందించారు.

విద్యార్థులకు కథలు, పద్యాల పోటీలు

సత్యనారాయణపురం : చిత్తరంజన్ శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 4,5 తరగతుల బాలబాలికలకు పద్యాలు, నాట్యం, కథలు, జానపదం, 6,7 తరగతి విద్యార్థులకు నీతి కథలు, రైటింగ్ అండ్ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలను మండల స్థాయి పోటీలకు పంపిస్తామని గ్రంథాలయాధికారి కె.పద్మావతి తెలిపారు. పోటీలకు కేంద్రీయ విద్యాలయం, టీవీఆర్ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

టీడీపీ నేతలపై చర్యలు తీసుకోండి

● **వైసీపీ**

పాయకాపురం : ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో టీడీపీ నేతలు అలజడి సృష్టిస్తున్నారని, నంద్యాలలో తుపాకులు, కత్తులతో అరాచకానికి పాల్పడిన ఆ పార్టీ నేత అభిరుచి మధుపై చర్యలు తీసుకోవాలని వైసీపీ సెంట్రల్ నియోజకవర్గం నేతలు డిమాండ్ చేశారు. పాయకాపురంలోని వైసీపీ కార్యాలయంలో గురువారం ఆ పార్టీ నేతలు విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు.

ఆ పార్టీ నగర అధికార ప్రతినిధి బీహెచ్‌ఎస్‌వీ జానారెడ్డి మాట్లాడుతూ శిల్పా చక్రపాణిపై టీడీపీ నేతలు దాడులకు దిగడం చూస్తుంటే పాలకులు రాష్ట్రంలో రౌడీ పాలనకు తెరతీసినట్టు కనిపిస్తోందన్నారు. పోలీసులు యంత్రాంగం వత్తిడికి లొంగకుండా గూండాగిరికి పాల్పడిన మధుపై చర్యలు తీసుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు, బల్లం కిశోర్, ఉదయ్‌శంకర్ తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఆస్తుల స్వాహాకు ప్రభుత్వం కుట్ర

● **సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్**



మాట్లాడుతున్న దోనేపూడి శంకర్

అజిత్‌సింగ్‌నగర్ : అగ్రిగోల్డ్ ఆస్తులను వేలం వేసి, బాధితులకు న్యాయం చేయాలని న్యాయస్థానం ఆదేశించినా ప్రభుత్వం బినామీ పేర్లతో వాటిని స్వాహా చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతోందని సీపీఐ నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ ఆరోపించారు. అజిత్‌సింగ్‌నగర్ కృష్ణాహోటల్ సెంటర్‌లోని సీపీఐ కార్యాలయంలో గురువారం జరిగిన బాదితుల సమావేశంలో శంకర్ మాట్లాడారు. న్యాయం కోసం బాధితులు పోరాటాలకు సిద్ధం కావాలని, ఈ నెల 22న నగరానికి వస్తున్న అగ్రిగోల్డ్ బాధితుల బస్సుయాత్రకు ఘన స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నేతలు కె.వి. భాస్కరరావు, కె. రామరాజు (రాము), స్థానిక నేతలు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్నాం...

- బర్మాకాలనీ వాసులకు వినాయకచవితి కానుకగా ఇళ్ల పట్టాల పంపిణీ
- 2003 మార్కెట్ ధర ఆధారంగా రిజిస్ట్రేషన్లు
- సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు



జీవో చూపుతున్న ఎమ్మెల్యే ఉమా

అజిత్‌సింగ్‌నగర్ : మాట నిలబెట్టుకున్నామని పాయకాపురం పరిధిలోని బర్మాకాలనీ వాసులకు వినాయకచవితి పండగ కానుకగా ఇళ్ల పట్టాలు అందజేసేందుకు టీడీపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 2003 మార్కెట్ ధర ఆధారంగానే గజానికి రూ.350కే రిజిస్ట్రేషన్లు చేసేందుకు ప్రభుత్వం జీవో 372 విడుదల చేసిందంటూ హర్షం వ్యక్తం చేశారు. అజిత్‌సింగ్‌నగర్ సెంట్రల్ టీడీపీ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 1979లో బర్మా నుంచి తరలి వచ్చిన వలస కుటుంబాలకు అప్పటి ప్రభుత్వం బర్మాకాలనీలో పునరావాసం కల్పించిందన్నారు. 345 నివాసాలు ఈ ప్రాంతంలో ఉండగా గతంలో కొందరికి మాత్రమే రిజిస్ట్రేషన్లు జరిగాయన్నారు. మిగిలిన వారు ఎన్నికల సమయంలో తమను అడగడంతో వారికి ఇచ్చిన హామీ మేరకు సమస్యను సీఎం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించినట్లు తెలిపారు. సమావేశంలో 55, 56 డివిజన్ల కార్పొరేటర్లు పిరియా జగదాంబ, బుగతా ఉమామహేశ్వరి, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దివి ఉమా, అర్బన్ తెలుగు మహిళా అధ్యక్షురాలు తాడి శకుంతల, సెంట్రల్ టీడీపీ నేతలు పాల్గొన్నారు.

నంద్యాలలో ఫలించని వైసీపీ కుట్రలు

నంద్యాల ఉపఎన్నికల్లో వైసీపీ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా అక్కడి ప్రజలు అభివృద్ధి వైపే మొగ్గు చూపించారని ఎమ్మెల్యే బొండా ఉమా చెప్పారు. టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి హోదాలో నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నామన్నారు. టీడీపీ నేతలు సంయమనంగా వ్యవహరించి ప్రజలను చైతన్యవంతులను చేయడంతో భారీ పోలింగ్ నమోదైందన్నారు.

కార్యకర్త కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

పాయకాపురం : రాజీవ్‌నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్త డి.బ్రహ్మయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. చంద్రన్న బీమా పథకంద్వారా మంజూరైన రూ.30వేల చెక్కును అందజేశారు. ఎమ్మెల్యేతో పాటు 58వ డివిజన్ కార్పొరేటర్ పైడి తులసి, పార్టీ డివిజన్ అధ్యక్షుడు మోతుకూరి ఖాసిం, పైడి శ్రీను ఉన్నారు.

చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించండి : నాగేశ్వరరావు

గాంధీనగర్ : దామాషా ప్రకారం బీసీలకు చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర బీసీ సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బుద్దా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ప్రెస్‌క్లబ్‌లో గురువారం బీసీ సంఘాల ఐక్య రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది. ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగ బద్ధమైన హక్కులను కల్పించాలని, బడుగు, బలహీన వర్గాల వారిపై వివక్ష చూపడం తగదన్నారు. ఒకేతాటిపైకి వస్తే 2019 ఎన్నికల్లో గెలుపు ఓటమిలను నిర్ణయించే శక్తి బీసీలదే అవుతుందన్నారు. ఆర్థికంగా, రాజకీయంగా ఎదిగిన కాపులను ఏ ప్రాతిపదికన బీసీల్లో చేరుస్తారని ప్రశ్నించారు. సమావేశంలో నమ్మి అప్పారావు, సత్యనారాయణమూర్తి, డి.రామారావు, ఎస్.వి.రావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4
విజయవాడ తూర్పు
● శుక్రవారం 25 ఆగస్టు 2017
। మొగల్రాజపురం । ఆటోనగర్ । పటమట । కృష్ణలంక । లబ్బీపేట
। గుణదల । భారతీనగర్ ।బెంజ్‌సర్కిల్, మాచవరం



ఎమ్మెల్యే డైరీ

ఎమ్మెల్యే గద్దెరామ్మోహన్ శుక్రవారం ఉదయం నగరంలో జరిగే కార్యక్రమాలలో పాల్గొంటారు. కార్యాలయంలో అందుబాటులో ఉండరు.



ఎమ్మెల్సీ డైరీ

ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న శుక్రవారం నగరంలో జరిగే కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం పార్టీ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు

గణేశుడి పూజకు వేళాయే ...

●వీధులన్నీ పందిళ్లతో కళకళ ● పాఠశాలల్లో వేడుకలు ●ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ



పటమట హైస్కూల్ రోడ్డులో



మట్టి వినాయకుడి ప్రతిమలతో నలందా విద్యానికేతన్ చిన్నారులు



పద్మశాలీయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో సత్యం హోటల్ సెంటర్‌లో మట్టి వినాయక ప్రతిమల పంపిణీ

పటమట :నియోజకవర్గంలో : గురువారం వినాయక చవితి సందడి నెలకొంది. ప్రతిమలు, పూలు, పండ్లు, పత్రిలను కొనడానికి వచ్చిన వారితో రహదారులు కిటకిటలాడాయి. చెక్ పోస్టు సెంటర్ మొదలుకొని ఎన్టీఆర్ సర్కిల్ వరకు బందరు రోడ్డులో మట్టి వినాయకుడి ప్రతిమలు, పత్రి వివిధ రకాల పూలు పండ్లు అమ్మకానికి ఉంచారు. కొనుగోలుదారులతో హైస్కూల్ రోడ్డు, పండ్ల విక్రయ ప్రాంతంగా పేరొందిన నిర్మలకాన్వెంట్ రోడ్డులోను కిటకిట లాడింది.

● **కృష్ణలంక :** పద్మశాలీయ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో కృష్ణలంక సత్యం హోటల్ సెంటర్‌లో గురువారం ఉచితంగా మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. స్థానిక కార్పొరేటర్ గౌరిపర్తి నర్సింహారావు, సంఘం నాయకులు చిల్లపల్లి వసంత, డోకిపర్తి గోపి, దామెర్ల నాగేశ్వర రావు, స్వర్ణకార సంఘం అధ్యక్షుడు భావన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మట్టిప్రతిమలు పంపిణీ చేస్తున్న రామలక్ష్మణకుమార్

● సత్యం హోటల్ సెంటర్ వద్ద టీడీపీ నాయకుల అధ్వర్యంలో సినిమా సెట్టింగులతో పెద్ద ఎత్తున పందిరిని నిర్వాహకులు నెలకొల్పారు. పాత పోలీసు స్టేషన్ రోడ్డు నుంచి పాత పోస్టాఫీసు రోడ్డు వరకు గద్దె రామ్మోహన్ సర్వీసు రోడ్డుపై విద్యుత్‌ద్దీపకాంతులను ఏర్పాటు చేశారు. నిమజ్జనం అనంతరం వేలాది మందికి అన్నదానం చేస్తామని నిర్వాహకులు వేములపల్లి రంగారావు, సూర్యనాగేశ్వర రావులు తెలిపారు.



పర్యావరణ పరిరక్షణను మూకాభినయం ద్వారా చెబుతున్న పీబీ సిద్ధార్థ డిగ్రీ విద్యార్థులు



కృష్ణలంక సత్యం హోటల్ సెంటర్ వద్ద ..



మాచవరం డౌన్‌లో వినాయక విగ్రహాలను పంపిణీ చేస్తున్న టీడీపీ సీనియర్ నాయకుడు గన్నె వెంకట నారాయణప్రసాద్, కార్పొరేటర్ కంచర్ల

మట్టిగణపతి విగ్రహాలు పంపిణీ

ఆటోనగర్ : మట్టితో తయారు చేసిన విఘ్నేశ్వరుడి ప్రతిమలను ఆటోనగర్ లో పంపిణీ చేశారు. వాల్వోలైన్ ఇంజన్ ఆయిల్ అధికృత డీలర్ మెకా రామలక్ష్మణకుమార్ ఆధ్వర్యంలో ఆటోనగర్ వంద అడుగుల రోడ్డు, సాయి హోటల్ సెంటర్, పంట కాలువ రోడ్డులలో వెయ్యి ప్రతిమలను ఉచితంగా పంపిణీ చేశారు.

● **రాణిగారితోట :** వినాయకచవితి పందిళ్ళలో గణనాధుని పూజించడానికి రాణిగారితోట లోని పలు ప్రాంతాలలో పందిళ్ల సిద్ధం అయ్యాయి. రాణిగారితోట, బాలాజీనగర్, లబ్బీపేట ప్రాంతాలలో అత్యధిక పందిళ్లలో ఏర్పాట్లు పూర్తి చేశారు.

● **మాచవరం** : స్థానిక 6, 4, 5 డివిజన్లలో వినాయక చవితి పందిళల ఏర్పాటు పూర్తయ్యింది.. పెద్దఎత్తున విగ్రహాలను తీసుకువచ్చే పనిలో భక్తులు నిమగ్నమై ఉన్నారు. పలువురు వినాయకుని మట్టి విగ్రహాలకు అవసరమైన సామగ్రిని ఉచితంగా భక్తులకు అందజేస్తున్నారు.

క్లిక్.. పోస్ట్

Click.. Post

అయ్యప్పనగర్, పటమట, ఆటోనగర్, పటమటలంక, బెంజ్‌సర్కిల్, భారతీనగర్ మొగల్రాజపురం, గుణదల, కృష్ణలంక, రాణిగారితోట, లబ్బీపేట తదితర ప్రాంతాల్లో సమస్యలు మీ దృష్టికి వచ్చిన వెంటనే ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. క్లుప్తంగా సమస్య రాసి, మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి.
వాట్సాప్ నెంబర్ 9985411602

చెత్త తొలగించడం లేదు



మొగల్రాజపురం బ్యాంకు కాలనీ రోడ్డులో సెంట్రల్ బ్యాంకు దగ్గర గత వారం రోజులుగా చెత్తను తొలగించడం లేదు. దుర్గంధంతో ఉండలేక పోతున్నాం. వెంటనే చెత్తను తొలగించగలరు

- పంపిన వారు
రంగాచార్యులు

పాఠశాలల్లో చవితి సందడి



వినాయకుని జననం నాటిక ప్రదర్శిస్తున్న ఇండియన్ స్ప్రింగ్స్ విద్యార్థులు

పటమట: పాఠశాలల్లో వినాయక చవితి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించారు. పూలు, పండ్లు, అరటి మొక్కలు, పత్రులతో అలంకరించారు. కొన్ని పాఠశాలల్లో సాంస్కృతిక కార్యక్రమాలను, నిర్వహించారు.

●ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్ పాఠశాలలో వినాయక జననం రూపకం నాటిక ప్రదర్శించారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య, ప్రిన్సిపాల్ ఎం. లక్ష్మణ్, ప్రైమరీ ఇన్‌చార్జి కొల్లి సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నలందా విద్యానికేతన్‌లో పేపర్‌తో తయారు చేసిన వినాయకుడి విగ్రహం చూపుతున్న ఉపాధ్యాయులు

● గాయత్రి నగర్‌లో ఉన్న నలందా విద్యానికేతన్ యాజమాన్యం వినూత్నమైన పద్ధతిలో 10 అడుగుల పేపర్ వినాయకుడి విగ్రహాన్ని తయారు చేశారు. పాఠశాల హెచ్‌ఎం మాదల పద్మజ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు అందరూ స్వయంగా వీటిని తయారు చేసి పాఠశాల ఆవరణలో ఉంచారు. ప్రైమరీ విభాగంలో విద్యార్థుల తల్లిదండ్రులకు ఎకో ఫ్రెండ్లీ వినాయకుడి ప్రతిమలను తయారు చేయడంలో పోటీలు నిర్వహించారు. మట్టి, కొబ్బరిపీచు, దూది, విస్తరాకు, డ్రైఫ్రూట్, పప్పు దినుసులు, కూరగాయలను ఉపయోగించి వివిధ రకాల వినాయకులను తయారు చేశారు.. పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో వెయ్యి మట్టి వినాయకుడి ప్రతిమలను తయారు చేసి విద్యార్థుల తల్లిదండ్రులకు, పాఠశాల చుటుపక్కల నివాసముంటున్న స్థానికులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో

● **గుణదల:** సెయింట్ జాన్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శివపార్వతులు, వినాయకుడి వేషధారణలతో చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. హైస్కూలు కరస్పాండెంట్ టి.సుమన్ త్యాగరాజ్ అధ్యక్షురాలు మౌనికా సుమన్, ప్రిన్సిపాల్ రమాభారతి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మీదే చెత్త



మాచవరం జమిందారువీధి, మారుతీనగర్ పెట్రోల్ బంక్ వద్ద కార్పొరేషన్ సిబ్బంది సేకరించిన చెత్తను రోడ్డు పైనే వదిలివేస్తున్నారు. ఆ చెత్తను సకాలంలో తరలించకుండా వదిలేస్తున్నారు. ఈ చెత్త వానకు తడిసి దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. కార్పొరేషన్ సిబ్బందికి చెప్పినాపట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికార్లు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - **మాచవరం**

పశువుల పెంపకం లాభదాయకం

లబ్బీపేట : అవగాహన ఉన్న వారికి పశువుల పెంపకం లాభదాయకమని గన్నవరం వెటర్నరీ సైన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వెంకట శేషయ్య తెలిపారు. పశువులలో పాల ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడానికి సరైన నివాసం, సరిపడే గాలి, వెలుతురు, ఉష్ణోగ్రత అవసరమన్నారు.సిద్ధార్థ మహిళా కళాశాల జంతుశాస్త్ర విభాగ ఆధ్వర్యంలో కళాశాలలో గురువారం పాడి పరిశ్రమ, పశుగణ యాజమాన్యం అంశంపై అవగాహన సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో భారతదేశం గేదెల పెంపకం మొదటి స్థానం, ఆవుల పెంపకంలో రెండో స్థానంలో ఉందని ఆయన మాట్లాడుతూ ఒంగోలు గిత్తలు ప్రపంచ ప్రఖ్యాతి పొందాయని, ముర్రా జాతి గేదెలు అధిక పాల ఉత్పత్తి చేసేవిగా ప్రాముఖ్యత పొందాయని తెలిపారు. పాడి పరిశ్రమలో తీసుకోవలసిన జాగ్రత్తలను, యాజమాన్యం మెలపవలను ఆయన వివరించారు. డిగ్రీలో ప్రాథమిక అంశాలు నేర్చుకోవడం ద్వారా డైరీ షాపింగ్ (పశుసంవర్ధన) లో సర్టిఫికెట్ కోర్సు చేసిన వారికి అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.విజయలక్ష్మి, జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఉమ, డాక్టర్ కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక సంక్షేమానికే నిధులు ఖర్చు పెట్టాలి

భారతీనగర్ : సెస్ రూపంలో వసూలు చేసిన మొత్తం రూ1300 కోట్లు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కాకుండా వేరే వాటికి ఖర్చు పెట్టడం సరైన పద్ధతి కాదని సీఐటీయూ నగర ప్రధాన కార్యదర్శి వి.గురుమూర్తి అన్నారు. విజయవాడ తూర్పు నగర కమిటీ ఆధ్వర్యంలో గురువారం గురునానక్ కాలనీలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఆయన అనేక పోరాటాల ఫలితంగానే కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు అయ్యిందని ఆయన తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.అప్పలస్వామి, జి. సింహచలం, పలువరు కార్మికులు పాల్గొన్నారు.

27 నుంచి దత్తక్రియా యోగా శిక్షణ తరగతులు

పటమట : పటమట దత్తపీఠంలో ఈ నెల 27వ తేదీ నుంచి 30వ తేదీ వరకు దత్తక్రియా యోగ శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు విజయవాడ శాఖ కో ఆర్డినేటర్ డాక్టర్ కొల్లి కృష్ణ కుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 27 నుంచి ప్రతిరోజు ఉదయం 6.00 నుంచి 7.00 గంటల వరకు, సాయంత్రం 6.00 నుంచి 7.00 దత్తక్రియా యోగా శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వివరాలకు 9885454302 ఫోన్ నెంబరును సంప్రదించాలని సూచించారు.

In The Court of thePrincipal District Judge : Nellore

I.A.No.608/2017
O.S.No.286/2011

1.Vinnakota Gangaiah Naidu (died)
2.Vinnakota Suneeth
3.Vinnakota Swathantra Babu
4.Vinnakota Gopala Krishna
5.Pasupuleti Kusuma Kumari (died)
6.Miss Vinnakota Surya Kumari
7.Vungarala Rama Krishna Kumari
8.Gadiraju Kasturi
9.Vinnakota Annapurna
10.Vinnakota Kalyan Kumar
11.Muthyala Sarvani

... Petitioners/Plaintiffs

Vs

1.Anumakonda Venkata Subba Rao
2.Mettukuru Bhaskar Reddy
3.Kotte Rama Murthy
4.Kota Surya Narayana
5.Doradla Venkata Krishna Murthy

... Respondents/Defendants

6. Surisetty Padmavathi
7.Siddamsetty Vani Prakash
8.Pasupuleti Sailaja Lakshmi Krishnan
9.Vinnakota Chandra Kala

... Respondents/LRS of Deceased 5th Plaintiff

To

Notice

R6,Surisetty Padmavathi
W/o. Venkata Raman
R7,Siddamsetty Vani Prakash
W/o. Siddamsetty Prakash
R8,Pasupuleti Sailaja Lakshmi Krishnan
W/o. Krishnan Parameswaran. R6 to R8 are residing at Door No.39-1-16, MNR Street, Labbipet, Vijayawada-10.

పై నంబరున మీకు నోటీసు నిమిత్తం వాయిదా తే.1-9-2017వ వేసివున్నది. పై వాయిదా దినమున మీరు గానీ మీ తరుపున వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంటలకు హాజరయి మీకు గల ఆక్షేపణలను తెలుపుకోనవలసినది. లేని యెడల సదరు పిటీషను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

ఎన్.శ్రీనివాసులురెడ్డి, B.Sc., B.L.,
పిటీషనర్లు/ వాదుల తరపు అడ్వకేట్,
16-4-214, గాంధీనగర్, నెల్లూరు-1, ఎ.పి.

విద్యార్థులకు కథలు పద్యాల పోటీలు

సత్యనారాయణపురం : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా స్థానిక చిత్తరంజన్ శాఖ గ్రంథాలయంలో గురువారం 4,5 తరగతుల బాలబాలకలకు పద్యాలు , నాట్యం ,కథలు, జానపదం, 6,7 తరగతి విద్యార్థులకు మోరల్ స్టోరీస్, రైటింగ్ అండ్ టెల్లింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలను మండల స్థాయి పోటీలకు పంపిస్తామని గ్రంథాలయాధికారి కె.పద్మావతి తెలిపారు. కేంద్రీయ విద్యాలయం , దుర్గాపురం టీవీఆర్, ప్రాథమిక , ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.